



సూక్తులు


సామెతలు,సుభాషితాలు

మంచి మాటలు








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి.మహానుభావులైన సాధకులు, జిజ్ఞాసువులు జ్ఞాన ప్రచారార్ధం తాము సేకరించిన విలువైన గ్రంధాలను స్క్రిబ్డ్ వెబ్ సైట్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ సైట్(https://archive.org), గూగుల్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్ (www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) స్క్రిబ్డ్ వారి వెబ్ సైట్: http://www.scribd.com/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు:sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt


ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు*

స్క్రిబ్డ్ వారి వెబ్ సైట్:

http://www.scribd.com



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

అందరూ చదివి, ఆచరించాల్సిన

మంచి మాటలు

• ప్రాచీన సాహిత్యంలోని •

సంకలనం-సంపాదకుడు: **పి. రాజేశ్వర రావు**

విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ఉపన్యాసకులకు,
సంభాషణా చతురులకు, రసజ్ఞులకు, కార్యనిర్వాహకులకు,
విజయసాధకులకు మరెంతోమందికి తమ దైనందిన జీవితంలో
ఉపయోగపడే పసిడి పలుకుల సుగ్రంథం!



ప్రతిభ పబ్లికేషన్స్
PRATHIBHA PUBLICATIONS

Manchi Maatalu (Pracheena Sahithyamlonivi)
Compiled & Edited by: P.Rajeswara Rao

ప్రథమ ముద్రణ : అక్టోబరు, 2010

టైటిల్ డిజైన్ : రాజా

వెల: రూ.35

ప్రతులకు : **12 విశాలాంధ్ర బుక్ హౌస్‌లు &**
ప్రగతి పబ్లిషర్స్,
ప్లాట్:2, శ్రీశంకర్‌కాలని, ఎల్.బి.నగర్,
హైదరాబాదు - 500 074.
ఫోన్: 8978672660
& ప్రముఖ పుస్తక విక్రేతలు.

అక్షరాలంకరణ : సవేరా గ్రాఫిక్స్, హైదరాబాద్ - 58, ఫోన్:9948490659.

ముద్రణ : శ్రీ కళాంజలి గ్రాఫిక్స్, హైదరాబాద్.

ప్రార్థనలు

శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం;
ప్రసన్నవదనం ధ్యాయేత్, సర్వవిఘ్నోపశాంతయే.
అగజాననపద్మార్కం గజానన మహర్నిశం;
అనేకదంతం భక్తానా, మేకదంత ముపాస్మహే.

- గణపతి స్తుతి

యాకుందేందు తుషారహారధవళా యా శుభ్రవస్త్రాన్వితా
యా వీణా వరదండమండితకరా యా శ్వేతపద్మాసనా,
యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభి ర్దేవైస్సదా పూజితా
సా మాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేషజాడ్యాపహా.

- సరస్వతీ స్తుతి

పద్మప్రియే! పద్మిని! పద్మహస్తే, పద్మాలయే! పద్మదళాయతాక్షి!
విష్ణుప్రియే! విశ్వమనోనుకూలే! త్వత్పాదపద్మం మయి సన్నిధత్స్వ.

- లక్ష్మీదేవి స్తుతి

అన్నపూర్ణే సదా పూర్ణే, శంకరప్రాణవల్లభే;
జ్ఞానవైరాగ్యసిద్ధ్యర్థం, భిక్షాం దేహి చ పార్వతి

- పార్వతిదేవి స్తుతి

వసుదేవసుతం దేవం, కంసచాణూరమర్దనం,
దేవకీపరమానందం, కృష్ణం వందే జగద్గురుమ్

- కృష్ణాష్టకం

వందే శంభు ముమాపతిం సురగురుం వందే జగత్కారణం
వందే పన్నగభూషణం మృగధరం వందే పశూనాం పతిం,
వందే సూర్యశశాంకవహ్ని నయనం వందే ముకుందప్రియం
వందే భక్తజనాశ్రయం చ వరదం వందే శివం శంకరమ్

- శంకర స్తుతి

గంగాతరంగకమనీయజటాకలాపం
గౌరీనిరంతరవిభూషిత వామభాగం
నారాయణప్రియ మనంగమదాపహారం,
వారణాసీపురపతిం భజ విశ్వనాథమ్

- శివస్తుతి

ఆకాశాత్పతితం, యథాగచ్ఛతిసాగరం,
సూర్యదేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి
శివాయ విష్ణురూపాయ, శివరూపాయ విష్ణవే
శివస్య హృదయం విష్ణుః, విష్ణోశ్చ హృదయం శివః

- సంధ్యావందనం

గురు ర్బ్రహ్మా గురు ర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః
గురు సాక్షా త్పరబ్రహ్మా, తస్మైశ్రీ గురవే నమః

- గురువుల స్తుతి

జయతు జయతు దేవో దేవకీనందనో ఉ యం
జయతు జయతు కృష్ణో వృష్ణివంశప్రదీపః,
జయతు జయతు మేఘశ్యామలః కోమలాంగో.
జయతు జయతు పృథ్వీభారనాశో ముకుందః

- కృష్ణుని స్తుతి

కరారవిందేన పదారవిందం, ముఖారవిందే వినివేశయంతమ్,
వటస్య పత్రస్య పుటే శయానం, బాలం ముకుందం మనసా స్మరామి.

- కృష్ణకర్ణామృతం

భావం: పద్మంలాంటి తన పాదాన్ని, పద్మంలాంటి చేతితో, పద్మంలాంటి నోటిలో చొప్పిస్తూ మర్రి ఆకు దొన్నెలో పడుకునివున్న బాల ముకుందుని మనసార స్మరించుచున్నాను.

అనాయాసేన మరణం, వినా దైన్యేన జీవనమ్.
దేహాంతే తన సాయుజ్యం, దేహి మే పార్వతీపతే.

భావం: ఓ పార్వతీవల్లభా! బ్రతికినన్నాళ్ళు దైన్యంలేని జీవితాన్ని, కాలం తీరినపుడు అనాయాస మరణాన్ని, దేహం వదిలాక నీలో కలసిపోవడం నాకు ప్రసాదించుము.

ధర్మే చ అర్థే చ కామే చ, మోక్షే చ భరతర్షభ,
యదిహాస్తి తదన్యత్ర, యన్నేహాస్తి న తత్ క్వచిత్. - మ.భా.

భావం: భరతశ్రేష్ఠుడా! ధర్మ, అర్థ, కామ, మోక్షములనే చతుర్విధ పురుషార్థములను బోధించే సమస్త విషయములు మహాభారతంలో ఉన్నవి. దీనిలో లేనివి మరి యెచ్చటనూ లేవు. కావున దీనిని తప్పక చదువుము. (ఇది మహాభారత విషయంలో వ్యాసులవారు చెప్పినది.)

సర్వేచ సుఖిన స్సంతు,సర్వే సంతు నిరామయాః,
సర్వే భద్రాణి పశ్యంతు, మా కశ్చిద్ దుఃఖభాగ్ భవేత్.

భావం: లోక మంతటా ఎల్లరూ సుఖులై యుందురుగాక. ఎల్లరును రోగములు లేనివారై యుందురు గాక, అందరును శుభములనే చూచెదరు గాక. ఏ ఒక్కరునూ దుఃఖము నొందకుండెదరు గాక.

❀ ❀ ❀

మీ పిల్లల్ని మహోన్నతులుగా తీర్చిదిద్దేందుకు మంచి పుస్తకాల్ని

మీ పిల్లలతో చదివించండి! మీరూ చదవండి!!

		రూ.
1.	సుప్రసిద్ధ సూక్తులు - సామెతలు	40
2.	మహనీయుల మంచిమాటలు	35
3.	మహనీయుల హితోక్తులు	30
4.	తెలుగు సామెతలు	30
5.	తెలుగు పొడుపు కథలు	35
6.	విదురుడి నీతి పద్యాలు	15
7.	నీతి వాక్యాలు	15
8.	మహనీయుల సూక్తులు	20
9.	గాంధీజీ సూక్తులు	15
10.	దేవవాణీ సుభాషితాలు	15
11.	చాణక్య నీతిసూత్రాలు	15
12.	స్వామి వివేకానంద సూక్తులు	15
13.	సుప్రసిద్ధ గేయాలు - పాటలు	40

ప్రతులకు : **ప్రగతి పబ్లిషర్స్**

ప్లాట్: 2, శ్రీ శంకర్ కాలని, ఎల్.బి.నగర్,

హైదరాబాదు - 500 074.

ఫోన్స్: 040-24031257/8096314553 &

విశాలాంధ్ర బుక్ హౌస్‌లు & ప్రముఖ పుస్తక విక్రేతలు.

మంచి మాటలు
(ప్రాచీన సాహిత్యంలోనివి)

అంగారః శతధౌతేన మలినత్వం న ముంచతి.

బొగ్గును వందసార్లు కడిగినా దాని నలుపు పోదు. అలాగే దుష్టుడికి ఎంత మంచి చెప్పినా తలకెక్కదు.

అంత్యాదపి పరం ధర్మం ఆదదీత ప్రయత్నతః (మ.స్మృ)

ఉత్తమధర్మాన్ని అంత్యజుని నుండైనా ప్రయత్నించి గ్రహించాలి.

అంధః స ఏవ శ్రుతవర్జితో యః (చతుర్వర్గ సంగ్రహం)

జ్ఞానం లేనివాడే గుడ్డివాడు.

అంధే తమ సి వార్ధక్యే దండం దశగుణం భవేత్.

చేతికర్ర వలన గుడ్డితనం, చీకటి, ముసలితనం - ఈ మూడింటిలో పదిరెట్లు బలం కలుగుతుంది.

అకారణం రూపమకారణం కులం మహత్సు నీచేషు చ కర్మ శోభతే.

సౌందర్యంకానీ, కులంకానీ గౌరవానికి హేతువు కాదు. ఇవి ఉన్నా లేకపోయినా వారు చేసిన పనులే వారి గౌరవానికి హేతువులౌతాయి..

అంభసః ప్రసృతీరష్టౌ రవావనుడితే పిబేత్ (చరకం)

సూర్యోదయం కాకముందు ఎనిమిది పుడిసిళ్ల / గ్లాసుల నీరు తాగాలి.

అకాండపాతోపనతం కం న లక్ష్మీర్విమోహయేత్?

అనుకోకుండా వచ్చిన సంపద ఎవరికైనా కళ్లు కప్పుతుంది.

అకారణద్వేషి మనోస్తియస్య వైకథం జనస్తం పరితోషయిష్యతే?

అకారణంగా ద్వేషించేవాణ్ని సంతోషపెట్టడం ఎవరికీ సాధ్యంకాదు.

అకాలమేఘవద్విత్త మకస్మాదేతి యాతి చ.

సంపద అకాలమేఘం మాదిరిగా అకస్మాత్తుగా వస్తూ ఉంటుంది, పోతూ ఉంటుంది.

అకించనః సుఖం శేతే.
దరిద్రుడు సుఖంగా నిద్రపోతాడు.
అకించన్నోపి సంతుష్టః శేతే సర్వాంగవిజ్వరః
సంతుష్టుడు ధనం లేనివాడైనా తాపరహితుడై సుఖంగా నిద్రిస్తాడు.
అకీర్తిరేవ నరకో నాన్యోస్తి నరకో దివి (శు.నీ.సా. 4, 3, 6)
అపకీర్తియే నరకం. స్వర్గంలో మరో నరకం లేదు.
అకృతజ్ఞస్య వ్యసనేషు నసన్తి సహాయాః
కృతజ్ఞత లేనివానికి కష్టాలు వచ్చినప్పుడు సహాయం చేసేవాళ్లు ఉండరు.
అకృతజ్ఞో ప్రతికృతో హంతి సత్వవతాం మనః
కృతజ్ఞత లేనివాణ్ని శిక్షించకపోతే వాడు సజ్జనుల మనస్సును బాధపెడతాడు.
అక్రోధేన జయేత్ క్రోధం గర్వం తు వినయేవ చ.
శాంతంతో కోపాన్ని, వినయంతో గర్వాన్ని జయించాలి.
అక్షేత్రే బీజముత్సృష్టమంతరైవ వినశ్యతి.
యోగ్యమైన క్షేత్రంలో కాక ఇతరత్ర విత్తనం నాటితే అది మధ్యలోనే నశిస్తుంది.
అగుణేషు హతం రూపమ్.
గుణహీనునికి రూపముండీ ప్రయోజనం లేదు.
అగ్నిదాహాదపి విశిష్టం వాక్పారుష్యమ్. (చా.సూ.75)
కఠినమైన మాట నిప్పుకన్నా ఎక్కువ బాధిస్తుంది.
అగ్నివద్రాజానమాశ్రయేత్ (చా.సూ.64)
రాజు దగ్గర నిప్పు దగ్గర ఉన్నట్లుగా ఉండాలి.
అజల్పన్నహసన్ తన్మనా భుంజీత (చరకం)
మాట్లాడుతూ, నవ్వుతూ, పరాకుగా ఉంటూ భోజనం చేయరాదు.
అజవచ్చర్వణం కుర్వాత్ గజవత్స్నానమాచరేత్.
మేకలాగా నమలాలి. ఏనుగులాగా స్నానం చేయాలి.
అజీర్ణే భోజనం విషమ్ (హితో)
జీర్ణం కానప్పుడు భోజనం విషప్రాయమౌతుంది.
అతిక్రుద్ధోऽపిన మాన్యమతిక్రామేత్ అవమన్యేతవా.
ఎంత కోపం వచ్చినా గౌరవింపదగిన వ్యక్తిని అవమానించకూడదు.
అతితృష్ణాన కర్తవ్యా తృష్ణాం నైవ పరిత్యజేత్.
ఎక్కువ ఆశా కూడదు. ఆశను పూర్తిగా వదలనూ కూడదు.

అతిథి దేవో భవ.
అతిథిని దేవునిగా భావించు.
అతిదానం హి దానానాం విద్యాదానం తతోऽధికమ్.
అతిదానాలన్నింటిలో విద్యాదానం గొప్ప అతిదానం. (గోదానం, భూదానం, విద్యాదానం - ఇవి అతిదానాలు.)
అతి దుఃఖో నిర్దుఃఖః
చాలా దుఃఖాలున్నవాడు దుఃఖమే లేనివాడితో సమానం. (నిండా మునిగినవానికి చలి ఉండదు.)
అతి పరిచయాదవజ్ఞా సంతత గమనా దనాదరో భవతి.
అతిపరిచయం వల్ల అవమానం కలుగుతుంది. మాటిమాటికీ వెళుతుంటే అగౌరవం కలుగుతుంది.
అతిభుక్తి రతీవోక్తిః సద్యః ప్రాణాపహారిణీ.
అతిగా తినడం, అతిగా మాట్లాడడం - ఇవి వెంటనే ప్రాణాలను తీసేస్తాయి.
అతిమద్యం హి పిబతో బుద్ధిలోపో భవేత్కిల.
అతిగా మద్యాన్ని సేవించేవానికి బుద్ధిలోపం కలుగుతుంది.
"అతిరోషణ శ్చక్షుష్మా నంధ ఏవజనః
అతికోపి కండ్లున్నా గుడ్డివాడే.
అతిలాభః పుత్రలాభః (చా.సూ.385)
అన్ని లాభాలకన్నా పుత్రలాభం గొప్పది.
అతివ్యయః అపాత్రవ్యయశ్చ అర్థస్య దూషణమ్.
అతిగా వ్యయం చేయడం అయోగ్యులైన వ్యక్తులకు ఇచ్చి వ్యయం చేయడం "అర్థ దూషణం".
అతివినయో ధూర్తలక్షణమ్.
అతివినయం చూపడం ధూర్తుని లక్షణం.
అతిశ్రమపి పానోపశాన్త్యైన పేయాయాః పరం కారణమస్తి.
మిక్కిలి అలసట, దాహమూ శాంతించాలంటే వరి అన్నం గంజిని మించిన సాధనం మరొకటి లేదు.
అతి సర్వత్ర వర్జయేత్.
అన్నింటా అతిని వర్జించాలి.

అతిస్నేహః పాపశంకీ (అభి.శా.)
అతిస్నేహం చెడును శంకిస్తూ ఉంటుంది.
"అతీవభారః మహాన్ మార్గశ్చ పశూనామ్ అకాణ్డే మరణకారణమ్"
మోయలేనంత బరువు మోయించడం చేతా, చాలా దూరం నడిపించడం చేతా పశువులు అకస్మాత్తుగా మరణిస్తాయి.
అథ ప్రచ్ఛన్నపాపానాం శాస్తావైవస్వతో యమః
రహస్యంగా పాపకార్యాలు చేసేవాళ్లను యముడే శిక్షిస్తాడు.
అధనస్య అబాన్ధవస్య చ జనస్య మనుజపూరితాపి భూమిర్మహాటవీ!
ధనం, బంధువులూ లేనివానికి ఎంతమంది మనుష్యులతో నిండినదైనా ఈ భూమి మహారణ్యమే.
అద్వైవకురు యచ్ఛ్రేయోవృద్ధః సన్ కిం కరిష్యసి?
మంచిపనిని ఇప్పుడే చెయ్యి. ముసలితనంలో ఏం చేస్తావు?
అనతిక్రమణీయాని శ్రేయాంసి.
వచ్చిన మేలును కాదనగూడదు.
అనభ్యసనతో నశ్యత్యధీతం ధీమతామపి.
ఎంత మేధ ఉన్నా అభ్యాసం చేయకపోతే చదువుకున్న విద్య నశిస్తుంది.
అనశనమతిథిం గృహేన వాసయేత్.
భోజనం పెట్టకుండా అతిథిని ఇంట్లో ఉంచుకోగూడదు.
అనాథప్రేత సంస్కారాత్ కోటియజ్ఞ ఫలం భవేత్.
దిక్కులేని శవానికి దహనసంస్కారం చేయడం వల్ల కోటి యజ్ఞాల ఫలం కలుగుతుంది.
అనాథో దేవరక్షకః
దిక్కులేనివారికి దేవుడే దిక్కు.
అనాయకే న వస్తవ్యం న వసేద్బహునాయకే.
నాయకుడు లేనిచోటా, పెక్కురు నాయకులున్నచోటా నివసింపరాదు.
అన్యాయ ప్రవృత్తేర్న చిరం సంపదః
అన్యాయంగా ప్రవర్తించేవాడి దగ్గర సంపదలు చాలా కాలం ఉండవు.
అనిత్యత్వాత్తు చిత్తానాం ప్రీతిరల్పేఽపి భిద్యతే.
మనస్సు అతిచంచలమైనది కనుక చిన్న విషయాల్లో కూడా స్నేహం భంగం కావచ్చు.

అనిర్వేద ప్రాప్యాణి శ్రేయాంసి.
సాహసం చేయందే శ్రేయస్సు కలుగదు.
అనివేద్య భర్తుర్న కంచిదారమ్భం కుర్యాత్, అన్యత్రా పత్ప్రతకారేభ్యః
ప్రభువుకు తెలియపరచకుండా ఏ పనీ చెయ్యకూడదు. ఆపదలకు ప్రతిక్రియ చేయడం విషయంలో మాత్రం తెలపకపోయినా దోషం లేదు.
అనుకూల కళత్రస్య స్వర్గస్తస్య న సంశయః
అనుకూలమైన భార్య కలవానికి స్వర్గసుఖం కలుగుతుంది. ఇందులో సందేహం లేదు.
అనుకూలే హి దాంపత్యే ప్రతికూలం నకించన. (మ.భార)
దాంపత్యం అనుకూలంగా సాగితే ప్రతికూలమనేదే ఉండదు.
అనుక్తమప్యూహతి పండితో జనః
చెప్పని విషయాన్ని కూడా పండితులు ఊహించగలుగుతారు.
అనుగుణం హిదైవం సర్వస్మై స్వస్తి కరోతి.
దైవం అనుకూలిస్తేనే అందరికీ శుభం కలుగుతుంది.
అనుద్ధతాః సత్పురుషాః సమృద్ధిభిః (అభి.శా.5-12)
సంపదలు కలిగినా సత్పురుషులు గర్వాన్ని పొందరు.
అనువ్రతః పితుః పుత్రో మాత్రా భవతు సంమనాః
కుమారుడు తండ్రి ఆజ్ఞావర్తియై ఉండాలి. తల్లిపై హార్దికమైన శ్రద్ధ చూపాలి.
అన్నం బ్రహ్మేతి వ్యజానాత్.
అన్నాన్ని పరబ్రహ్మగా భావించాలి.
అన్నదానాత్పరం దానం న భూతం న భవిష్యతి.
అన్నదానం కన్న ఉత్తమమైన దానం లేదు; ఉండదు.
అపరాధానురూపో దణ్డః పుత్రేఽపి ప్రణేతవ్యః
పుత్రుణ్ణైనా అపరాధానికి తగినట్లు దండించాలి.
అపరాధిషు ప్రశమః యతీనాం భూషణమ్ న మహీపతీనామ్.
అపరాధం చేసినవాళ్ళ విషయంలో కూడా ఓర్పు వహించడం సన్యాసులకు అలంకారం కావచ్చునేమో కాని రాజులకు కాదు.
అపణ్యం కూటపణ్యం వా విక్రయేన ప్రయోజయేత్.
అయోగ్యమైన వస్తువులను అమ్మడంకానీ, తూకం మొదలైన విషయాల్లో మోసం చేయడంకానీ చేయకూడదు.

అవయశో యద్యస్తికిం మృత్యునా.
అపకీర్తి మృత్యువుతో సమానం.
అపహన్యాత్ క్షుధం యస్తు న తేన పురుషః సమః
ఆకలిని ఎవడు తొలగిస్తాడో వానితో సమానమైన వాడు లేడు.
అపుత్రతా మనుష్యాణాం శ్రేయసే న కుపుత్రతా.
చెడ్డకుమారులు ఉండడం కంటే కుమారులు లేకపోవడమే మేలు. ధృతరాష్ట్రునికి వందమంది పుత్రులున్నా వ్యర్థం కదా!
అప్రతీతో జయతి సంధనాని. (ఋగ్వే. 4-50-9)
శ్రమించడంలో వెనుకంజ వేయనివాడే సంపదలను పొందుతాడు.
అప్రయచ్ఛన్నర్థినే పరుషం బ్రూయాత్.
మీరు యాచకునికి ఏమీ ఇవ్వనపుడు పరుషంగా మాట్లాడరాదు.
అభిగమ్యోత్తమం దానమ్.
ఎదురుగా వెళ్ళి ఇచ్చే దానం ఉత్తమమైంది.
అభిభూతిభయాదసూనతః సుఖముజ్ఝంతి న ధామ మానినః (కిరా.)
అభిమానవంతులైనవారు అవమాన భయంతో ప్రాణాలను కూడా వదలిపెడతారుకాని తమ కీర్తిని వదిలిపెట్టరు.
అభివాదనశీలస్య వర్ధంత్యాయుః ర్యశో బలమ్.
పెద్దలకు నమస్కరించే అలవాటుగలవానికి ఆయుస్సు, కీర్తి, బలం వృద్ధి చెందుతాయి.
అభూత్యై స్వప్నమ్ (యజు. 30-17)
నిద్రాలోలత్వం (మీ) నాశనం కోసమే.
అభోగస్య హతం ధనమ్.
అనుభవించనివాని ధనం వ్యర్థం.
అభ్యాసానుసారిణీ విద్యా బుద్ధిః కర్మానుసారిణీ.
విద్య అభ్యాసాన్ని బట్టీ, బుద్ధి కర్మను బట్టీ ఉంటుంది.
అమంత్రమక్షరం నాస్తి.
మంత్ర బీజంకాని అక్షరం లేదు.
అమితగుణోఽపి పదార్థో దోషైణైకేన నిందితో భవతి.
మంచిగుణాలు ఎన్ని ఉన్నా ఒక్క దోషంతో చెడ్డపేరు వస్తుంది.

అమిత్రాదపి సద్వృత్తమ్ (మ.స్మృ 2-239)
శత్రువునుండైనా సచ్ఛీలాన్ని నేర్చుకోవాలి.
అమృతం క్షీరభోజనం.
పాలతో భోజనం అమృతంతో సమానం.
అమృతస్యేవ చాకాంక్షేదవమానస్య సర్వదా. (మను.)
పరులు చేసే అవమానాన్ని అమృతంలాగా, మర్యాదలను విషప్రాయంగా భావించాలి.
అయాచితం స్యాదమృతం మృతం భైక్షం తు యాచితమ్.
యాచనలేకుండా లభించింది అమృతతుల్యం. యాచనతో లభించింది భిక్ష.
అయుజాక్షరం కుమార్యాః
స్త్రీలపేర్లలోని అక్షరాలు బేసిసంఖ్యలో ఉండాలి.
అరక్షితం తిష్ఠతి దైవరక్షితం సురక్షితం దైవహతం వినశ్యతి.
దైవరక్షితమైనది మానవులు రక్షింపకున్నా జీవిస్తుంది. దైవం చల్లని చూపులేనిది మానవులు ఎంత జాగ్రత్తగా రక్షిస్తున్నా నశిస్తుంది.
అర్థదూషకః కుబేరోఽపి భవతి భిక్షాభాజనమ్".
అర్థదూషకుడు సాక్షాత్తు కుబేరుడే అయినా బిచ్చం ఎత్తుకొనవలసి వస్తుంది.
అర్థనాశం మనస్తాపం మతిమాన్న ప్రకాశయేత్.
బుద్ధిమంతుడు తన లేమిని, మనస్తాపాన్ని వెల్లడించకూడదు.
అర్థిషు సంవిభాగః స్వయముపభోగశ్చార్థస్య హి ద్వేఫలే.
లేనివారికి ఇవ్వడం, తాను అనుభవించడమూ అనేవి రెండూ ధనం ఉన్నందులకు ప్రయోజనాలు.
అర్థీ న పరేషు నీచైరా చరణాదుద్విజేత్; కిం నాథో వ్రజతి కూపే జలార్థీ?
తన పనిపూర్తి చేసుకోవాలనుకొనేవాడు ఇతరుల వద్ద నీచమైన పనులు చేయడానికి వెనుకాడకూడదు. నీళ్ళు కావాలనుకున్నవాడు నూతిలో క్రిందికి దిగడంలేదా?
అర్థాతురాణాం న గురు ర్న బంధుః
ధనంపై ఆశ ఉన్న వాళ్లు గురువును కానీ, బంధువులను కానీ లెక్కించరు.
అర్థాతురో న గుణయత్య పకర్షదోషమ్.
ధనం మీద ఆశ ఉన్నవాడు నిందను లెక్కించడు.

అలంకరోతి హి జరా రాజామాత్యభిషగ్యతీన్.
రాజు, మంత్రి, వైద్యుడు, సన్యాసి - ఈ నలుగురికి ముసలితనం శోభను కలిగిస్తుంది.
అలం తయాశ్రియా, యా న కిమపి సుఖం జనయన్తీ వ్యాసఙ్గ పరంపరాభిః శతనో దుఃఖమే వానుభావయతి.
ఏ ఐశ్వర్యం ఏ మాత్రమూ సుఖం ఇవ్వకుండా వరసగా చిత్తవిక్షోభాలచేత దుఃఖాన్నే కలిగిస్తుందో అలాంటి ఐశ్వర్యం వద్దు.
అల్పక్లేశం మరణం, దారిద్ర్యమనంతకం దుఃఖమ్ (మృ.క.)
మరణించేప్పుడు కలిగే బాధ కొద్దిపాటిది, కాని దారిద్ర్యం వల్ల కలిగే బాధ అంతులేనిది.
అల్పవిద్యో మహాగర్వ.
కొద్దిగా చదువుకున్నవానికి గర్వమెక్కువ.
అల్పాక్షరరమణీయం యః కథయతి సఖలు వాగ్మి.
కొద్దిమాటల్లోనే రమణీయంగా చెప్పగలిగేవాడే వాగ్మి.
అవ్యవనేన క్షీణధనాన్ కుటుంబినః మూలధన ప్రదానేన సంభావయేత్.
ఏ దుర్వ్యసనాలు లేకపోయినా ధనంలేని కుటుంబీకులకు రాజు మూలధనం ఇచ్చి ఆదుకోవాలి.
అవితథ ఫలాశ్చ ప్రాయోనిశావసానసమయ దృష్టా భవంతి స్వప్నాః
తెల్లవారుజామున వచ్చే స్వప్నాలు సాధారణంగా మంచి ఫలితాలను ఇస్తాయి.
అవిద్యాజీవనం శూన్యమ్.
విద్యరాని బ్రతుకు వ్యర్థం.
అశుశ్రూషా త్వరా శ్లాఘా విద్యాయాః శత్రవస్త్రయః (మ.భా.5-8)
వినాలనే కోరిక లేకపోవడం, తొందర, ఆత్మశ్లాఘ - ఈ మూడూ విద్యకు శత్రువులు.
అసంతోషస్య నాస్త్యంతః (మ.భా.)
అసంతృప్తికి అంతమనేది ఉండదు.
అసమర్థో ఽపి మహతామా శ్రయేణ విభాత్యలమ్.
పెద్దల ఆశ్రయం వున్నప్పుడు అసమర్థుడు కూడా శోభిస్తాడు.
అసాధ్యం సాధయత్యర్థం హేలయాభిముఖో విధిః
విధి అనుకూలంగా ఉంటే అసాధ్యమైన పనిని కూడా సులభంగా సాధించవచ్చు.

అస్థిరే ధనయౌవనే.
ధనమూ, యౌవనమూ - ఈ రెండు ఎప్పుడూ ఉండేవి కావు.
అసూయకః పిశునః కృతఘ్నః దీర్ఘరోషణః - ఇతి కర్మ చణ్డాలాః
అసూయకలవాడు, చాడీలు చెప్పేవాడు, చేసిన మేలు మరచినవాడు, దీర్ఘకోపం కలవాడు వీళ్ళు కర్మచండాలులు - చెడ్డపనులను బట్టి చండాలులు.
అహోదురంతా బలవద్విరోధితా (కిరా. 1-23)
బలవంతులతోడి విరోధం చేటుకు కారణం.
అక్షుధి నామృతమపి భుక్తం విషం భవతి.
ఆకలి లేనివాడు అమృతం తిన్నా అది విషంలా వుంటుంది.
అకాలసహం కార్యమద్యశ్వీనం న కుర్యాత్.
ఏ మాత్రం ఆలస్యం చేయడానికి వీలులేని పని విషయంలో "ఆనకా" "రేపు" అనకూడదు.
ఆకాశే ప్రతిశబ్దవతి చాశ్రయే మన్త్రం న కుర్యాత్.
ఆకాశంలోను (అనగా ఆవరణలేని ప్రదేశంలోను), ప్రతిధ్వని ఇచ్చే గృహంలోను మంతనాలు చేయకూడదు.
ఆచార్య దేవోభవః (తైత్తి)
ఆచార్యుణ్ణి దేవునిగా భావించు.
ఆచార్యాణాం శతం పితా.
తండ్రి - వందమంది ఆచార్యులతో సమానం.
ఆత్మంభరి; కలత్రేణాపి త్యజ్యతే.
తన బాగు మాత్రమే చూచుకొనేవాణ్ణి భార్యకూడా విడిచి పెట్టేస్తుంది.
ఆత్మవక్త్రమ్ ఆజ్యే దర్పణే వా నిరీక్షేత.
నిద్రనుండి లేవగానే తన ముఖం నేతిలోకాని, అద్దంలోకాని చూచుకోవాలి.
ఆదానం హి విసర్గాయ సతాం వారిముచామివ (ర.వం.)
సజ్జనులు గ్రహించేది మేఘాల మాదిరిగా త్యాగం చేయడం కోసమే.
ఆ దేహస్వేదం వ్యాయామకాలము శన్త్యాచార్యాః
దేహానికి చెమట పట్టేవరకు వ్యాయామం చేయాలని ఆచార్యుల అభిప్రాయం.
ఆదౌ మధురమశ్నీయాన్మధ్యే ఽ మ్లలవణం కటుమ్ (మను)
భోజనంలో మొదట తియ్యని పదార్థాలను, మధ్యలో ఉప్పుని, వగరు పదార్థాలను భుజించాలి.

ఆపత్కాలే తు సంప్రాప్తే శౌచాచారం న చింతయేత్.
ఆపత్కాలం ఆసన్నమైనపుడు శుభ్రతను గాని, ఆచారాన్ని గాని ఆలోచించాల్సిన అవసరం లేదు.

ఆపదర్థం ధనం రక్షేత్ (మ.భార. 5-37-18)
కష్టాలు వచ్చినపుడు గట్టెక్కడానికి ధనాన్ని రక్షించుకోవాలి.

ఆపద్యపి సతీవృత్తం కిం ముంచంతి కులస్త్రియః?
కష్టాల్లో కూడా కులస్త్రీలు పాతివ్రత్యాన్ని విడువరు.

ఆపః సర్వస్య భేషజీః (ఋగ్వే)
నీరు అన్నిరోగాలకూ ఔషధం.

ఆప్నోతి సూక్తవాకేనాశిషః (యజు. 1-19-26)
మధురంగా మాట్లాడే వ్యక్తికి అందరి ఆశీస్సులూ లభ్యమౌతాయి.

అప్రయచ్ఛన్నర్థినే పరుషం బ్రూయాత్.
యాచకునికి ఏమీ ఇవ్వనప్పుడు పరుషంగా మాట్లాడకూడదు.

ఆ మృత్యోః శ్రియ మాకాంక్షేత్ (యాజ్ఞస్మృ)
ప్రాణమున్నంతవరకు ధనాన్ని సంపాదించాలి.

ఆయతికళ్యాణే సతి కస్మింశ్చిత్సంబన్ధే పరసంశ్రయః శ్రేయాన్.
భవిష్యత్తులో మంచి జరిగే పక్షంలో ఏదో ఒక సంబంధం కల్పించుకొని ఇతరుల్ని ఆశ్రయించడం మంచిది.

ఆయమనాలోచ్య వ్యయమానః వైశ్రవణోఽపి అనశ్యం శ్రమణాయత్.
రాబడిని గూర్చి ఆలోచించకుండా వ్యయం చేస్తే వైశ్రవణుడు (కుబేరుడు) కూడా శ్రవణుడు (దరిద్రుడైన భిక్షువు) అవుతాడు.

'ఆయవ్యయముఖ యోర్మని కమణ్డలు రే వోదాహరణమ్'.
ఆయవ్యయాల ముఖాలు ఎలా ఉండాలో తెలుసుకోవాలంటే మునుల కమండలమే ఉదాహరణం. కమండలంలో నీళ్ళు పోసే ముఖం విశాలంగా ఉంటుంది. నీళ్ళు బైటకు వచ్చే నాళం ముఖం సన్నంగా ఉంటుంది. అదే విధంగా ఆయముఖం పెద్దదిగాను, వ్యయముఖం చిన్నదిగాను ఉండాలి.

ఆయుః పరి స్రవతి భిన్నఘటాది వాంభః
చిల్లులు పడిన కుండనుండి నీరు కారిపోతూ ఉన్నట్లు, ఆయువు క్రమక్రమంగా జారిపోతూ ఉంటుంది.

ఆయుష్కామో న కుర్వీత రాత్రౌ చ దధిభోజనమ్.
ఆయుస్సును కోరేవాడు రాత్రి పూట పెరుగన్నం తినరాదు.

అర్ద్రపాదస్తు భుంజానో వర్షాణాం జీవతే శతమ్.
తడి ఉన్న పాదాలతో భోజనం చేసేవాడు వంద ఏండ్లు జీవిస్తాడు.

ఆలస్యాదమృతం విషమ్.
ఆలస్యం చేస్తే అమృతం కూడా విషమౌతుంది.

ఆవణాదా చ చక్రవర్తినః సర్వోఽపి స్త్రీ సుఖాయ క్లిశ్యతి.
అతినీచప్రాణి మొదలు చక్రవర్తి వరకూ ప్రతివాడూ స్త్రీ సుఖంకోసం తంటాలు పడుతూ ఉంటాడు.

ఆశాహి పరమం దుఃఖం నైరాశ్యం పరమం సుఖమ్.
ఆశయే పరమ దుఃఖం. నిరాశయే పరమ సుఖం.

ఆహారం తు రహః కుర్యాత్ (దేవల స్మృతి)
భోజనం అందరి సమక్షంలో చేయరాదు; రహస్యంగా చేయాలి.

ఆహారే వ్యవహారే చత్యక్తలజ్జ : సుఖీభవేత్.
ఆహార విషయంలోనూ, వ్యవహార విషయంలోనూ సిగ్గుపడనివాడే సుఖపడతాడు.

ఇంద్రోఽపి లఘుతాం యాతి స్వయం ప్రఖ్యాపితైర్గుణైః (పం.తం)
తన గుణాలను తానే చెప్పుకుంటే ఇంద్రుడంతటి వాడుకూడా చులకనౌతాడు.

ఇహ లోకే హి ధనినాం పరోఽ స్వజనాయతే. (పం.తం; మి.భే.5)
ధనవంతునితో పరాయివాడు కూడా బంధుత్వం కల్పించుకొని వ్యవహరిస్తాడు.

ఇష్టాలాభే లబ్ధమే వేష్టమస్తు.
ఇష్టమైనది లభించనప్పుడు లభించిన వస్తువునే ప్రేమించాలి.

ఈర్ష్యా కలహమూలం సౌత్క్షమా మూలం హి సంపదామ్.
ఈర్ష్య కలహానికి మూలం; ఓర్పు సంపదలకు మూలం.

ఉగ్రం వచో అపావధీత్. (యజు. 5-8)
కఠినమైన వాక్కును త్యజించు.

ఉతో రయిః పృణతో నోపదస్యతి (ఋగ్వే.10-117-1)
దానం చేసేవాడి ధనం ఎప్పుడూ వ్యర్థంగా పోదు.

ఉత్థానధీరః పురుషో వాగ్ధీరానధితృష్ఠితః (మ.భార; శాంతి)
వట్టిప్రగల్భాలు పలికేవానికన్నా కార్యాచరణ చేసి చూపేవాడు గొప్పవాడు.

ఉత్సేకః హస్తగతమపి కార్యం వినాశయతి.
గర్వం చేతికి చిక్కిన పనిని కూడా చెడగొడుతుంది.
ఉదక్శిరాన స్వపేత తథా ప్రత్యక్శిరా నచ.
ఉత్తరంవైపుగాని, పడమరవైపుగాని తలచేసి నిద్రించగూడదు.
ఉదఙ్ముఖో భూత్వానైవ భుంజీయాత్.
ఉత్తరాభిముఖుడై భుజింపరాదు.
ఉద్యోగః పురుషలక్షణమ్.
పని చేయడం పురుషుని లక్షణం.
ఉద్యోగినం పురుషసింహముపైతి లక్ష్మీః
పనిచేసే పురుష శ్రేష్ఠుడినే సంపద వరిస్తుంది.
ఉపకర్తుం యథా స్వల్ప : సమర్థో న తథా మహాన్.
చిన్నవాడు ఉపకరించగలిగినంతగా గొప్పవాడు ఉపకరించజాలడు.
ఉపకార ప్రధాన : సౌదపకారపరేఽప్యరౌ (శు.నీ.సా.3-10)
తనకు అపకారం చేసే శత్రువు విషయంలో కూడా ఉపకారబుద్ధి కలిగి ఉండాలి.
ఉపకృత్యమూక భావః అభిజాతానామ్.
ఉత్తమవంశ సంజాతులు ఉపకారం చేసి మూగవాళ్ళ వలె ఉంటారు.
ఉపాయముస్థితస్యాపి నశ్యంత్యర్థా : ప్రమాద్యతః
కార్యసాధనలో మంచి మార్గాన్నే అనుసరిస్తున్నా జాగరూకత లేకపోతే కార్యం ఫలించదు.
ఉషసశ్చేకితానోఽబోధి (ఋగ్వే.3-5-1)
ఉషఃకాలంలో నిద్రలేచేవాడే జ్ఞానవంతుడౌతాడు.
ఋణశత్రువ్యాధిష్వశేష : కర్తవ్యః (చా.సూ.435)
ఋణశేషాన్ని, శత్రుశేషాన్ని, వ్యాధిశేషాన్ని ఉంచుకోగూడదు.
ఋషిః స యో మనుర్హితః (ఋగ్వే10-26-5)
మానవులకు మేలు చేసేవాడే ఋషి.
ఋతే శ్రాంతస్య సఖ్యాయ దేవాః (ఋగ్వే 4-33-11)
శ్రమించనివారిని దేవతలు అనుగ్రహించరు.
ఋద్ధియుక్తా హి పురుషా న సహంతే పరస్తవమ్.
ఉన్నతిని పొందిన పురుషులు ఇతరుల ప్రశంసను సహించరు.

ఋద్ధిశ్చిత్తవికారిణీ.
ఐశ్వర్యం చిత్తవికారాన్ని కలిగిస్తుంది.
ఏకః స్వాదు న భుంజీత. (మ.భార. 5-2-51)
రుచికరమైన పదార్థాన్ని ఒక్కడే తినగూడదు.
ఏకశ్చార్థాన్న చింతయేత్ (మ.భార.5-2-51)
ఒక్కడే వ్యవహారాలను గురించి ఆలోచించగూడదు.
ఏకస్తపో ద్విరధ్యాయీ త్రిభిర్గీతం చతుఃపథమ్.
ఒంటరిగా తపస్సు చెయ్యాలి. ఇద్దరు కలిసి చదవాలి. ముగ్గురు కలిసి గానం చెయ్యాలి. నలుగురు కలసి ప్రయాణం చెయ్యాలి.
ఏకస్తు కురుతే పాపం స్వజాతిస్తేన హన్యతే.
చెడు చేసేది ఒక్కడే ఐనా దానివల్ల జాతి అంతా నాశనమౌతుంది.
ఏకాకినీ ప్రతిజ్ఞా హి ప్రతిజ్ఞాతం న సాధయేత్.
ప్రతిజ్ఞ చేసినంత మాత్రాన ప్రయోజనం లభించదు.
ఏకాకీ చింతయేన్నిత్యం విదిక్తే హితమాత్మనః (మ.స్మృ4-258)
ఏకాంతంలో ఏకాకిగా ప్రతినిత్యం తన మేలును గురించి ఆలోచించాలి.
ఏకానైన కారుణ్యపరః కరతలగతముప్యర్థం రక్షితుం నక్షమః
ఎక్కువ జాలిగుండె గలవాడు చేతికి చిక్కిన వస్తువును కూడ రక్షించుకోలేడు.
ఔషధార్థం సురాం పిబేత్.
ఔషధంగా కల్లు సేవించవచ్చు.
పైతామహగోళకే ఽత్ర నిఖిలైః సమ్మానితో వర్తతే?
ఈ బ్రహ్మసృష్టిలో అందరి మెప్పు పొందినవాడెవడైనా ఉన్నాడా? లేదని అర్థం.
కథా ఽపిఖలు పాపానామలమశ్రేయసే (శి.వ.5-40)
పాపాత్ములను గురించి ముచ్చటించడం కూడా అనర్థానికి దారి తీస్తుంది.
కన్యా హి మహతః పితురైశ్వర్యాత్ అల్పం పతిమవగణయతి.
తండ్రి చాలా ఐశ్వర్యవంతుడైన కన్య అల్పుడైన భర్తను లెక్కచేయదు.
కమప్యాత్మనోఽనుకూలం ప్రతికూలం నకుర్యాత్.
తనకు అనుకూలంగా ఉన్నవాణ్ణి ఎవర్నీ ప్రతికూలుణిగా చేసుకోకూడదు.
కరో యత్ర వరివో బాధితాయ (ఋగ్వే. 6-18-4)
పీడితులకు సహకరించేదే ఉత్తమమైన హస్తం.

ఉత్సేకః హస్తగతమపి కార్యం వినాశయతి.
గర్వం చేతికి చిక్కిన పనిని కూడా చెడగొడుతుంది.
ఉదక్ఛిరాన స్వపేత తథా ప్రత్యక్ఛిరా నచ.
ఉత్తరంవైపుగాని, పడమరవైపుగాని తలచేసి నిద్రించగూడదు.
ఉదఙ్ముఖో భూత్వానైవ భుంజీయాత్.
ఉత్తరాభిముఖుడై భుజింపరాదు.
ఉద్యోగః పురుషలక్షణమ్.
పని చేయడం పురుషుని లక్షణం.
ఉద్యోగినం పురుషసింహముపైతి లక్ష్మీః
పనిచేసే పురుష శ్రేష్ఠుడినే సంపద వరిస్తుంది.
ఉపకర్తుం యథా స్వల్ప : సమర్థో న తథా మహాన్.
చిన్నవాడు ఉపకరించగలిగినంతగా గొప్పవాడు ఉపకరించజాలడు.
ఉపకార ప్రధాన : సౌదపకారపరేఽ ప్యరౌ (శు.నీ.సా.3-10)
తనకు అపకారం చేసే శత్రువు విషయంలో కూడా ఉపకారబుద్ధి కలిగి ఉండాలి.
ఉపకృత్యమూక భావః అభిజాతానామ్.
ఉత్తమవంశ సంజాతులు ఉపకారం చేసి మూగవాళ్ళ వలె ఉంటారు.
ఉపాయముస్థితస్యాపి నశ్యంత్యర్థా : ప్రమాద్యతః
కార్యసాధనలో మంచి మార్గాన్నే అనుసరిస్తున్నా జాగరూకత లేకపోతే కార్యం ఫలించదు.
ఉషసశ్చేకితానోఽ బోధి (ఋగ్వే.3-5-1)
ఉషఃకాలంలో నిద్రలేచేవాడే జ్ఞానవంతుడౌతాడు.
ఋణశత్రువ్యాధిష్వశేష : కర్తవ్యః (చా.సూ.435)
ఋణశేషాన్ని, శత్రుశేషాన్ని, వ్యాధిశేషాన్ని ఉంచుకోగూడదు.
ఋషిః స యో మనుర్హితః (ఋగ్వే10-26-5)
మానవులకు మేలు చేసేవాడే ఋషి.
ఋతే శ్రాంతస్య సఖ్యాయ దేవాః (ఋగ్వే 4-33-11)
శ్రమించనివారిని దేవతలు అనుగ్రహించరు.
ఋద్ధియుక్తా హి పురుషా న సహంతే పరస్తవమ్.
ఉన్నతిని పొందిన పురుషులు ఇతరుల ప్రశంసను సహించరు.

ఋద్ధిశ్చిత్తవికారిణీ.
ఐశ్వర్యం చిత్తవికారాన్ని కలిగిస్తుంది.
ఏకః స్వాదు న భుంజీత. (మ.భార. 5-2-51)
రుచికరమైన పదార్థాన్ని ఒక్కడే తినగూడదు.
ఏకశ్చార్థాన్న చింతయేత్ (మ.భార.5-2-51)
ఒక్కడే వ్యవహారాలను గురించి ఆలోచించగూడదు.
ఏకస్తపో ద్వీరధ్యాయీ త్రిభిర్గీతం చతుఃపథమ్.
ఒంటరిగా తపస్సు చెయ్యాలి. ఇద్దరు కలిసి చదవాలి. ముగ్గురు కలిసి గానం చెయ్యాలి. నలుగురు కలసి ప్రయాణం చెయ్యాలి.
ఏకస్తు కురుతే పాపం స్వజాతిస్తేన హన్యతే.
చెడు చేసేది ఒక్కడే ఐనా దానివల్ల జాతి అంతా నాశనమౌతుంది.
ఏకాకినీ ప్రతిజ్ఞా హి ప్రతిజ్ఞాతం న సాధయేత్.
ప్రతిజ్ఞ చేసినంత మాత్రాన ప్రయోజనం లభించదు.
ఏకాకీ చింతయేన్నిత్యం విదిక్తే హితమాత్మనః (మ.స్మృ4-258)
ఏకాంతంలో ఏకాకిగా ప్రతినిత్యం తన మేలును గురించి ఆలోచించాలి.
ఏకాన్తైన కారుణ్యపరః కరతలగతముప్యర్థం రక్షితుం నక్షమః
ఎక్కువ జాలిగుండె గలవాడు చేతికి చిక్కిన వస్తువును కూడ రక్షించుకోలేడు.
ఔషధార్థం సురాం పిబేత్.
ఔషధంగా కల్లు సేవించవచ్చు.
పైతామహగోళకే ఽ త్ర నిఖిలైః సమ్మానితో వర్తతే?
ఈ బ్రహ్మసృష్టిలో అందరి మెప్పు పొందినవాడెవడైనా ఉన్నాడా? లేదని అర్థం.
కథా ఽ పిఖలు పాపానామలమశ్రేయసే (శి.వ.5-40)
పాపాత్ములను గురించి ముచ్చటించడం కూడా అనర్థానికి దారి తీస్తుంది.
కన్యా హి మహతః పితురైశ్వర్యాత్ అల్పం పతిమవగణయతి.
తండ్రి చాలా ఐశ్వర్యవంతుడైన కన్య అల్పుడైన భర్తను లెక్కచేయదు.
కమప్యాత్మనోఽ నుకూలం ప్రతికూలం నకుర్యాత్.
తనకు అనుకూలంగా ఉన్నవాణ్ణి ఎవర్నీ ప్రతికూలుణిగా చేసుకోకూడదు.
కరో యత్ర వరివో బాధితాయ (ఋగ్వే. 6-18-4)
పీడితులకు సహకరించేదే ఉత్తమమైన హస్తం.

కర్తవ్యం హి సతాం వచః

సజ్జనుల మాటను పాటించాలి.

కర్మజ్యాయో హ్యకర్మణః. (భ.గీ.3-8)

ఏ పనీ చేయకుండా ఉండడం కంటే ఏదో ఒకపని చేస్తూ ఉండడం మేలు.

కలత్రం రూపవత్, సుభగమ్, అనవద్యాచారమ్, అపత్యవత్ ఇతి మహతః పుణ్యస్యఫలమ్.

మంచిరూపం, సౌందర్యం, దోషాలు లేని నడవడి ఉన్నదీ, పుత్రులను కన్నదీ అయిన భార్య లభించాలంటే ఎంతో పుణ్యం ఉండాలి.

కలహజననమ్ అప్రీత్యుత్పాదనం చ దుర్జనానాం ధర్మోన సజ్జనానామ్.

కలహానికి కాలుదువ్వడం, ద్వేషం పుట్టించడం అనేవి దుర్జనుల ధర్మమే కాని సజ్జనుల ధర్మంకాదు.

కలహేన సహాయః సాత్ (శు.నీ.సా)

కలహం పెరగడానికి సహాయపడవద్దు.

కశ్చాహం కాచమే శక్తిరితి చింత్యం ముహుర్ముహుః

నేనెంతవాణ్ని? నా శక్తి ఎంతటిది? అని పదేపదే విచారించుకోవాలి.

కష్టాదపి కష్టతరం పరగృహవాసః పరాన్నం చ.

పరుల ఇండ్లలో నివసించడం, పరుల అన్నం తినడం - ఈ రెండు చాలా కష్టాన్ని కలిగిస్తాయి.

కష్టే ఫలీ.

కష్టపడేవాడే ఫలితాన్ని పొందుతాడు.

కణ్ఠగతైరపి ప్రాణైర్నాశుభం కర్మ సమాచరన్తి కుశలమతయః

ప్రాణాలు పోతున్నా, మంచి బుద్ధికలవారు చెడ్డపనులు చెయ్యరు.

క్వచిదపి కర్మణి పితురాజ్ఞాం న లఙ్ఘయేయుః

ఏ పనిలోనూ కూడా తండ్రి ఆజ్ఞను మీరకూడదు.

కుటిలా హి గతిర్దైవస్య - యత్ ముమూర్షుమపి జీవయతి, జిజీవిషుమపి మారయతి.

దైవగతి చాలా వక్రంగా ఉంటుంది; ఎందుచేత ననగా దైవం చావాలను కున్నవాణ్ణి బ్రతికిస్తుంది. బ్రతకాలనుకున్న వాణ్ణి చంపేస్తుంది. చావడానికి సిద్ధంగా ఉన్నవాడు జీవిస్తాడు, ఇంకా పదికాలాల పాటు జీవిస్తా దనుకొన్నవాడు మరణిస్తాడు.

కాక ఆహ్వయతే కాకాన్ యాచకో న తు యాచికాన్.

కాకి, తనకేదైనా లభించినపుడు తోటికాకులను పిలుస్తుంది. కాని యాచకుడు మాత్రం మరోయాచకుణ్ని పిలువడు.

కామాః కష్టాహి శత్రవః (కిరా. 11-35)

కోరికలు కష్టాలకు లోనుచేసే శత్రువులు.

కామాతురాణాం నభయం న లజ్జా.

కామాసక్తులకు భయంగానీ, సిగ్గుగానీ ఉండవు.

కార్యాకార్యయోర్నాస్తి దాక్షిణ్యం వార్ధుషికాణామ్.

వడ్డీవ్యాపారం చేసేవాళ్ళకి ఈ పని చేయవచ్చు, ఈ పని చేయకూడదు అనే ఆలోచన, దయాభావం ఉండవు.

కించిత్కాలోపభోగ్యావి యౌవనాని ధనాని చ.

యౌవనమూ, ధనమూ కొద్దికాలం మాత్రమే అనుభవింపదగ్గవి.

కుకర్మాంతం యశోనృణామ్.

చెడుపని చేయనంతవరకే కీర్తి ఉంటుంది.

కుఠారచ్ఛేద్యతాం కుర్యాన్నఖచ్ఛేద్యం న పండితః

గోళ్లతో పోయేదాన్ని గొడ్డలితో నరికేదాకా తేవడం విజ్ఞాని లక్షణం కాదు.

కుపుత్రో జాయేత క్వచిదపి కుమాతా న భవతి.

చెడ్డకుమారుడు ఉండవచ్చునేమో కాని చెడ్డతల్లి మాత్రం ఉండదు.

కుబ్జక్లీబముఖోజనోఽపి భజతే పూజాం హి రాజాశ్రయాత్.

రాజాశ్రయం లేదా అధికారం ఉంటే గూనివాణ్ణైనా, నపుంసకుణ్ణైనా జనం గౌరవిస్తారు.

కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేత శతం సమాః

విధులు ఆచరిస్తూనే వంద సంవత్సరాలు జీవించాలని కోరుకోవాలి.

కూటపణ్యస్య విక్రేతా దండ్య శ్చౌరవత్సదా.

మోసపు వస్తువులతో వ్యాపారం చేసేవాణ్ని దొంగతో సమానంగా శిక్షించాలి.

కృతే చ ప్రతికర్తవ్యమ్.

ఉపకారం పొందినపుడు ప్రత్యుపకారం చేయాలి.

"కృషి, పశుపాలనం, వణిజ్యా చ వార్తా.

వ్యవసాయం, పశుపాలనం, వర్తకం - వీటికి 'వార్త' అని పేరు.

కృషితో నాస్తి దుర్భిక్షమ్.
పనిచేసేవాడికి దేనికీ కరువు ఉండదు.
కోపో నేత్రేణ గమ్యతే.
కోపం కంటిలో తెలిసిపోతుంది.
కో లోకమారాధయితుం సమర్థః?
అందరినీ సంతోషపెట్టడం ఈ లోకంలో ఎవరికీ సాధ్యంకాదు?
క్రోధో మూలమనర్థానామ్.
అన్ని అనర్థాలకూ కోపమే మూలం.
క్లేశః ఫలేన హి పునర్నవతాం విధత్తే.
పడిన శ్రమకు ఫలితం లభించినప్పుడు శ్రమగా తోచదు.
గజవత్ స్నానమాచరేత్.
స్నానం ఏనుగులాగా మిక్కిలి నెమ్మదిగా చేయాలి.
గతస్య శోచనం నాస్తి.
గతించినదానికి విచారించకూడదు.
గుణం పృచ్ఛస్వ మా రూపం శీలం పృచ్ఛస్వ మా కులమ్.
గుణాన్ని, శీలాన్ని పరీక్షించు; రూపాన్ని, కులాన్ని కాదు.
గుణంభ్రష్టః క్రియాహీనో నోద్వేగం యాతి సేవకః
గుణహీనుడూ, పనిచేతకానివాడూ అయిన సేవకునికి కోపం రాదు.
గుణయుక్తో దరిద్రోఽపి నేశ్వరైరగుణైః సమః
గుణహీనుడైన ధనికునికన్నా గుణవంతుడైన దరిద్రుడే మెరుగు.
గురకృతదండో న దోషావహః
గురువుగారు దండిస్తే దోషంలేదు. శిష్యుని అభివృద్ధి కోసమే గురువు దండిస్తాడు కనుక. బుద్ధి చెప్పువాడు గుద్దితే నేమయా!
గురుణాం పురతః న యథేష్టమాసితవ్యమ్.
గురువుల ఎదట ఇష్టం వచ్చినట్లు కూర్చోకూడదు.
గురుపత్నీం జననీమివ మన్యేత.
గురుపత్నిని తల్లిగా భావించాలి.
గృహదాస్యభిగమః గృహం, గృహపతిమ్, గృహిణీం చప్రత్యవ సాదయతి.
గృహదాసితో సంబంధం పెట్టుకోవడం గృహాన్నీ, గృహపతినీ, గృహిణిని నశింపజేస్తుంది.

గృహదౌస్థిత్యమ్ ఆగస్తుకానాం పురతో న ప్రకాశయేత్.
ఇంట్లో ఉన్న దుఃస్థితిని ఇంటికి వచ్చిన వాళ్ళ యెదట ప్రకటించ కూడదు.
గృహాగతమర్థం కేనాపి కారణేవ నావధీరయేత్.
ఇంటికి వచ్చిన ధనాన్ని ఎట్టి పరిస్థితిలోనూ విడవకూడదు. ఏదో కారణం చెప్పి తిరస్కరించకూడదు.
ఘృతాధరోత్తరం భుఞ్జానః అగ్నిం దృష్టించ లభతే.
ముందూ చివర నేతితో భోజనం చేసేవాని జఠరాగ్ని, చూపూ కూడా బాగుంటాయి.
చత్వార ఏకతో వేదా భారతం చైకమేకతః
నాలుగు వేదాలు ఒకవైపు; భారతం ఒక్కటి ఒకవైపు. భారతం వేదాలతో సమానం.
చారిత్రేణ విహీన ఆఢ్యోఽపి దుర్గతో భవతి.
మంచి నడవడి లేనివాడు ధనికుడైనా దరిద్రుడే.
చింతయా క్షీయతే దేహోన చ చింతాసమా మృతిః
బెంగపెట్టుకుంటే ఆరోగ్యం చెడిపోతుంది. చింత అనేది మరణంతో సమానం.
చితా దహతి నిర్జీవం చింతా జీవం దహత్యహో.
చితిప్రాణం పోయినవాణ్ని దహిస్తుంది. చింత ప్రాణం వున్నవాణ్ణి దహిస్తుంది.
చీయతే బాలిశస్యాపి సత్క్షేత్రపతితాకృషిః
మంచిక్షేత్రంలో, ఏమీ తెలియనివాడు విత్తిన విత్తుకూడా ఎదుగుతుంది.
జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ.
కన్నతల్లి, జన్మభూమి - ఈ రెండూ స్వర్గంకన్నా గొప్పవి.
జనన్యాపి పరస్త్రియా సహ రహసి నతిష్ఠేత్.
తల్లియే అయినా పరస్త్రీతో రహస్యస్థానంలో ఉండకూడదు.
జరాసమో నాస్తి శరీరిణాం రిపుః
ముసలితనంతో సమానమైన శత్రువు లేదు.
జితక్రోధేన సర్వం హి జగదేతద్విజీయతే.
కోపాన్ని జయించినవాడు ఈ లోకాన్నంతా జయిస్తాడు.
జీర్ణేభోజనం వ్యాధిర్నోపసర్పతి (చా.సూ. 220)
జీర్ణమైన తరువాతనే భోజనం చేసేవాడిని ఏ వ్యాధులూ దరిచేరవు.

జీవత్యర్థదరిద్రో ఽపి ధీదరిద్రో న జీవతి.

ధనం లేనివాడైనా జీవించగలుగుతాడు కాని, బుద్ధిలేనివాడు మాత్రం జీవించలేడు.

జీవతో హి సంభవేద్దైవోదయాత్ కాలబలమ్.

బ్రతికి ఉంటే ఏ నాటికైనా దైవం అనుకూలించి బలవర్ధకమైన కాలం రావచ్చు.

జ్ఞానలవదుర్విదగ్ధం బ్రహ్మాపి న రంజయతి.

కొద్దిపాటి తెలివికే మిడిసిపడేవాణ్ని బ్రహ్మకూడా సంతోషపరచలేడు.

జ్ఞానవతాఽపి చన అత్యర్థమాత్మనో జ్ఞానేవికత్థితవ్యమ్.

ఎంత జ్ఞానవంతుడైనా తన జ్ఞానాన్ని గురించి ఎక్కువగా ప్రశంసించుకోకూడదు.

జ్యాయాంసమపి శీలేన విహీనం నైవ పూజయేత్.

శీలం లేనివాణ్ణి ఎంత గొప్పవాడైనా పూజించరాదు.

జ్యేష్ఠో భ్రాతా పితృసమః

పెద్దన్న తండ్రితో సమానుడు.

ఘటప్రదీపవత్ తదేజ్ఞానం యత్ న పరప్రతిబోధాయ.

ఇతరులకు బోధించడానికి ఉపయోగపడని జ్ఞానం కుండలో దీపం వంటిది.

తత్ కిం మిత్రం యత్ర నాస్తి విస్రమ్భః

విశ్వాసపాత్రుడు కాని మిత్రుడు మిత్రుడు కాడు.

తత్ కిం కృతం యత్రోక్తిరుపకృతస్య?

నేను చేశానని చెప్పుకొనే ఉపకారం ఉపకారం కాదు.

తచ్చాతుర్యం యత్పరప్రీత్యా స్వకార్యసాధనమ్.

పరులను సంతోషపెడుతూ తన కార్యం సాధించుకొనడాన్నే నేర్పు, చాతుర్యం అంటారు.

"తదమృతస్య విషత్వం యత్ కులీనే దోషసంభవః"

మంచి కులంలో పుట్టినవానిలో కూడా దోషం కనబడిందంటే అది అమృతం విషంగా మారడమే.

"తదేవ భుజ్యతే యదేవ పరిణమతి".

మనకు జీర్ణం అయేదే తినాలి.

తక్షకేణాపి దష్టస్య ఆయుర్మర్మాణి రక్షతి.

ఆయుర్దాయం ఉంటే తక్షకుడు కరచినా బతకవచ్చు.

తన్మిత్రం యత్ర విశ్వాసః (మ.భార.శాంతి. 31821-13)

విశ్వాసపాత్రుడైనవాడే మిత్రుడు.

తస్య కిమసాధ్యం నామ యో మహామునిరివ సర్వాన్నః సర్వక్లేశసహః సర్వత్ర సుఖశాయీ చ.

మహాముని వలె ఎవడు ఏది లభిస్తే అది తింటాడో, అన్ని క్లేశాలకు తట్టుకుంటాడో, ఎక్కడైనా సుఖంగా నిద్రిస్తాడో వానికి సాధ్యంకానిదంటూ ఏమీ వుండదు.

తస్యగృహే కుటుమ్బం స్థాపనీయం, యత్రన భవతి పరేషా మామిషం, విప్లుతీం వా.

ఆపత్సమయాలలో ఎక్కడ ఉంచితే తన కుటుంబం నశించదో, అక్కడనే తన కుటుంబాన్ని సంరక్షణకోసం ఉంచాలి.

తస్మాన్నైవ మృదుర్నిత్యం తీక్ష్ణోణవాపి భవేన్నృపః (మ.భార; శాంతి)

రాజు సర్వదా తీక్షణంగానూ, సర్వదా మృదువుగానూ ప్రవర్తించరాదు.

తిర్యంచోఽపి పరిచయమనురుధ్యంతే.

జంతువులు కూడా పరిచయాన్ని మరవవు.

తిర్యగ్యోనయోఽప్యుపకృతమవగచ్ఛంతి.

పశుపక్ష్యాదులు కూడా ఉపకారాన్ని జ్ఞాపకముంచుకుంటాయి.

తిష్ఠేన్న మూత్రయేత్తద్వత్పధిష్వపిన మూత్రయేత్.

నిలబడి మూత్రం చేయరాదు. నడిచే దారుల్లో కూడా మూత్రం చేయకూడదు.

తృష్ణైకా నతు జీర్యతే.

లోకంలో అన్నీ జీర్ణించేవే, ఆశ ఒక్కటి మాత్రమే జీర్ణించనిది.

తేన త్యక్తేన భుంజీథాః

భగవంతుని అనుగ్రహంతో సంపాదించిన ధనాన్ని త్యాగంచేస్తూ అనుభవించు.

తస్వఖలు సంసారే సుఖం యస్యకృషి; ధేనవః శాకవాట్య సద్మన్యుదపానంచ.

ఎవడికైతే వ్యవసాయం, ఆవులు, కూర్లతోటలు, పెరట్లో నుయ్యీ ఉంటాయో వానికే ఈ సంసారంతో సుఖం.

త్వేషం వచో అపావధీత్ (యజు.5-8)

తీక్షణములూ, కటువులూ ఐన వాక్కులను త్యజించు.

దండో దశగుణో భవేత్.

చేతికఱ్ఱ వల్ల పదిరెట్లు బలం అబ్బుతుంది.

దంతైర్నోత్పాటయేన్నఖాన్ (మ.స్మృ)
పండ్లతో గోళ్లను కొరకగూడదు.
దంపత్యోః కలహే సాక్ష్యం న కుర్యాత్‌పితృపుత్రయోః
భార్యాభర్తల వివాదంలోనూ, తండ్రికొడుకుల కలహంలోనూ, ఏ ఒకరి పక్షంలో సాక్షిగా వ్యవహరించరాదు.
దక్షిణముఖః శ్రేయస్కామీ భుంజీత
శ్రేయస్సును కోరేవాడు దక్షిణాభిముఖంగా భుజించాలి.
దత్తభుక్తఫలం ధనమ్ (మ.భార.5-7)
దానం చేయడం, అనుభవించడం ఈ రెండే ధనానికి ప్రయోజనాలు.
"దానావసానః కోపో బ్రాహ్మణానామ్"
బ్రాహ్మణుల కోపం దానంతో ఆఖరు.
దశపుత్రసమో ద్రుమః
ఒక వృక్షం పదిమంది పుత్రులతో సమానం.
దానేన ద్విషంతో మిత్రాణి భవంతి
దానంతో శత్రువులు కూడా మిత్రులౌతారు.
దానేన ప్రణయః స్వార్థపరత్వం, విపద్యుపేక్షణం, అహితనం ప్రయోగః విప్రలమ్భనగర్భ; ప్రశ్రయాశ్చ మిత్రదోషాః
ఏమైనా ఇస్తేనే స్నేహంగా ఉండటం, స్వార్థపరత్వం, ఆపత్సమయంలో ఉపేక్షించడం, (అతని) శత్రువులతో సంబంధం పెట్టుకొనడం, మోసంతో కూడిన వినయం - ఇవి మిత్రదోషాలు.
దినాంతే చ పిబేద్దుగ్ధం నిశాంతే చ పిబేత్పయః
సాయంకాలం పాలు; వేకువజాముున నీళ్లు తాగాలి.
దివసేనైవ తత్కుర్యాద్యేన రాత్రౌ సుఖం వసేత్
రాత్రిపూట నిశ్చితంగా గడపాలంటే పగలే దానికోసం శ్రమపడాలి.
దివాస్వాపం న కుర్వీత
పగటిపూట నిద్రపోరాదు.
దిత్సంతం భూయో యజతశ్చికేత (ఋగ్వే. 2-14-10)
దానం చేయాలనే కోరిక ఉన్నవాళ్లకు భగవంతుడు మరింత సంపదను ప్రసాదిస్తాడు.

దీప్యతే త్వేవ లోకేషు శనైరపి సుభాషితమ్ (మ.భార; భీష్మ)
ఎంత ఒదిగి ఒదిగి చెప్పినా సుభాషితం వెలుగును కుమ్మరిస్తూనే ఉంటుంది
దీనాంధపంగుబధిరా నోపహాస్యాః కదాచన
దీనులు, గుడ్డివాళ్లు, కుంటివాళ్లు, చెవిటివాళ్లు - వీళ్లనెప్పుడూ వెక్కిరించగూడదు.
దుఃఖితమపి జనం రమయంతి సజ్జనసమాగమాః
సజ్జనులతోడి సమాగమం దుఃఖంలో ఉన్న వ్యక్తిని కూడా ఆనందింప జేస్తుంది.
దుఃఖితమను దుఃఖితో భూయాత్
దుఃఖంలో ఉన్న ప్రాణిని చూసి దుఃఖించాలి.
దుర్జన స్వార్జితం విత్తం భుజ్యతే రాజతస్కరైః
దుర్జనుడార్జించిన ధనం రాజులపాలో, దొంగలపాలో అవుతుంది.
దుష్కళత్రం మనస్వినాం శరీరకర్శనమ్
దుష్టురాలైన భార్య అభిమానవంతుడైన భర్తను కృశింపజేస్తుంది.
దృశ్యం తమసి న పశ్యతి దీపేన వినా సచక్షురపి
కన్నులున్నా దీపం లేనిదే చీకట్లో వస్తువులను చూడలేం.
దృశ్యమానే భవేత్ప్రీతిః సౌహృదం నాస్త్యపశ్యతః
వ్యక్తి కనిపిస్తున్నప్పుడే అతనిమీద ప్రీతి కలుగుతుంది. కనిపించకపోతే ప్రీతి నిలువదు.
దేవమివ ఆచార్యముపాసీత
ఆచార్యుణ్ని దేవుని మాదిరిగా సేవించాలి.
దేవపిత్రతిథిభ్యో ఉన్నమదత్వా నాశ్నుయాత్ క్వచిత్
దేవతలకు, పితరులకు, అతిథులకు భోజనం పెట్టకుండా ఎప్పుడూ తాను భుజించవద్దు.
దైవే దుర్జనతాం గతే తృణమపి ప్రాయేణ వజ్రాయతే
దైవం వక్రించినప్పుడు గడ్డిపోచకూడా వజ్రాయుధమౌతుంది.
దేశాపేక్షో మాతుల సంబన్ధః
మేనరికం దేశాచారాన్నిబట్టి ఉంటుంది. ఇది దాక్షిణాత్యులలో వున్నది కాని ఉత్తరదేశీయులలో లేదు.

దోషభయాత్ కార్యానారమ్భః కాపురుషాణామ్.
నీచులు (అల్పబుద్ధులు) ఎక్కడ చెడిపోతాయో అని భయపడి అసలు పనులే ప్రారంభించరు.
ద్రవ్యేణ సర్వేవశాః
ధనానికి అందరూ దాసులే.
ద్వితీయమపరాధం న కస్యచిత్ క్షమేత.
ఎవరిదైనా రెండో నేరాన్ని క్షమించరాదు.
ద్వేష్టి గతాయుశ్చికిత్సకమ్.
ఆయుస్సు తీరినవాడు వైద్యుణ్ని ద్వేషిస్తాడు.
ధనం తు లభతే దానేన (మ.భా.)
మానవుడు దానం చేయడం వల్ల ధనాన్ని పొందుతాడు.
ధనం మైత్రీకరం దానే చాదానే శత్రుకారకమ్.
డబ్బు - ఇచ్చినప్పుడు స్నేహాన్ని; తిరిగి తీసుకునేప్పుడు శత్రుత్వాన్ని కలిగిస్తుంది.
ధనక్షయే వర్ధతి జాఠరాగ్నిః
డబ్బు లేనప్పుడు ఆకలి ఎక్కువౌతుంది. (దరిద్రానికి ఆకలెక్కువ)
ధనమనుభవన్తి వేశ్యాః, న పురుషమ్.
వేశ్యలు అనుభవించేది ధనాన్నే కాని పురుషుణ్ణి కాదు.
ధనమాయుర్నిరామయమ్ (చాణక్యనీతి)
రోగహితమైన జీవితమే మానవునికి ధనం.
ధనమూలమిదం జగత్.
ఈ లోకంలో ధనమే అన్నిటికీ మూలం.
ధనహీనే కామదేవేఽపి న ప్రీతిం బధ్నన్తివేశ్యాః
ధనంలేనివాడు సాక్షాత్తు మన్మథుడే అయినా, అతనిమీద వేశ్యలకు ప్రీతి ఉండదు.
ధర్మశాస్త్రాణి స్మృతయశ్చ వేదార్థసంగ్రహరూపత్వాద్వేదా ఏవ.
ధర్మశాస్త్రాలు, స్మృతులూ, కూడా వేదాలలోని విషయాలనే సంగ్రహించి బోధిస్తాయి. అందుచేత అవికూడా వేదాలే.
ధర్మార్థం క్షీణకోశస్య క్షీణత్వమపి శోభతే.
ధర్మం కోసం ధనమంతా ఖర్చుపెట్టి దారిద్ర్యానికి లోనైనా అది శోభకరమే.

ధర్మార్థకామమోక్షరూపసర్వపురుషార్థ ఫలంమిదం రాజ్యమ్.
ధర్మము, అర్థము, కామము, మోక్షము అనే సకలపురుషార్థాలే రాజ్యానికి ఫలం. ఇది రాజుకూ ప్రజలకూ కూడ.
ధర్మో రక్షతి రక్షితః
ధర్మాన్ని నీవు రక్షిస్తే ఆ ధర్మం తిరిగి నిన్ను రక్షిస్తుంది.
ధర్మో హి మహతాం ధనమ్.
మహాత్ములకు ధర్మమే ధనం.
ధాన్యేషు చిరజీవినః కో౽ద్రవాః
ధాన్యాలలో కొఱ్ఱలు చిరంజీవులు (చాలా కాలం నిలవ ఉంటాయి).
ధిక్పుత్రమవినీతం చ.
వినయంలేని పుత్రుడు వ్యర్థం.
ధిగ్గృహం గృహిణీశూన్యమ్.
ఇల్లాలు లేని యిల్లు నిరర్థకం.
ధీమాన్ మద్యం న సేవేత.
బుద్ధిమంతుడు మద్యాన్ని సేవించగూడదు.
దుర్బుద్ధౌ సుతే దాయిని వా సమ్యగ్యుక్తి భిర్బుద్ధి మవతారయేత్.
కుమారుడుగాని, దాయాది గాని దుర్బుద్ధితో ఉన్నప్పుడు మంచి మాటలతో అతని దుర్బుద్ధిని తొలగించాలి.
న కామ సదృశో రిపుః
కామంతో సమానమైన శత్రువు లేదు.
న కాలస్యప్రియః కశ్చిత్ ద్వేష్యశ్చాస్య న విద్యతే.
కాలానికి ఇష్టుడు కానీ, ద్వేష్యుడు కానీ ఉండడు.
న కుత్సితం కర్మ కుర్వీత.
నలుగురు నిందించే పనిని చేయరాదు.
న కుర్యాత్స్వాధికబలాన్ కదాపి హ్యాధి కారిణః
తనకంటే ప్రబలుడైనవాణ్ణి రాజు ఎప్పుడూ ఏ అధికార వదవిలో నియమించరాదు.
న ఖలు కులా చారాభ్యాం పురుషః సేవ్యతామేతి కింతు విత్తేనైవ.
ఎవ్వరూ ఒక వ్యక్తిని అతని కులాన్ని చూసి (మంచి నడవడికను) సేవించరు; ధనాన్ని చూసి సేవిస్తారు.

న చ ప్రయోజనమంతరా చాణక్యః స్వప్నే ऽపి చేష్టతే
చాణుక్యుడు ప్రయోజనం లేనిదే స్వప్నంలో కూడా ఏ పనీ చేయడు.
న చ సందేహే దండం కుర్యాత్
నేరం చేసింది ఖచ్చితంగా తెలియనప్పుడు శిక్ష విధించగూడదు.
న చ హీనాధింకాగాన్ మూర్ఖాన్ ధనహీనానవహసేత్
అంగహీనులనూ, అధికాంగులనూ, చదువుకోనివాళ్లనూ, పేదవాళ్లనూ గేలిచేయరాదు.
న చాతిప్రణయః కార్యః (వా.రా. 4-22-23)
అతి స్నేహం చేయగూడదు.
న జాతు కామః కామానాముపభోగేన శామ్యతి
కోరికలు అనుభవించినకొద్దీ ఇంకా పెరుగుతాయే కాని తరుగవు.
న దత్వా పరికీర్తయేత్
దానం చేసి, దాన్ని నలుగురుకీ చెప్పుకోరాదు.
న దద్యాద్వృద్ధిలోభేన నష్టం మూలధనం భవేత్
ఎక్కువ వడ్డీమీది ఆశతో ధనాన్ని ఇతరులకు ఈయగూడదు. అలా ఇస్తే అసలుకే మోసం రావచ్చు.
న దరిద్రస్తథా దుఃఖీలబ్ధక్షీణధనో యథా
సంపాదించిన ధనాన్ని పోగొట్టుకున్నవాడు దరిద్రునికన్నా ఎక్కువ బాధపడతాడు.
న దురుక్తాయ స్పృహయేత్
కఠినంగా మాట్లాడేవానితో స్నేహం చేయకు.
న ధనం సుఖసాధనమ్ (శంకరాచార్యులు)
ధనం సుఖాన్ని సాధించదు.
న ధారయేత్ పుత్రకామా నారీ వజ్రం కథంచన
పుత్రసంతానం కోరే స్త్రీ వజ్రాన్ని ఎప్పుడూ ధరించరాదు.
న నక్తం దధి భుంజీత
రాత్రిపూట పెరుగు తినరాదు.
న నిశ్చితార్థాద్విరమంతి ధీరాః
సంకల్పించిన పనిని ధీరులెప్పుడూ వదలిపెట్టరు.

న నీరాత్పరం మహదస్తియన్మిలితమాత్రేణ సంవర్ధయతి, రక్షతి చ స్వక్షయేణాపి క్షీరమ్.
జలంకంటె ఉత్తమమైనది మరొకటి లేదు. ఎందుచేత ననగా అది పాలు తనతో కలిసినంత మాత్రం చేతనే వాటిని వృద్ధిపొందేటట్లు చేస్తుంది; మరగబెట్టే సమయంలో తాను క్షీణించి పాలను రక్షిస్తుంది.
న చాతిభగ్నం పీడయేత్
బాగా దెబ్బతిని ఉన్నవాణ్ణి పీడించకూడదు.
న దుష్టుతిర్థవిణోదేషు శస్యతే
దానశీలుర గురించి ఎప్పుడూ చెడుగా మాట్లాడగూడదు.
న ప్రవాతేऽపి నిష్కంపా గిరయః
ఎంత గాలికైనా పర్వతాలు చలించవు.
న బాలం న స్త్రియం చాతిలాల యేత్తాడయేన్నహి (శు.నీ.సా. 3-98).
పిల్లలను, స్త్రీలను ఎక్కువగా లాలించడం కాని, కొట్టడం గాని చేయరాదు.
న బ్రూయాత్ సత్య మప్రియమ్ (మ.స్మృ. 4-138)
సత్యమైనా అప్రియం పలుకగూడదు.
న భయం చాస్తి జాగ్రత్తః
జాగరూకతలో ఉన్నవానికి భయం ఉండదు.
న భయేషు విషాదః ప్రతీకారః కిం తు ధైర్యావలమ్బనమ్
భయాలు వచ్చినప్పుడు దిగులు చెందడం ప్రతిక్రియ కాదు: ధైర్యం అవలంబించడమే ప్రతిక్రియ.
న భార్యాయాః పరం సుఖమ్
భార్యకన్న మరో సుఖహేతువు లేదు.
న భూతో న భవిష్యతి
ఇంతకుముందు లేదు; ఇక ఉండబోదు.
న మనుష్యే గుణః కశ్చిద్రాజన్ సధనతామృతే (విదురనీతి).
ధనవంతుడు కావడం, రోగం లేకుండా ఉండడం - వీటికంటే మానవునిలో గొప్ప గుణమేమీ లేదు.
నమన్యే వాణిజ్యాత్ కిమపి పరమం వర్తనమిహ
ధనప్రాప్తికి వ్యాపారం కన్నా మరో ఉత్తమమైన సాధనం లేదు.

న రత్నమన్విష్యతి మృగ్యతే హి తత్.
రత్నం మనను వెతుక్కుంటూ రాదు. మనమే దాన్ని వెతుక్కుంటూ వెళ్ళాలి.
న రాజ్యం ప్రాప్తమిత్యేవ వర్తితవ్యమసాంప్రతమ్.
ఎలాగూ రాజ్యం చేజిక్కింది కదా అని అనుచితంగా ప్రవర్తించరాదు.
న లమ్పటోఽధికారీ.
స్త్రీ – ధనాదులయందు అత్యాసక్తి కలవాణ్ణి అధికారిగా నియమించకూడదు.
న వదతి సుజనః కరోత్యేవ (ఆర్యా).
సజ్జనుడు మాట్లాడడు. కార్యాన్ని సాధిస్తాడు.
న వణిగ్భ్యః సన్తిపరేపశ్యతో హరాః
పశ్యతోహరులు (చూస్తుండగానే అపహరించేవాళ్ళు) అంటే మరెవరోకాదు; వర్తకులే.
న వారిణా శుద్ధ్యతి చాంతరాత్మా.
నీటిలో స్నానం చేసినంతమాత్రాన అంతరాత్మ పరిశుద్ధం కాదు కదా!
న విశ్వస్తఘాతాత్పరం పాతకమస్తి.
నమ్మిన వానిని మోసం చేయడం కంటె మించిన పాపం లేదు.
న స సఖా యోన దదాతి సఖ్యే (ఋగ్వేదం. 10-117-4).
ఎవడు మిత్రునికి సహాయం చేయడో వాడు మిత్రుడు కాడు.
న సంధ్యాసు న దివా నాప్సున దేవాయతనే మైథునం కుర్వీత.
సంధ్యాకాలంలోను, పగలు, నీటిలోను, దేవాలయంలోను మైథునం చెయ్యకూడదు.
న సర్వవి స్రంభీ, న సర్వాభిశంకీ.
అందరినీ నమ్మవద్దు, అందరినీ అనుమానించవద్దు.
న సాహసమనారుహ్యా నరో భద్రాణి పశ్యతి.
సాహసం చేయనిదే మానవుడు శుభాలను పొందలేడు.
న స్పర్ధేత బలీయసా (శు.నీ.).
బలవంతునితో వైరం పెట్టుకోవద్దు.
న స్త్రీణామకర్తవ్యే మర్యాదాస్తి.
స్త్రీలు చెయ్యకూడని పని చేయడం ప్రారంభిస్తే హద్దు ఉండదు.
నహి జీవితదానాద్ధి దానమన్యద్విశిష్యతే.
రోగులకు చికిత్సారూపంతో చేసే ప్రాణాదానంతో సమానమైన దానం లేదు.

నహి సర్వః సర్వం జానాతి.
ఎవరికీ అన్ని విషయాలు సమగ్రంగా తెలియవు.
న హి క్షీరాత్పరం మహదస్తి యత్సఙ్గతిమాత్రేణ కరోతి నీరమాత్మ సమమ్.
పాలను మించిన గొప్ప వస్తువులేదు. ఎందుచేతననగా తనతో కలసినంతమాత్రం చేతనే నీటిని తనతో సమమైన దానినిగా చేస్తుంది. ఇది మంచిమైత్రికి నిదర్శనం.
నహేశ్వరాణాం వ్యాహృతయో వ్యభిచరంతి (కాదంబరి).
సమర్థుల మాటలు పొల్లు పోవు.
నహ్యహాని నివర్తంతే (మ.భార. 6).
గడిచిపోయిన కాలం తిరిగి రాదు.
నాదత్వా మిష్టమశ్నీయాత్.
ఇతరులకు పెట్టకుండా ఒక్కరే మధుర పదార్థాలు తినగూడదు.
నా ధార్మికే వసేద్గ్రామే (మ.స్మృ. 4-60).
ధర్మబుద్ధి లేనివాళ్లు ఉన్న గ్రామంలో నివసించగూడదు.
నానాఫలైః ఫలతి కల్పలతేవ విద్యా.
విద్య కల్పలతవలె నానావిధ ఫలాలను ఇస్తుంది.
నానిష్టాయ ప్రదాతవ్యా కన్యా ఇత్యృషిచోదితమ్ (మ.భార.)
కన్యకను తానిష్టపడని వరునికి ఈయగూడదు.
నా పరీక్ష్య మహీపాలః కుర్యాత్ సచివమాత్మనః (మ.భార.)
రాజు జాగ్రత్తగా ఆలోచించకుండా ఎవరినీ తన మంత్రులుగా నియమించుకోరాదు.
నాపతిః సుఖమేధేత యా స్యాదపి శతాత్మజా.
వందమంది సంతానమున్నా భర్తలేని స్త్రీ సుఖాన్ని పొందలేదు.
నాప్తోపదేశం సంవేత్తి విద్యామత్తః స్వహేతుభిః (శు.నీ.సా. 3-87)
విద్యామదం కలవాడు తన తర్కవాదాలతో ఆప్తులు చెప్పిన మంచి మాటలను వినడు.
నామధేయం దశమ్యాం తుద్వాదశ్యాం వాస్య కారయేత్ (మను).
బిడ్డకు పదవరోజుకానీ,, పన్నెండవరోజుకానీ నామకరణం చేయాలి.
నామ యస్యాభినందంతిద్విషోఽపి న పుమాన్ పుమాన్.
శత్రువులు కూడా ఎవర్ని అభినందిస్తారో వాడే మానవుడు.

నామిశ్రం హిరణ్యం హిరణ్యరేతసమర్హతి.
చొక్కమైన బంగారానికి అగ్నిశుద్ధి అనవసరం.
నారంభితసమాప్తిం తు వినా చాన్యం సమాహరేత్ (శు.నీ.సా. 76)
ప్రారంభించిన పనిని ముగించకుండా మరో పనిని ప్రారంభించవద్దు.
నారంభో బహుకార్యాణామేకదైవ సుఖావహః (శు.నీ.సా. 5-76)
ఒకేసారి పెక్కు పనులు ఆరంభించడం సుఖకరంకాదు.
నావిచార్య కిమపి కార్యం కుర్యాత్.
ఆలోచించకుండ ఏ పనీ చేయకూడదు.
నా వృషస్యన్తీం స్త్రియమభియాయాత్.
పురుషసంగేచ్ఛ లేని స్త్రీని పొందగూడదు.
నాశిష్యాయోపయుజ్యేత.
అయోగ్యుడైన శిష్యునికి ఉపదేశించగూడదు.
నా సాధ్యం వ్యవసాయినః
క్రియాశీలికి అసాధ్యమంటూ ఉండదు.
నాస్తి చాన్నసమం ప్రియమ్.
అన్నంతో సమానమైన ఇష్టవస్తువు మరొకటి లేదు.
నాస్తి జ్ఞానాత్ పరం సుఖమ్.
జ్ఞానంకన్న సుఖాన్ని కలిగించేది మరొకటి లేదు.
నాస్తి దాన సమోనిధి; (మ.భార.)
దానంతో సమానమైన నిధి లేదు.
నాస్తి భర్తుః సమో బంధుః
భర్తతో సమానుడైన బంధువు లేడు.
నాస్తి భార్యా సమం కిం చిన్నరస్యార్తస్య భేషజమ్ (మ.భా.)
రోగాదులచే ఆర్తి నొందినవానికి భార్యతో సమానమైన మరో ఔషధం లేదు.
నాస్తి మాతృ సమా ప్రియా. (మ.భార; శాంతి)
తల్లితో సమానమైన ప్రేమమూర్తి మరొకరు లేరు.
నాస్త్యవివేకాత్ పరః ప్రాణినాం శత్రుః
మానవులకు అవివేకాన్ని మించిన శత్రువు ఉండదు.
నాస్త్యహంకార సమః శత్రుః (చా.సూ. 288)
అహంకారంతో సమానమైన శత్రువు లేదు.

నాస్త్యుత్సాహాత్ పరం బలమ్.
ఉత్సాహంకంటే గొప్ప బలం లేదు.
"నిత్యం హిరణ్యవ్యయేన మేరురపిక్షీయతే".
నిత్యమూ బంగారం ఖర్చుపెడుతూ ఉంటే మేరుపర్వతం కూడా తరిగిపోతుంది.
నింద్యతే నిర్ధనోఽఖిలై : (శు.నీ.సా.3-186)
దరిద్రుణ్ణి అందరూ నిందిస్తారు.
నియమిత మనోవాక్కాయః ప్రతిష్ఠేత.
మనస్సును, వాక్కును, శరీరాన్నీ అదుపులో ఉంచుకొని ప్రయాణానికి బయలుదేరాలి.
నిరనుబన్ధమ్, అనర్థానుబన్ధం చ అర్థం న గృహ్ణీయాత్.
ప్రయోజనం లేని పని, అనర్థాన్ని ఇచ్చే పని చేబట్టకూడదు.
నిర్ధనాః సుఖినో దృష్టా: సదనాశ్యాతియః ఖితాః
ధనహీనులైనా సుఖంగా జీవించేవారున్నారు. ధనవంతులైనా దుఃఖంతో బాధపడే వారున్నారు.
నివేశస్థలదాతా ఇహపరేషు సుఖమశ్నాతి.
ఇల్లు కట్టుకోవడానికి స్థలం దానం చేసినవాడు ఇహపరలోకాల్లో సుఖాన్ని అనుభవిస్తాడు.
నిశాంతే కార్యం చింతయేత్ (చా.సూ. 490)
తెల్లవారు జామున ఆరోజు చేయవలసిన పనులను గురించి ఆలోచించాలి.
నిస్స్నేహాన్ బాంధవాంస్త్యజేత్.
స్నేహం చూపని బంధువులను త్యజించాలి.
నివృత్త స్త్రీ సంగస్య ధనపరిగ్రహః మృతమణ్డనమివ.
స్త్రీ సంగం నుంచి దూరంగా ఉన్నవాడు ధనం సంపాదించడం చచ్చినవానికి అలంకరించడం వంటిది.
నీచాః కలహమిచ్ఛంతి సంధిమిచ్ఛంతి సాధనః
నీచులు కలహం కోరుకుంటారు. సజ్జనులు సంధిని కోరుకుంటారు.
నీచాశ్రయో న కర్తవ్యః కర్తవ్యో మహదాశ్రయః
నీచుల నాశ్రయించగూడదు. ఉత్తములనే ఆశ్రయించాలి.
నైకః సుప్తేషు జాగృయాత్ (పం.తం.)
అందరూ నిద్రలో ఉన్నప్పుడు ఒక్కడు మెలకువతో ఉండరాదు.

నోచ్చైర్యదేన్న పరుషం న బహ్వోహుతి మప్రియమ్. (శు.నీ.సా.4-18)
బిగ్గరగా కాని, కఠినంగా కాని మాట్లాడకూడదు. అప్రియంగా మాట్లాడవద్దు. చాలాసార్లు ఎవరినీ పిలువవద్దు.
పంచవింశతిర్యంతం బ్రహ్మచర్యం సమభ్యసేత్.
ఇరవై ఐదేండ్ల వరకు బ్రహ్మచర్యాన్ని పాటించాలి.
పంచభర్మిలితైః కిం యజ్జగతీహ న సాధ్యతే.
ఐదుగురు కలిసి కలిసికట్టుగా పనిచేస్తే లోకంలో సాధించరానిదంటూ ఏమీ వుండదు.
పంచార్ద్రో భోజనం కుర్యాత్ ప్రాఙ్ముఖో మౌనముస్థితః
ఐదు అవయవాలు (కాళ్లు, చేతులు, నోరు) కడుక్కొని తూర్పు ముఖంగా కూర్చొని మౌనంగా భోజనం చేయాలి.
పఠతో నాస్తి మూర్ఖత్వమ్.
చదువువల్ల మూర్ఖత్వం పోతుంది.
పఠన్ నాన్యమతిర్భవేత్.
చదువుతున్నప్పుడు మనస్సును ఇతర విషయాలపై నిలుపగూడదు.
పదా పాదస్య ప్రక్షాళనం అధిష్ఠానం చ వర్జయేత్.
కాలితో కాలిని రుద్దుతూ కడుక్కోగూడదు. కాలిమీద కాలిని ఉంచగూడదు.
"పదార్థం భారవాహీన ఇవ ఆత్మసుఖం నిరున్ధానస్య ధనోపార్జనమ్".
సుఖపడనివాడు చేసే ధనసంపాదన ఇతరులకోసం బరువు మోయడం వంటిది.
పరకలత్రదర్శనే అన్ధభావః మహాభాగ్యానామ్.
మహాభాగ్యవంతులు (పుణ్యాత్ములు) పరుల భార్యలను చూడడంలో గ్రుడ్డివాళ్లవుతారు.
పరద్రాజిఘాంసుమనసాం వ్రతరిక్తమపి చిత్తం స్వర్గాయజాయతే.
ఇతరులకు హింస తలపెట్టనివారి చిత్తం, వారు ఏ వ్రతాదులూ ఆచరించక పోయినా స్వర్గాన్ని ఇస్తుంది.
పరదోషశ్రవణే బధిరభావః సత్పురుషాణామ్.
సత్పురుషులు పరుల దోషాలను వినడంలో చెవిటివారుగా ఉంటారు.
పరేక్షితం పదార్థం తు తస్యాదత్వా న ఖాదయేత్.
ఇతరులు చూచిన పదార్థాన్ని వారికి పెట్టకుండా తినకూడదు.

పరోపఘాతక్రియయా వర్జయే దర్జనం శ్రియః
ఇతరులకు హాని కలిగించే విధంగా ధనాన్ని ఆర్జించగూడదు.
పరస్మై మర్మకథనమ్ ఆత్మవిక్రయ ఏవ.
ఇతరులకు తన రహస్యాలన్నీ చెప్పడం తనను తాను అమ్మివేయడమే.
పరాపవాదేనాత్మోత్కర్షం మన్యతే నీచః
నీచుడు ఇతరులనుగూర్చి చెడ్డగా చెప్పడం ద్వారా తనకేదో గొప్పతనం వస్తుందనుకుంటాడు.
పశ్చిమోత్తరశాయిత్వం శక్రస్యాపి శ్రియం హరేత్.
పడమర, ఉత్తరదిక్కులో తలపెట్టుకొని పడుకోవడంవల్ల దేవేంద్రు దంతటివాడు కూడా సంపదను కోల్పోతాడు.
పశ్చాత్తాపో హి సర్వేషా మఘానాం నిష్కృతిః పరా.
అన్ని పాపాలకు పశ్చాత్తాపమే ప్రాయశ్చిత్తం.
పాన స్త్రీసంగాదిజనితో హర్షః మదః
మద్యపానం వల్ల, స్త్రీ సంగాదులవల్లా కలిగిన హర్షం మదం.
పానశౌణః చిత్త భ్రమాత్ మాతరమప్యభిలషతి.
అతి మద్యపానాసక్తుడు చిత్తభ్రమవల్ల ఒళ్ళు తెలియని స్థితిలో తల్లిని కూడా అభిలషిస్తాడు.
పితా మాతా చ సర్వస్య జగతః శాశ్వతో గురుః
తల్లి, తండ్రి - వీరిద్దరూ సమస్త జగత్తుకు ఎల్లప్పుడూ గురువులే.
పితరమివ గురుముపచరేత్.
గురువుకు తండ్రికి చేసినట్లు ఉపచారం చెయ్యాలి.
పీడయన్ భృత్యవర్గం హి ఆత్మా సమపకర్షతి (శు.నీ. 2-401)
సేవకులను బాధించేవాడు తనకు హాని తెచ్చుకుంటాడు.
"పిశునః సర్వేషామవిశ్వాసం జనయతి".
చాడీలు చెప్పేవానిమీద ఎవరికీ విశ్వాసం ఉండదు.
పుణ్యవతః పురుషస్య న క్వచిదప్యస్తి దౌఃస్థ్యమ్.
పుణ్యవంతుడైన పురుషుడికి ఎక్కడా అసౌకర్యం ఉండదు.
పుణ్యైర్యశో లభ్యతే.
తాను చేసుకొన్న పుణ్యాన్నిబట్టే మానవునికి కీర్తి లభిస్తుంది.

పుమాన్ దుష్కీర్తి సంయుక్తో జీవన్నపి మృతోపమః
అపకీర్తి పొందినవాడు జీవించినా చచ్చినవారితోనే లెక్క.
పురుకామో హి మర్త్యః (ఋగ్వే. 1-179-5)
మానవుడు కోరికల బొమ్మ.
పురుద్రుహ్యా హి క్షితయో జనానామ్ (ఋగ్వే. 3-18-1)
మానవునికి ద్రోహం తలపెట్టేవాళ్లు మానవులే.
ప్రజ్ఞారసస్తృప్తికలో రసేభ్యః (సౌందర - 5- 24)
జ్ఞానరసమే అన్ని రసాలకన్నా తృప్తిని కలిగించే రసం.
ప్రణామాంతః సతాం కోపః
పెద్దల కోపం నమస్కారంతో శాంతిస్తుంది.
ప్రత్యక్షేతు కవౌలోకః సావజ్ఞః సుమహత్యపి.
సన్నిహితంగా ఉన్న కవి ఎంత గొప్పవాడైనా అతనిపై లోకం అనాదరమే చూపుతుంది.
ప్రత్యహం కిమపినియమేన ప్రయచ్ఛతస్తపస్యతో వా భవన్త్య వశ్యం మహీయాంసః పరేలోకాః
ప్రతిరోజూ ఏ కొంచెమో దానంచేసేవానికీ, ఏ కొంచెమో తపస్సు చేసేవానికీ ఉత్తమలోకాలు తప్పకుండా లభిస్తాయి.
ప్రదుష్ట భార్యాగార్హస్థ్యాద్భైక్షం వా మరణం వరమ్ (శు.నీ.సా.)
చెడ్డభార్యతో కాపురం చేయడం కన్నా బిచ్చమెత్తుకోవడం లేదా చావడం మేలు.
ప్రధ్వంసినీ క్రూరసమాహితా శ్రీః (మ.భార.5-4)
ఇతరులను బెదిరించి సంపాదించిన సంపద త్వరలోనే నశిస్తుంది.
ప్రణామావసానః కోపో గురూణామ్.
గురువుల (పెద్దల) కోపం నమస్కారంతో ఆఖరు.
ప్రసూతాంతం హి యౌవనమ్.
యౌవనం ప్రసవం వరకే.
"ప్రాణాదపి ప్రత్యయో రక్షితవ్యః"
ప్రాణాలకంటె కూడా ఎక్కువగా పరువు (విశ్వాసాన్ని) రక్షించుకోవాలి.
ప్రాణపరిత్యాగేనాపి రక్షణీయాః సుహృదసవః (కాదం)
ప్రాణాలు పోయినా సరే స్నేహితుని ప్రాణాలు రక్షించాలి.
ప్రాణవధే సంప్రాప్తే నాస్తి కశ్చిదసత్యవాదః
ప్రాణాలకు ముప్పు ఏర్పడినప్పుడు అసత్యం పలికినా తప్పు కాదు.

ప్రాణాయామః పరం బలమ్.
ప్రాణాయామం చక్కని బలకారి.
ప్రాణాంతికే వివాహే చ వక్తవ్యమనృతంభవేత్ (మ.భార.)
ప్రాణాపాయస్థితిలోనూ, వివాహ సందర్భంలోను అసత్యమాడవచ్చు.
ప్రాతా రత్నం ప్రాతరిత్వా దధాతి (ఋగ్వే.1-125-1)
ప్రొద్దున్నే లేచేవాళ్లు ఆరోగ్యం, సౌందర్యం, బుద్ధి మొదలైన రత్నాలను పొందుతారు.
ప్రాణాయామేన యుక్తైన సర్వరోగక్షయో భవేత్.
శాస్త్రయుక్తమైన విధితో చేసిన ప్రాణాయామంవల్ల సర్వరోగాలూ నశిస్తాయి.
ప్రాణ్యుపఘాతేన కామక్రీడాం న ప్రవర్తయేత్.
ప్రాణులకు హింసకలిగే ఆటలు (కోడిపందెం, గొఱ్ఱె పొట్టేళ్ళ పందెం, ఎద్దుల పందెం మొదలైనవి) ఆడించకూడదు.
ప్రాప్తకాలం తు నీతిజ్ఞ ఉత్తిష్ఠేత్ కృష్ణ సర్పవత్ (హితో.3)
నీతిజ్ఞుడు సమయం వచ్చినప్పుడు నల్లతాచువలె విజృంభించాలి.
ప్రాప్తేతు షోడశే వర్షే పుత్రం మిత్రవదా చరేత్.
పదహారు సంవత్సరాలు నిండిన కుమారునితో తండ్రి మిత్రునివలె వ్యవహరించాలి.
ప్రాయేణ శ్రీమతాం లోకే భోక్తుం శక్తిర్నవిద్యతే (మ.భార.5-5-51)
సాధారణంగా లోకంలో ధనం ఉన్నవాళ్ళకు కడుపునిండా భోజనం చేసే శక్తి ఉండదు.
ప్రాయేణ సామగ్ర్యవిధౌ గుణానాం పరాఙ్ముఖీ విశ్వసృజః ప్రవృత్తి.
సాధారణంగా అన్ని గుణాలనూ బ్రహ్మ ఏ ఒక్కరిలో కూర్చడు.
ప్రాయో గచ్ఛతి యత్ర భాగ్యరహితస్త త్రైవ యాంత్యాపదః
అదృష్టం లేనివాణ్ని సాధారణంగా ఆపదలు వెంటాడుతూ ఉంటాయి.
"ప్రియవచనావసానః కోపః వణిగ్జనానామ్".
వర్తకుల (వైశ్యుల) కోపం మంచిమాటలతో ఆఖరు.
ప్రియే శుభాని కర్మాణి ద్వేష్యేపాపాని చైవహి (మ.భార.5-7)
ఇష్టమైనవాని పనులు మంచివిగానూ, ఇష్టం కానివాని పనులు చెడ్డవిగానూ కనిపిస్తాయి.

ప్రియోఽపి భవతి ద్వేష్యః పరుషామీరయన్ గిరమ్ (మ.భార.)
కఠినంగా మాట్లాడితే ఎంత మిత్రుడైనా శత్రువౌతాడు.
బహుప్రజా నిరృతిమావివేశ (ఋగ్వే. 1-164-32)
ఎక్కువ సంతానం కలవారు ఎక్కువ కష్టాలను పొందుతారు.
బహుభ్యః శ్రోతవ్యమ్, బహుధా శ్రోతవ్యమ్.
చాలామంది నుండి వినాలి. చాలా రీతులుగా వినాలి.
బహుమిత్రకరః సుఖంవసతే (మ.భార. 3-313-67)
చాలామంది మిత్రులు ఉన్నవాడు సుఖంగా ఉంటాడు.
బహూనేకో న విగృహ్ణీయాత్.
ఒక్కడు చాలామందితో విరోధం పెట్టుకొనకూడదు.
బాల వృద్ధేభ్యః అన్నమదత్వా న భుంజీత.
పిల్లలకూ, వృద్ధులకు పెట్టనిదే భుజించగూడదు.
బాలాదపి సుభాషితమ్ (మ.స్మృ 2-238)
బాలుడైనా మంచిమాట పలికితే గ్రహించాలి.
బాలానాం రోదనం బలమ్".
చిన్నపిల్లలకు కార్యార్థం ఏడుపే బలం.
బలీయానబలం గ్రసతే ఇతి మాత్స్యన్యాయః ఇతి దణ్డా సముద్దేశః.
పెద్దచేప చిన్న చేపను మింగినట్లు బలవంతుడు దుర్బలుణ్ణి మ్రింగివేయడం "మాత్స్యన్యాయం".
బ్రాహ్మే ముహూర్తే ఉత్థాయ ఇతి కర్తవ్యతాయాం సమాధిముపేయాత్.
బ్రాహ్మముహూర్తంలో (సూర్యోదయానికి ముందు రెండు ఘడియల కాలం- 48 నిమిషాల కాలం - (బ్రహ్మముహూర్తం) నిద్రనుండి లేచి, చేయవలసిన పనులను గూర్చి ఏకాగ్రచిత్తంతో ఆలోచించాలి.
బిభృయాద్బంధుమధనం మిత్రం త్రాయేత దుర్గతమ్.
ధనహీనుడైన బంధువును ఆదుకోవాలి. ఆపదలో చిక్కుకున్న మిత్రుణ్ని రక్షించాలి.
భీ తేష్వభయ ప్రదానాత్ పరం న దానమస్తి.
భయపడినవాళ్ళకు అభయం ఇవ్వడాన్ని మించిన దానం లేదు.
బుద్ధిః కర్మానుసారిణీ.
బుద్ధి కర్మానుసారంగా ప్రవర్తిస్తుంది.

బుభుక్షితం న ప్రతిభాతి కించిత్.
ఆకలితో కడుపు మాడుతున్నవానికి ఏమీ తోచదు.
భక్ష్యమాణో నిరాదాయః సుమేరుపి హీయతే.
ఆదాయమేమీ లేకుండా తింటూ కూర్చుంటే మేరు పర్వతం కూడా తరిగిపోతుంది.
భద్రమభద్రం వాకృతమాత్మని ప్రకల్ప్యతే.
మంచిచేసినా, చెడుచేసినా అది మనస్సుకు తెలుస్తూనే ఉంటుంది.
భస్మనిహుతమివాపాత్రేష్వర్థవ్యయః
అపాత్రుల (అయోగ్యుల) కోసం ధనం వ్యయం చేయడం బూడిదలో హోమం చేయడం వంటిది.
భాషాసు రమ్యాగైర్వాణీ.
భాషలన్నింటిలో సంస్కృతభాష అందమైనది.
భుక్త్వా రాజవదాసీత గత్వా శతపదం శనైః
భోజనం చేసిన తరువాత మెల్లగా నూరడుగులు నడిచి రాజులా సుఖంగా కూర్చోవాలి.
భుక్త్వా వ్యాయామవ్యవాయౌ సద్యోవ్యాపత్తికారణమ్.
భోజనంచేసిన వెంటనే వ్యాయామం చేసినా, మైథునం చేసినా అపాయానికి కారణం అవుతాయి.
భూమావపి సుఖం శేతే తుష్టోనాన్య స్త్రీవిష్టపే.
తృప్తి ఉన్నవాడు భూలోకంలోనైనా సుఖంగానే ఉంటాడు. తృప్తిలేనివాడు స్వర్గంలోనైనా సుఖంగా ఉండలేడు.
భూషణానాం భూషణం సవినయావిద్యా (చా.సూ.368)
వినయంతో కూడిన విద్య అలంకారాలకు కూడా అలంకారం.
మదప్రమాదజే దోషే గురుషు నివేదనమ్, అనుశయః ప్రాయశ్చిత్తం ప్రతీకారః
గర్వంచేతగాని, ఏమరిపాటుచేతగాని ఏదైనా చెడ్డపని చేసినప్పుడు పెద్దవాళ్ళకు చెప్పడం; పశ్చాత్తాపం, ప్రాయశ్చిత్తం చేసుకోవడం మంచిది.
మాదాయంతే నఖలు సుహృదాయభ్యు పేతార్థకృత్యాః (మే.సం.1-42)
ఉత్తములు తామంగీకరించిన మిత్రకార్యాన్ని నెరవేర్చటంలో ఆలస్యం చేయరు.
మతిరేవ బలాద్గరీయసీ.
శరీరబలంకన్నా బుద్ధిబలమే గొప్పది.

మత్స్యాంభసా తు సేకేన వృద్ధిర్భవతి శాఖినామ్ (శు.నీ.సా.)
చేపలను కడిగిన నీటితో చెట్లను తడిపితే చెట్లు బాగా పెరుగుతాయి.
మధురాం త్వీరయన్వాచమపి శత్రుః ప్రియోభవేత్ (మ.భార)
తీయగా మాట్లాడితే శత్రువు కూడా మిత్రుడౌతాడు.
మధ్వపి నానవదంశం స్వదతే.
నంజుడు లేనిదే మధువైనా రుచించదు.
మనస్వీ కార్యార్థీ న గణయతి దుఃఖం నచ సుఖమ్.
కార్యార్థియైన ధీరుడు సుఖదుఃఖాలను లెక్కించడు.
మన్త్రి పురోహిత సేనాపతీనాం యో యుక్తముక్తం కరోతి స ఆహార్యబుద్ధి ః
మంత్రి, పురోహితుడు, సేనాపతి చెప్పిన యుక్తమైన సలహాలు పాటించే రాజు బుద్ధికి తిరుగు ఉండదు.
మహనీయా మహానుభావా భవంతి.
మహానుభావులు సర్వదా పూజనీయులు.
మహీయాంసః ప్రకృత్యా మితభాషిణః (శివ.2-13)
మహాత్ములు సహజంగా మితభాషులు.
మా కురు ధనజనయౌవనగర్వం హరతి నిమేషాత్కాలః సర్వమ్
ధనబలం, జనబలం, యౌవనబలం వీటితో గర్వించకు.కాలం వీటిని నిమిషంలో హరించివేస్తుంది.
మాతాపితరౌ రాజపుత్రాణాం పరమం దైవమ్, యత్ప్రసాదా దాత్మలాభో రాజ్యలాభశ్చ.
ఏ తలిదండ్రులవల్ల తమకు శరీరం లభించిందో, రాజ్యం లేదా ఆస్తి లభించిందో అలాంటి తలిదండ్రులే వారి సంతానానికి గొప్ప దేవతలు.
మాతా మిత్రం పితాచేతి స్వభావాత్త్రితయం హితమ్.
తల్లి, స్నేహితుడు, తండ్రి - ఈ ముగ్గురు సహజంగానే హితం కోరేవారు (ఇతరులు ప్రయోజనంతో హితం కోరుతారు).
మాతాపితృభ్యాం మనసాప్యవమన్యమానేష్వభిముఖాః అపిశ్రియః విముఖీభవన్తి.
తలిదండ్రులు మనస్సులో చెడ్డగా తలిచినా వారి కొడుకులకు, కూతుళ్ళకు-ఎదురుగా వచ్చే ఐశ్వర్యాలు కూడా వెనక్కు వెళ్ళిపోతాయి.
'మాతృదేవో భవ.
తల్లిని దేవతామూర్తిగా భావించు.

మాయాచారో మాయయా వర్తితవ్యః
మాయగానితో మాయతోనే వ్యవహరించాలి.
మార్గారబ్ధాః సర్వయత్నాః ఫలంతి.
సరియైన మార్గంలో ప్రారంభించిన ప్రయత్నాలన్నీ ఫలిస్తాయి.
మాలాకార ఇవ గ్రాహ్యోభాగో నాంగారకారవత్.
తోటమాలి మొగ్గలను తెంపినట్లు రాజు ప్రజలనుండి పన్నులను మృదువుగా గ్రహించాలి కాని బొగ్గులకోసం చెట్లను కాల్చేవానివలె ప్రవర్తించకూడదు.
మిథునయోర్మ్రియతే యత్తత్ఖలు జీవతి ఇతరస్మృతం భవతి.
గాఢానురక్తులైన భార్యాభర్తల్లో ఎవరు మరణిస్తారో వారు జీవించినట్లు. జీవించి ఉన్నవారే మరణించినట్లు.
ముఖమస్తీతి న వక్తవ్యమ్.
నోరున్నది కదా అని వృథాగా మాట్లాడగూడదు.
మైత్ర్యర్థే యాచితం దద్యాదకుసీదం ధనం సదా. (శు.నీ.సా.)
స్నేహితుడు సహాయంగా అప్పు అడిగితే వడ్డీ లేకుండా అతనికి ధనం ఇవ్వాలి.
మౌనం పండిత లక్షణమ్.
ఊరకుండడమే పండితుని లక్షణం.
మౌనమర్ధాంగీకారః
మౌనంగా ఉంటే సగం అంగీకరించినట్లే.
యః ఉత్పన్నః పునీతే వంశం పుత్రః
పుట్టి కులాన్ని పవిత్రం చేసేవాడు పుత్రుడు.
యః కారయతి స కరోత్యేవ.
కార్యాన్ని చేయించగలిగినవాడు స్వయంగా చేయగలడు కూడా.
యత్ర నార్యః ప్రపూజ్యంతే తత్ర తిష్ఠంతి దేవతా (మ.స్మ.3-56)
స్త్రీలు గౌరవింపబడే చోట దేవతలు ప్రసన్నులై ఉంటారు.
యథానియమం స్వాపాద్భుక్తాన్నపాకో భవతి, ప్రసీదన్తి చేన్ద్రియాగి.
నియమానుసారం నిద్రపోతే తిన్న అన్నం అరుగుతుంది, ఇంద్రియాలు ప్రసన్నాలౌతాయి (అలసట పోయి చురుగ్గా పని చేస్తాయి.)
యథా రాజు తథా ప్రజాః
రాజును బట్టి ప్రజలు.

యథార్థవాదీ లోకవిరోధీ.
నిజం చెప్పేవాడు లోకానికి శత్రువు.
యదధ్యాసితమర్హద్భిస్తద్ధి తీర్థం ప్రచక్షతే.
మహానుభావులు నివాసమున్న చోటునే తీర్థమని అంటారు.
యదేవ రోచతే యస్య భవేత్తత్తస్య సుందరమ్.
ప్రతివాడు తనకు ఇష్టమైన వస్తువునే అందమైనదిగా భావిస్తాడు.
యదేవోపనతం దుఃఖాత్సుఖం తద్రసవత్తరమ్.
కష్టపడడంవల్ల వచ్చిన సుఖమే ఆనందాన్ని కలిగిస్తుంది.
యవస్య కరుణా నాస్తి తస్మాజ్జాగృత జాగృత?
యమధర్మరాజుకు దయ ఉండదు. కనుక ఎప్పుడూ జాగ్రత్తగా ఉండండి.
యమను జీవేత్తం నాపవదేత్ (చా.నీ.)
ఎవని ఉప్పు తిన్నామో వాణ్ణి గురించి చెడుగా మాట్లాడరాదు.
యవసోదకే వాహనా నామదత్వా ఆత్మనః క్షుత్తృష్ణాపనోదనం నకుర్వాత్.
గుఱ్ఱాలు మొదలగు పశువులకు గడ్డి, నీరు ఇవ్వకుండా యజమాని తన ఆకలిదప్పులను తీర్చుకోగూడదు.
యశః పుణ్యం చ దానేన.
దానం వల్ల యశస్సూ, పుణ్యమూ లభిస్తాయి.
యశోవధః ప్రాణవధాద్గరీయాన్.
కీర్తివధ ప్రాణవధ కంటె గొప్పది.
యస్యహస్తే ద్రవ్యం స జయతి.
చేతిలో ద్రవ్యం ఉన్నవాడే జయిస్తాడు.
యస్వేచ్ఛేదుత్తమాం మైత్రీం కుర్యాన్నార్థభిలాషకమ్ (శు.నీ.సా.)
ఎవరితో మంచి స్నేహం కోరుతామో వారితో డబ్బుకు సంబంధించిన వ్యవహారాలు పెట్టుకోవద్దు.
"యుక్తముక్తం వచో బాలాదపి గృహ్ణీయాత్".
యుక్తంగా పలికిన వచనాన్ని బాలుడినుండైనా గ్రహించాలి.
యుక్తియుక్తం వచో గ్రాహ్యం బాలాదపి శుకాదపి.
యుక్తియుక్తంగా ఉంటే చిలుకపలుకైనా, చిరంజీవి పలుకైనా గ్రహించాల్సిందే.

యుక్తితః ప్రవర్తయన్ వార్తాం సర్వమపి జీవలోకమభినన్దయతిః లభతే చ స్వయం సర్వానపి కామాన్.
(వార్త అనగా వ్యవసాయం, వర్తకం). వార్తను యుక్తిపూర్వకంగా నడిపించిన వాడు సమస్త మానవుల్నీ సంతోషపెడతాడు. తానుకూడా అన్ని కామాలూ (కోరికలు)పొందగలుగుతాడు.
యేన వినా న జీవ్యతేఽనునీయతే సకృతాపరాధోఽపి.
ఎవరులేకుండా జీవించడం సాధ్యంకాదో వారు అపరాధాలు చేసినప్పటికీ వాటిని పట్టించుకోము.
యేన కేవాప్యుపకారేణ తిర్యఞ్చోఽపి ప్రత్యుపకారిణ;
అవ్యభిచారిణ; భవన్తిః నపునః ప్రాయేణ మనుష్యాః
ఏమాత్రం చిన్న ఉపకారం చేసినా (ఆవులు, ఎద్దులు, కుక్కలు, పిల్లులు మొదలైనవి.) తిర్యగ్జంతువులు కూడా ప్రత్యుపకారం చేస్తాయి. ప్రతికూలంగా ఉండవు. సాధారణంగా మనుష్యులు మాత్రం ఇలా ఉండరు.
యోనో దాతా సనః పితా (ఋగ్వే 8-52-5)
దానం చేసేవాడే మనకు తండ్రి.
యో యస్మిన్ దేవే శ్రద్ధావాన్ స తం దేవం ప్రతిష్ఠాపయేత్.
ఎవనికి ఏ దేవునిమీద భక్తి ఉంటే అతడు ఆ దేవుణ్ణి ప్రతిష్ఠ చేయించాలి.
యో విద్యావినీతమతి; స బుద్ధిమాన్.
విద్యచేత బుద్ధికి తగు శిక్షణ ఇచ్చినవాడు బుద్ధిమంతుడు.
యోయత్ర కర్మణి కుశలస్తంతత్ర నియోజయేత్.
ఎవనికి ఏ పనిలో నేర్పు ఉంటుందో వానిని ఆ పనిలో నియమించాలి.
రయిం జాగృవాంసో అమగ్మన్ (ఋగ్వే 6-1-3)
ఎప్పుడూ జాగరూకులుగా ఉండేవారే ఐశ్వర్యాన్ని పొందుతారు.
రిక్తః సర్వోభవతి హిలఘుః పూర్ణతా గౌరవాయ (మే.సం.1-20)
ఏమీలేనివాణ్ని చులకనగా చూస్తారు. అన్నీ ఉన్నవాణ్ని గౌరవంగా చూస్తారు.
రూపాభిమానం త్యజ కాలలేహ్యమ్.
అందం శాశ్వతం కాదు. అందువల్ల దానిమీద అహంకారాన్ని వదులుకో.
రూపార్థకుల విద్యాదిహీనం నోపహసేన్నరమ్.
రూపం, ధనం, కులం, విద్య మొదలైనవి లేని వ్యక్తులను పరిహసించరాదు.

రూపేణ స్త్రియః కథ్యంతే పరాక్రమేణ తు పురుషాః
స్త్రీల రూపాన్నీ, పురుషుల పరాక్రమాన్ని వర్ణించాలి.
లంఘనం పరమౌషధమ్.
ఒకోసారి ఉపవాసం మంచి మందులా పనిచేస్తుంది.
లఞ్చోహి సర్వపాతకానామాగమనద్వారమ్..
లంచం అన్ని పాపాలు వచ్చి చేరే ద్వారం.
లభ్యతే గుణైర్విభవో విభవేన గుణా న లభ్యంతే.
గుణాలతో వైభవాన్ని పొందవచ్చును కాని వైభవంతో గుణాలను పొందలేము.
లలాటలిఖితా రేఖా పరిమార్ష్టుం న శక్యతే.
తలరాతను తుడిచివేయడం ఎవరికీ సాధ్యంకాదు.
లోకపీడాకరం కర్మ న కర్తవ్యం విచక్షణై (శు.నీ.)
సమాజానికి బాధ కలిగించే పనులను బుద్ధిమంతులు చేయగూడదు.
లోకవ్యవహారజ్ఞోహి సర్వజ్ఞః అన్యస్తు ప్రాజ్ఞోఽ ప్యవజ్ఞాయత ఏవ.
లోకవ్యవహారం తెలసినవాడే సర్వజ్ఞుడు. అలా కానివాడు ఎంత బుద్ధిమంతుడైనా అవమానించబడతాడు.
లోకో భిన్నరుచిః
లోకంలో ఒక్కొక్కరిది ఒక్కొక్క రుచి.
వఞ్చకేషు న పరిజనో, న ధనం, నాపి చిరమాయుః
మోసగాళ్ళ దగ్గర ఎవరూ పరిజనం ఉండరు; ధనం ఉండదు; వాళ్ళు చిరకాలం జీవించరు కూడా.
వయోరూపవిభూతీనా మేకైకం మదకారణమ్.
వయస్సు, సౌందర్యం, ఐశ్వర్యం - ఈ మూడింటిలో ఒక్కొక్కటే మానవునికి మదాన్ని కలిగిస్తుంది.
వరం స్వామినో దుఃఖం న పునరకార్యోపదేశేన తద్వినాశః
కూడని పనిని ఉపదేశించి రాజుకు వినాశం కలిగించడం కంటె మంచిని ఉపదేశించి అతని మనస్సుకు తాత్కాలికంగా కష్టం కలిగించడం మేలు.
వర్తమానేన కాలేన వర్తయంతి విచక్షణాః
బుద్ధిమంతులు కాలాన్ని బట్టి ప్రవర్తిస్తారు.
వసంతి హి ప్రేమ్ణి గుణా న వస్తుని (కిరా.8-37)
వ్యక్తులు చూపే ప్రేమ గొప్పది కాని వారిచ్చే వస్తువులు కావు.

వ్యాధిగ్రస్తస్య ధైర్యాధృతే న పరమౌషధమస్తి.
వ్యాధిగ్రస్తునికి ధైర్యాన్ని మించిన మందు లేదు.
"వి వదన్తా ఖలమైత్రీ".
దుర్మార్గులతో స్నేహం ఆపదతో ముగుస్తుంది.
విద్యాతురాణాం న సుఖం న నిద్రా.
విద్యయందు ఆసక్తి గలవారు సుఖాలను, నిద్రను లెక్కచేయరు.
విద్వద్భి; శోభతే దేశ స్తైర్విహీనస్త్వ మంగళః
విద్వాంసులున్న దేశం శోభిస్తుంది. వాళ్లులేని దేశం మంగళకరం కాదు.
వినాశకాలే విపరీతబుద్ధిః
వినాశకాలం ఆసన్నమైనప్పుడు విపరీతబుద్ధులు పుడుతాయి.
విభూషణం శీలసమం న చాన్యత్.
శీలంతో సమానమైన ఆభరణం లేదు.
"విరుద్ధకామవృత్తిః సమృద్ధోఽపిన చరం నన్దతి".
విపరీతమైన కామవృత్తి కలవాడు ఎంత ఐశ్వర్యం ఉన్నా చాలా కాలం ఆనందించలేడు.
"విశ్వసైః సహ వ్యవహారః వణిజాం నిధిః
తమయందు పూర్తి విశ్వాసం ఏర్పడ్డ వాళ్ళతో వ్యవహరించడం వర్తకులకు నిధి వంటిది. వాళ్ళు వారిని విశ్వసించినవాళ్ళనే మోసంచేసి బాగా ధనం సంపాదిస్తారని భావం.
వ్రతవిద్యావయోధికేషు నీచైరాచరణం వినయః
వ్రతం (తపస్సు) చేత, విద్యచేత, వయస్సుచేత అధికులైన వాళ్ళ విషయంలో అణిగి మణిగి ప్రవర్తించడం వినయం.
వృత్తతస్తు హతోహతః
సచ్ఛీలం లేనివాడు మరణించినవానితో సమానం.
వృత్తం హి మహితం సతామ్.
సజ్జనులకు నడివడికయే గొప్పది.
"వేధా అదృప్త; (ఋగ్వే.1-69-2)
బుద్ధిమంతునికి అహంకారం ఉండదు.

శతం దద్యాన్న వివదేత్.
నూరిచ్చైనా సరే వివాదం మానుకోవాలి.
శతం విహాయ భోక్తవ్యమ్.
వంద పనులున్నా వదిలి ముందు భోజనం చేయాలి.
శత్రుణాపి సూక్తముక్తం న దూషణీయమ్.
శత్రువు పలికినదైనా మంచి మాటను దూషించకూడదు.
శత్రోరపి గుణా వాచ్యాః
శత్రువులోనైనా సరే మంచిగుణాలు ఉంటే ప్రశంసించాలి.
శత్రోరాగతం సాధు పరీక్ష్య కల్యాణ బుద్ధి మను గృహ్ణీయాత్.
శత్రువునుంచి వచ్చినవానిని బాగా పరీక్షించి, అతడు సద్బుద్ధి కలవాడైతే అనుగ్రహించాలి.
శనైః శనైశ్చ భోక్తవ్యం స్వయం విత్తముపస్థితమ్.
బుద్ధిమంతుడు తాను సంపాదించిన ధనాన్ని కొద్దికొద్దిగా అనుభవించాలి.
శిఖీవ కేకాం మధురాం వాచం బ్రూతే జనప్రియః
నెమలిలాగా మధురమైన స్వరంతో మాట్లాడేవాడు జనులకు ప్రీతి పాత్రుడౌతాడు.
శ్రీమతో హ్యరణ్యాన్యపి రాజధానీ.
ఐశ్వర్యవంతునికి మహారణ్యం కూడా రాజధానియే.
శుభకృన్న హి సీదతి.
మంచిపనులు చేసేవాడు కష్టాల్లో ఎప్పుడూ చిక్కుకోడు.
శుష్కశ్యామ వక్త్రతా, వాక్‌స్తమ్భ : వాగ్భేదః స్వేదః విజృమ్భణమ్, అతి మాత్రవేపథుః ప్రస్ఖలనమ్, బాహ్యావిప్రేక్షణమ్, ఆస్యప్రేక్షణమ్, ఆవేగ : స్వకర్మణి స్వభాను చానవస్థానమ్ - ఇతి దుష్కృతం కీతవత; కరిష్యతో వా లిఙ్గాని.
ముఖం ఎండిపోయి నల్లబడడం, మాట రాకపోవడం, మాటలు తడబడడం, చెమట, ఆవులింతలు, మిక్కిలి వణకు, తొట్రుబాటు, బైటకు చూస్తూ ఉండడం, ముఖంకేసి చూడడం, కంగారు, తన పనిలో తాను నిలచినచోట స్థిరంగా నిలబడకపోవడం - ఇవి చెడ్డపని చేసినవానికీ, చేయనున్నవానికీ చిహ్నాలు.
శ్వః కార్యమద్య కుర్వీత.
రేపటి పనిని ఈ రోజే చేయాలి.

శ్రమస్వేదాలస్యవిగమః స్నానస్యఫలమ్.
అలసట, చెమట, బద్ధకం - ఇవి తొలగిపోవడమే స్నానానికి ఫలం.
షట్కర్ణాత్ భాద్యతే మంత్రః (చా.సూ.34)
ముగ్గురికి తెలిస్తే రహస్యం దాగదు.
స కిం బన్ధుః యః వ్యసనేషు నోపతిష్ఠతే.
కష్టసమయాలలో ఆదుకోని బంధువు ఏం బంధువు?
సఖల్వర్థీ పరిపన్థీ, యః పరస్య దౌః స్థిత్యం జానన్నపి తస్మిన్న ఖిలషత్యర్థమ్.
ఎదటివాడు కష్టపరిస్థితులలో ఉన్నాడని తెలిసికూడా అతనినుంచి ఏదో పొందాలని కోరేవాడు నిజంగా శత్రువే.
స ఖలుకిం కోఽపీహాభూదస్తి భవిష్యతి వా యస్య కార్యారమ్భేషు ప్రత్యూహా న భవన్తి?
పనులు తలబెట్టిన తరువాత ఏవో విఘ్నాలు రానివాడు ఎవడైనా ఈ లోకంలో పూర్వం ఉండేవాడా, ఇప్పుడున్నాడా, మున్ముందు లేకుండా ఉంటాడా?
సఖలుచూసి మహాన్ కులీనశ్చ యస్యాస్తి ధనమన్యూనమ్.
అధికంగా ధనం ఉన్నవాడే గొప్పవాడు, సత్కులంలో పుట్టినవాడూను.
సఖలు మహాన్ యః ఖల్వార్తోఽపి న దుర్వచనం బ్రూతే.
కష్టాలలో ఉన్నా చెడ్డమాట పలకని వాడే మహాత్ముడు.
సతస్య ధనం, ధర్మః, శరీరంవాయస్యాస్తి స్త్రీష్వత్యాసక్తిః
కాంతలపై అధికమోహం కలవానికి ధనమూ లేదు, ధర్మమూ లేదు. శరీరంకూడా దక్కదు.
సంతతం తోషయేద్దారాన్ నా ప్రియం క్వచిదా చరేత్.
భార్యను ఎప్పుడూ సంతోషపెట్టాలి. ఆమెకు ఎప్పుడూ అప్రియం కలిగించరాదు.
సతతం సేవ్యమానేద్వే ఏవ వస్తునీ సుఖాయ, సరసః సత్సు సంలాపః తామ్బూలభక్షణం చ.
సత్పురుషులతో సరస సల్లాపాలు, తాంబూల భక్షణం - ఎల్లప్పుడూ సేవిస్తే ఈ రెండు వస్తువులే సుఖం ఇస్తాయి.
స నీరోగః యః స్వయం ధర్మాయ సమీహతే.
ఎవడైతే స్వయంగా ధర్మాన్ని కోరుతాడో అతడే ఆరోగ్యవంతుడు.

స సుఖీయస్యైక ఏవ దార పరిగ్రహః

ఒకే భార్యను వివాహం చేసుకున్నవాడే సుఖవంతుడు.

సంపదీ విపద్యపి మేద్యతి స్నిహ్యతీతి మిత్రమ్.

మంఛిసమయంలో వలె ఆపత్సమయంలో కూడా స్నేహంచూపేవాడే మిత్రుడు.

సంపత్ సంపద మ ను బధ్నాతి, విపచ్చ విపదమ్.

సంపద వెనకనే సంపద వస్తుంది, ఆపత్తు వెనకనే ఆపద వస్తుంది.

సబ్రహ్మచారిణి బాన్ధవ ఇవ స్నిహ్యేత్.

సహాధ్యాయి విషయంలో బంధుప్రేమతో ఉండాలి.

సంభావితస్య చాకీర్తిర్మరణాదదిరిచ్యతే (మ.భా. భీష్మ.)

నలుగురిలో మంచి గౌరవం ఉన్నవానికి అప్రతిష్ఠకన్నా మరణమే మేలు.

సమన్త్రీ శత్రుః యః నృపేచ్ఛయా అకార్యమపి కార్య రూపతయా అనుశాస్తి.

రాజుకు ఇష్టం కదా అని చేయకూడని పని కూడా చేయదగినదన్నట్లు సలహా ఇచ్చే మంత్రి శత్రువు.

స మహానుభావః యస్యన దురపవాదోపహతం జన్మ.

ఎవని జన్మ చెడ్డ అపవాదులచేత మలినం కాలేదో అతడే మహానుభావుడు.

సంరక్షయేత్ కృపణవత్ కాలే దద్యాద్విరక్తవత్ (శు.నీ.సా.)

ధనాన్ని రక్షించేటప్పుడు పిసినిగొట్టులాగా ప్రవర్తించాలి. అవసరమైన సమయంలో విరక్తునిలాగా దానం చేయాలి.

సంవాదిన్యో మేధావినాం బుద్ధయః

ప్రతిభావంతుల ఆలోచనల్లో పోలికలుంటాయి.

సంవిభజ్యాతిధిష్వాశ్రితేషు చ స్వయమాహరేత్.

అతిథులకు, ఆశ్రితులకూ ముందు ఆహారం ఇచ్చి, తరువాత తాను తీసుకోవాలి.

సంశయాత్మా వినశ్యతి (భ.గీ.)

ఎప్పుడూఅనుమానపడేవాడు చెడిపోతాడు. అనుమానం పెనుభూతంలాంటిది.

సింహస్యేవ కేవలం పౌరుషావలమ్బినః న చిరం కుశలమ్.

సింహం వలె కేవలం పౌరుషం మీదనే ఆధారపడ్డవాడు, ఎక్కువగా పౌరుషం చూపించేవాడు, చాలాకాలం సుఖంగా వుండలేడు.

సదనం తులసీహీనం శ్మశానాదతిరిచ్యతే.

తులసిచెట్టు లేని ఇల్లు శ్మశానం కంటే హీనం.

సర్వత్ర సంశయానేషు నాస్తి కార్యసిద్ధిః

ప్రతీదానికీ సంశయించేవాళ్ళకు కార్యసిద్ధి ఉండదు (పనులు జరగవు).

సర్వత్రావిశ్వస్తే నాస్తి కాచిత్ క్రియా.

ఎవరినీ నమ్మనివాడు ఏ పనీ చేయజాలడు.

సర్పో దశతి కాలేన దుర్జనస్తు పదేపదే.

సర్పం ఎప్పుడో ఒకప్పుడు కాటేస్తుంది. కాని దుర్జనుడు మాటిమాటికీ కాటేస్తుంటాడు.

సర్వధనేషు విద్యైవ ధనం ప్రధానం, అనపహార్యత్వాత్, సహానుయాయిత్వాచ్చ.

అన్ని ధనాలలోకి విద్యయే ప్రధానమైన ధనం, ఎందుచేతననగా, దానిని ఎవరూ హరించలేరు; ఎక్కడికి వెళ్ళినా (పరలోకానికి వెళ్ళినా) కూడా వస్తుంది.

సర్వం పరవశం దుఃఖం సర్వమాత్మవశం సుఖమ్ (మ.స్మృ.)

దుఃఖమంతా ఇతరుల ఆధీనంలోనూ, సుఖమంతా తన ఆధీనంలోనూ ఉంటుంది.

సర్వరసమప్యన్న మలవణం గోమయాయతే.

అన్ని రసాలూ ఉన్నా లవణం లేని అన్నం ఆవుపేడ వంటిది.

సర్వః సర్వం న జానాతి సర్వజ్ఞో నాస్తి కుత్రచిత్.

ప్రతివాడికీ అన్ని విషయాలు తెలియవు. అన్ని విషయాలూ తెలిసినవాడు ఎక్కడా ఉండడు.

సర్వస్వాప్యాసన్న వినాశస్యభవతి మతిః ప్రాయేణ విపర్యస్తా.

వినాశం దాపురించిన ప్రతివానిబుద్ధి సాధరణంగా విపరీతంగా ఉంటుంది.

సర్వసత్త్వేషు హి సమతా సర్వాచారాణాం పరమమాచరమ్".

సకల ప్రాణులను సమంగా చూడడం అనేది అన్ని ఆచారాలలోకి ఉత్తమమైన ఆచారం.

సకృదుత్థితా అపప్రసిద్ధిః దేవైరపి న నివారయితుంశక్యతే.

ఒక్క మాటు అపకీర్తి వచ్చిందా, దానిని దేవతలు కూడా పోగొట్టలేరు.

సర్వజ్ఞ స్యాప్యేకాకినో నిర్ణయాభిగమో దోషాయ.

సర్వజ్ఞుడైనా ఒంటరిగా నిర్ణయం తీసుకోవడం తప్పు.

సర్వధా సుకరం మిత్రం దుష్కరం ప్రతిపాలనమ్.

మిత్రులను సంపాదించుకోవడం సులభమే కాని రక్షించుకోవడం కష్టం.

సర్వాః స్త్రీయః క్షీరోదవేలా ఇవ ప్రాయేణ విషామృతస్థానమ్.
సాధారణంగా అందరు స్త్రీలూ కూడా క్షీరసముద్రంవలె విషానికీ, అమృతానికి కూడా స్థానం అయినవాళ్ళు.
స సర్వదైవ దుఃఖితః యో మూలధన మసంవర్థయన్ అనుభవతి.
మూలధనాన్ని పెంచకుండా అనుభవిస్తూ ఉండేవాడు ఎల్లప్పుడూ దుఃఖవంతుడే అవుతాడు.
సారతః సర్వోऽ పి సర్వాస్వప్యవస్థాసు నీతి పథమ్,
ఆత్మపథం చన విస్మరేత్; తదధ్వనీనశ్చ భవేత్.
ఎవ్వడూ ఎట్టి పరిస్థితిలోనూ కూడా నీతిమార్గసారాన్నీ, తాను అనుసరించ వలసిన మార్గాన్నీ మరవకూడదు. ఆ మార్గంలోనే సంచరించాలి.
సాహిత్య సంగీతకళా విహీనః సాక్షాత్పశుః పుచ్ఛవిషాణ హీనః
సాహిత్య, సంగీత కళలు తెలియనివాడు తోక, కొమ్ములులేని పశువే.
సుకృతీ గతాయిః
పుణ్యాత్ములు కొద్దికాలమే జీవిస్తారు.
సుఖనిద్రాపన్నే హి మనసి ప్రతిఫలన్తి సర్వాబుద్ధయో యథార్థాః
సుఖనిద్రపొందిన మనస్సులో అన్ని ఆలోచనలూ యథార్థాలుగా ప్రతిఫలిస్తాయి. అనగా ఆలోచనాశక్తి బాగుంటుంది.
సుఖార్థీ వా త్యజేద్విద్యాం విద్యార్థీ వా త్యజేత్సుఖమ్.
సుఖం కావాలనుకుంటే విద్యను వదలుకోవాలి.
విద్య కావాలనుకుంటే సుఖాన్ని వదులుకోవాలి.
"సుక్షేత్రేషూప్తం బీజమివ కార్యపురుషేషు దత్తం ధనం శతశః ఫలతి".
మంచి చేలల్లో నాటిన విత్తనం వలె కార్యపురుషులకి ఇచ్చిన ధనం వందరెట్లు ఫలిస్తుంది.
సుప్రజ్ఞమపి చేచ్చూరమృద్ధి ర్మోహయేత్ నరమ్.
ఐశ్వర్యం - ఎంత బుద్ధిమంతుడైన ధీరుణ్నైనా మోహంలో పడవేస్తుంది.
స్త్రీవిత్త మధమాధమమ్.
స్త్రీమూలంగా వచ్చే ధనం మరీ తుచ్ఛమైనది.
స్త్రీ సంగతిః, వివాదః, అభీక్ష్ణయాచనమ్, అప్రదానమ్, అర్థసంబన్ధీ: పరోక్షే దోషగ్రహణమ్, పురోభాగిత్వా, పైశున్యాకర్ణనంచ - ఇతి మైత్రీభేదకారణాని.
మిత్రుని భార్యతో సంబంధం, తగవు పెట్టుకొనడం, ఎక్కువగా దానికి, దీనికి సహాయం అడగడం, తాను మాత్రం ఏమీ ఇవ్వక పోవడం, ధనసంబంధం, పరోక్షంలో తప్పులు ఎన్నడం, దోషాలు మాత్రమే గ్రహించడం, చెప్పుడు మాటలు వినడం - ఇవి మైత్రి చెడిపోవడానికి కారణాలు.
స్త్రీణాం వశోపాయః దేవానామపి దుర్లభః
స్త్రీలను వశంచేసుకొనే ఉపాయం దేవతలకు కూడా లభించదు.
స్నేహో హి వరమఘటితో న వరం సంజాత విఘటిత స్నేహః
స్నేహం ఏర్పడకపోయినా సరేకాని, ఏర్పడి వికటించడం మేలు కాదు.
స్వజాతివైరి చత్వారి శ్వాసస్సింహగజద్విజాః
కుక్కలు, సింహాలు, ఏనుగులు, బ్రాహ్మణులు - స్వజాతికి చెందిన వారితో శత్రుభావం వహిస్తారు.
స్వజనస్య హి దుఃఖమగ్రతో విద్యుతద్వారమి వోపజాయతే.
ఆప్తులైనవారి ఎదుట దుఃఖం ఒక్కసారిగా ద్వారాలు తెరచుకొని ప్రవహిస్తుంది.
స్వయమేవ కృషిం వ్రజేత్" (విదురనీతి)
వ్యవసాయానికి తానే పోవాలి. (వ్యవసాయాన్ని ఇతరులకు అప్పగించరాదు)
స్వస్యాసంపత్తౌ న చిన్తా కామితమర్థం దుగ్ధే, కిం తూత్సాహః
తనకు ఐశ్వర్యం లేదనే చింత కోరిన ఫలాన్ని ఇవ్వదు. ఐశ్వర్యం పొందాలనే ఉత్సాహం దానికి తగ్గ శ్రమ మాత్రమే కోరిన ఫలాన్ని ఇస్తుంది.
స్వవ్యసనతర్పణాయ ధూర్తైః దురీహితవృత్తయః క్రియన్తే శ్రీయన్తః
తమ దుర్వ్యసనాలు తీర్చుకోవడం కోసం మోసగాళ్ళు ధనవంతున్ని తప్పుదారి పట్టిస్తూ ఉంటారు.
"స్నాత్వా ప్రాగ్దేవోపాసనాత్ న కంచన స్పృశేత్".
స్నానం చేసిన తర్వాత దేవతోపాసన (పూజ) చేసేవరకు ఎవర్నీ స్పృశించకూడదు.
స్వామినాధిష్ఠితో మేషోऽ పి సింహాయతే.
స్వామి (తన యజమాని) ప్రక్కనే ఉంటే గొర్రెకూడా సింహంలాగ ప్రవర్తిస్తుంది.
హితః పరోऽ పి స్వీకార్యో హేయః స్వోऽ ప్యహితః పునః
తన హితాన్ని కోరేవాడు పరుడైనా సరే అతణ్ని స్వీకరించాలి. తన హితాన్ని కోరనివాడు తనవాడైనా సరే అతణ్ణి వదలివేయాలి.
హితమితమేధ్యాశనం తపః
హితమూ, మితమూ, పవిత్రమూ ఐన భోజనాన్ని తీసుకోవడమే మంచి తపస్సు.

హితస్య వక్తా ప్రవరః సుహృద్భ్యః

హితాన్ని ఉపదేశించేవాడే మిత్రులందరిలో శ్రేష్ఠుడు.

క్షణశః కణశశ్చైవ విద్యామర్థం చ సాధయేత్.

క్షణక్షణమూ విద్యను ఆర్జించాలి. క్షణక్షణమూ ధనాన్ని ఆర్జించాలి.

క్షమయా కిం న సిధ్యతి?

ఓర్పువల్ల సిద్ధించని కార్యమంటూ ఉండదు.

క్షయోఽపి బహు మంతవ్యోయః క్షయో వృద్ధిమాదహేత్ (మ.భార. 5-7)

అభివృద్ధికి తోడ్పడే నష్టాన్ని లెక్కచేయరాదు.

క్షిపేద్వాక్యశరాన్ఘోరాన్న పారుష్యవిషప్లుతాన్.

ఎంత కోపం వచ్చినా విషపూరితాలైన క్రూరవచనాలను పలుకరాదు.

క్షీణాత్పుత్రాః పలాయంతే దారా గచ్ఛంతి చాన్యతః

ధనహీనుడైన తండ్రి నుండి పుత్రులు దూరమౌతారు. ధనహీనుడైన భర్తను భార్య వదలి వెళ్లుతుంది.

క్షీణా నరా నిష్కరుణా భవంతి (హితోపదేశం)

ఆకలిగొన్నవారు దయారహితులై ఏ పాపానికైనా ఒడిగడతారు.

క్షుధాతురాణాం న రుచిర్న పక్వమ్.

ఆకలిగొన్నవాళ్లు రుచి ఉన్నదీ లేనిదీ, ఉడికిందే లేనిదీ పట్టించుకోరు.

"క్షణి చిత్తః కిమపి న సాధయతి".

క్షణక్షణానికి ఆలోచనలు మారిపోయేవాడు ఏమీ సాధించలేడు.

క్షీరవృక్షవత్ ఫలసంపాదక ఏవ మహతా మాలాపః

మహాత్ముల మాట పాలచెట్టువలె తప్పకుండా ఫలాన్ని ఇస్తుంది.

క్షేత్రబీజయోర్వైకృత్యమపత్యాని వికారయతి.

క్షేత్రం (స్త్రీ)లో కాని బీజం (పురుషుడు) లో గాని వున్న లోపం సంతానంలో వికారాన్ని కలిగిస్తుంది.

❀ ❀ ❀

②

ఏకో దేవః కేశవో వాశివోవా, ఏకోవాసః పత్తనం వావనంవా,
ఏకం మిత్రం భూపతిర్వాయతిర్వా, ఏకా నారీ సుందరీ వాదరీవా.

– భర్తృ. నీతి

భావం: శివుడు, కేశవుడు దేవుడు ఒక్కడే. పట్టణమో, వనమో ఒకటే వుండదగిన చోటు; పూజో, సన్యాసియో ఒకరే ఆశ్రయించదగినవారు; అందమైన భార్యతో కాపురమో, మునిగా వుండటమో ఒకటే శరణ్యం. మధ్యేమార్గం మంచిది కాదని భావం.

అంభసః ప్రసృతీ రష్టౌ, రవా వనుదితే పిబేత్,
వాతపిత్తకఫాన్ జిత్వా. జీవే ద్వర్షశతం సుఖీ. – మను.

సూర్యోదయానికి ముందు ఎనిమిది గ్లాసులు (రెండు లీటర్లు) నీరు తాగినవారు వాత, పిత్త, శ్లేష్మ దోషములను జయించి, నూరేళ్లు సుఖంగా బ్రతుకుతారు.

దీపనం వృష్య మాయుష్యం, స్నాన మోజోబలప్రదమ్
కండూమల శ్రమస్వేద, తంద్రాతృడ్దాహపాపనుత్.

స్నానంవల్ల జఠరాగ్నిదీపం, ధాతుపుష్టి, దీర్ఘాయువు, తేజస్సు, బలం కలుగుతాయి. దురదలు, మురికి, బడలిక, చెమట; సోమరితనం, దప్పిక, పాపచింతలు నశిస్తాయి.

న స్నాన మాచరేత్ భుక్త్వా, నాతురో న మహానిశి,
న వాసోభి స్సహాఽ జస్రం, నాఽ విజ్ఞాతే జలాశయే

– మను. 4-129

భోజనం తరువాత స్నానం చేయరాదు. జ్వరంగా ఉన్నపుడు, అర్ధరాత్రులు, కట్టుబట్టలతోను, తెలియని జలాశయంలోను స్నానం చేయరాదు.

న శరీరమలత్యాగాత్, నరో భవతి నిర్మలః,
మానసే తు మలే త్యక్తే, తతో భవతి నిర్మలః.

శరీర మలినాలను తొలగించుకుంటేనే, మానవుడు నిర్మలుడు కాలేడు. మనోమాలిన్యాలను కూడా తొలగించుకుంటేనే, నిజమైన నిర్మలుడు కాగలడు.

భోజనాగ్రే సదా పథ్యం, లవణార్ద్రకభక్షణమ్,
రోచనం దీపనం వహ్ని, జిహ్వాకంఠ విశోధనమ్.

భోజనానికిముందు అల్లం ఉప్పు కలిపి నమిలి తినిన జీర్ణశక్తి వృద్ధిజెందుతుంది. గొంతు, నాలుక పరిశుద్ధమై రుచి కలుగుతుంది.

హితం మితం చ భుంజీత,న భుంజీ తామితం హితమ్
హిత మిష్టం చ భుంజీతే. తైష దర్మ స్సనాతనః

హితమైన పదార్థాలనే తినాలి. అవైనా మితంగానే తినాలి. హితమైనవే అయినా అమితంగా తినరాదు. హితవైనవి ఇష్టంగా ఉన్నంతవరకే తినాలి. ఇదే సనాతనమైన ధర్మం.

భుక్త్వా శతపదం గచ్ఛేత్, శనై స్తేన తు జాయతే,
అన్నసంఘృతాతిశైథిల్యం, గ్రీవాజానుకటీసుఖమ్

భోజనానంతరం నూరడుగులు నడిచినచో భోజనం యుక్తస్థానానికి చేరి, మెడ, నడుము, మోకాళ్ళు సుఖంగా వుంటాయి.

భుక్తోపవిశత స్తుందం, శయానస్య తు పుష్టతా,
ఆయు శ్చంక్రమమాణస్య. మృత్యు ర్ధావతి ధావతః

తిన్న వెంటనే కదలక కూర్చున్నచో పొట్టపెరుగును; పడుకున్నచో కొవ్వు పెరుగును; మెల్లగా అటు ఇటు తిరిగిన ఆయుర్వృద్ధి కలుగును; పరుగెత్తినచో ఆయుక్షీణం అగును.

ఈర్ష్యా భయక్రోధపరిప్లుతేన, లుబ్ధేన రుగ్దైన్యనిపీడితేన
విద్వేషయుక్తేన చ సేవ్యమానం, అన్నం న సమ్యక్పరిపాక మేతి.

ఈర్ష్య, భయం, కోపం, లోభం, రోగం, దైన్యం, ద్వేషం మనసులో వుంచుకొని భోజనం చేసినచో తిన్నది సరిగా జీర్ణంకాక విషతుల్యమవుతుంది. నిర్మలమైన మనస్సుతో నిశ్చింతగా సంతోషంగా భోజనం చేయాలి.

అనాత్మవంతః పశువత్ భుంజతే యేఽ ప్రమాణతః,
రోగానీకస్య తే మూలమ్, అజీర్ణం ప్రాప్నువంతి హి. – చరక

ఎవరైతే మిత మనేది లేకుండా ఎల్లప్పుడూ యేదో ఒకటి నములుతూ ఉంటారో వారు అజీర్ణవ్యాధికి గుఱి అవుతారు. అజీర్ణమే సర్వరోగాలకు మూలం.

భుంజానో న బహు బ్రూయాత్, న నిందేదపి కంచన.
జుగుప్సితకథాం నైవ శృణుయాదపి వా వదేత్.

భోజన సమయంలో అధికంగా మాట్లాడరాదు. పరనిందా ప్రసంగం అసలే చేయరాదు. అసహ్యకరమైన కథా ప్రసంగాలను చేయరాదు, వినరాదు.

కిం తు మద్యం స్వభావేన, యథైనాఽన్నం తథా స్మృతమ్,
అయుక్తియుక్తం రోగాయ, యుక్తాయుక్తం యథామృతమ్

– చరక. చికిత్సా

మద్యం కూడ అన్నంలాగానే స్వభావరీత్యా దోషభూయిష్ఠం కాదు. తక్కువ మోతాదులో వాడితే అదే అమృతంలా పని చేస్తుంది. అలా కానిచో రోగకారణమై, విషప్రాయమగును.

కుర్యాత్ క్షీరాన్త మాహారం, దధ్యంతం న కదాచన,
లవణామ్ల కటూష్ణాని, విదాహీని చ యాని తు,
తద్దోషం హర్తు మహారం, మధురేణ సమాపయేత్. – భావప్రకాశః

భోజనం ఎప్పుడూ పెరుగుతోకాక పాలతో ముగించండి. ఉప్పు, పులుపు, వగరు, కారం, మసాలా పదార్థములు తినిన దోషాన్ని నివారించుటకు తీయని పదార్థమును ఆఖరున భుజించాలి. (మజ్జిగ, పెరుగులు తీసుకుంటే తీపి పదార్థం తినాలి)

భుక్త్వా శతపదం గచ్ఛేత్, తాంబూలం తదనంతరమ్,
వామపార్శ్వే తు శయనం, ఔషధైః కిం ప్రయోజనమ్.

భోజనం తరువాత అటునిటు కొంతసేపు పచారుచేసి, తాంబూల సేవనము చేసి, ఎడమవైపున పడుకుంటే యిక మందుల అవసరం వుండదు.

వైద్యరాజ నమ స్తుభ్యం, యమరాజసహోదర,
యమస్తు హరతి ప్రాణాన్, వైద్యః ప్రాణాన్ ధనాని చ.

యమసహోదరుడైన ఓ వైద్యరాజా! నీకు నమస్కారం. ఎందుకనగా, యముడు ప్రాణాలనే తీసుకుపోతాడు, వైద్యుడు ప్రాణాన్నీ, ధనాన్ని కూడా హరిస్తాడు. కనుక నా జోలికి రాకు తండ్రీ! నీకు నమస్కారం.

వ్యాయామనిత్యాః స్త్రీనిత్యాః, మద్యనిత్యాశ్చ యే నరాః,
నిత్యం మాంసరసాహారాత్, అతురాః స్యు న్న దుర్బలాః

నిత్యం వ్యాయామం చేసేవారు, స్త్రీని సేవించువారు, మద్యపానం చేసేవారు, రోగంపడకుండా, దుర్బలులు కాకుండా ఉండాలంటే మాంసాహారం తీసుకోవాలి.

శతం విహాయ భోక్తవ్యం, సహస్రం స్నాన మాచరేత్,
లక్షం విహాయ దాతవ్యం, కోటిం త్యక్త్వా హరిం భజేత్. - ఆర్యధర్మ

తనకొరకు వేచివున్నవారిని నూరుగురిని విడిచియైనా సమయమైతే భోజనం చేయవలెను. అట్లే వేయిమందిని వదిలియైనావెళ్ళి స్నానం చేయవలె. లక్షమందిని విడిచియైనా వెళ్ళి దానం చేయాలి. కోటిమందిని వదలి పెట్టియైనా ఈశ్వరధ్యానం చేయాలి. (అనగా ఏ యితర పనులకంటే భోజనం, స్నానం, దానం, హరిభజనం తప్పక ఆయా సమయాల్లో చేయవలెనని భావం.)

ఖాద న్న గచ్ఛే దధ్వానం, న చ హాసేన భాషణమ్,
శోకం న కుర్యా న్నష్టస్య, స్వకృతే రపి జల్పనమ్ - ఆర్యధర్మ

ఏదైనా తింటూ నడవ వద్దు. పెద్దగా నవ్వుతూ మాట్లాడ వద్దు; కలిగిన నష్టాలకు విచారించకు; నీవు చేసిన మంచిపనులను నీవై పొగడుకో వద్దు.

లాఘవం కర్మసామర్థ్యం, స్థైర్యం దుఃఖసహిష్ణుతా,
దోషక్షయోஉగ్ని వృద్ధిశ్చ, వ్యాయామా దుపజాయతే. - చరక

వ్యాయామంవల్ల శరీరలాఘవం, పనులలో సామర్థ్యం, స్థైర్యం, కష్టాలను సహించే శక్తి శరీరగతములైన దోషముల వినాశనం, అగ్నిదీప్తి యివన్నీ కలుగుతాయి.

అభివాదయే ద్వృద్ధాంశ్చ, దద్యాచ్చైనాసనం స్వకమ్.
కృతాంజలి రుపాసీత, గచ్ఛతః పృష్ఠతోஉన్వియాత్. - మను

పెద్దలు వచ్చినప్పుడు లేచి నమస్కరించి, నీ ఆసనాన్ని వారికిచ్చి, అంజలి బద్ధుడవై వుండి, వారు వెళ్ళునపుడు వెనుక కొంతదూరం వెళ్ళి వీడ్కోలు పలుకవలెను. ఇదే ఉత్తమ లక్షణం.

నైవ కుర్వీత లోభేన, చికిత్సాపుణ్యవిక్రయం,
ఈశ్వరాణాం వసుమతాం, లిప్సేతార్థం తు వృత్తయే. - వైద్యామృతం

చికిత్స గావించిన పుణ్యమును వైద్యుడు ధనాశాపరుడై అమ్మరాదు. కాని, కుటుంబపోషణార్థమై డబ్బుగలవారి వద్ద కోరినది తీసుకొనవచ్చును.

బాలార్కో ప్రేతధూమశ్చ, వృద్ధా స్త్రీ పల్వలోదకమ్,
రాత్రౌ దధ్యన్నభుక్తిశ్చ, ఆయుఃక్షీణం దినే దినే.

ఉదయపు ఎండ, కాటి పొగ, వృద్ధస్త్రీ పొందు నీరు నిలిచిన చిన్నగుంట లోని నీరు త్రాగడం, రాత్రులందు పెరుగుతో భోజనం - ఇవన్నీ ఆయుః క్షీణకరాలు.

ఉపానహౌ చ వాసశ్చ, ధృత మన్యై ర్న ధారయేత్,
ఉపవీత మలంకారం, స్రజం కరక మేవ చ. - మను

ఒకరు వదిలిన చెప్పులు, బట్టలు, జందెం, నగలు, పూలు మరొకరు ధరించరాదు.

నాప్సు మూత్రం పురీషం వా, ష్ఠీవనం నా సముత్సృజేత్,
అమేధ్యలిప్త మన్యద్వా, లోహితం వా విషాని వా. - మను

నీటిలో మలమూత్రములు, ఉమ్మి, అశుద్ధవస్తువులు, రక్తమూ, విషమూ మొదలైనవి విడువరాదు.

చక్రిణో దశమీస్థస్య, రోగినో భారిణః స్త్రియః,
స్నాతకస్య చ రాజ్ఞశ్చ, పంథా దేయా వరస్య చ. - మను

చక్రాల వాహనానికి, వృద్ధునికి, రోగికి, బరువులు మోసే వారికి, స్త్రీకి, బ్రహ్మచర్య వ్రతునికి, రాజుకు, పెండ్లికొడుక్కు దారిని విడిచి వైదొలగవలెను.

న పాణిపాదచపలో, న నేత్రచపలోஉనృజుః,
న స్యాత్ వాక్చపలశ్చైవ, న పరద్రోహకర్మధీః - మను

ఊరక కాళ్ళూ, చేతులూ ఆడించడం. కండ్లు తిప్పడం, వికారచేష్టలు, అధిక ప్రసంగాలు చేయడం, పరులకు కష్టనష్టములు కలిగించే పనులలో బుద్ధిని పోనివ్వడం - యివి బుద్ధిమంతుడైనవాడు చేయరాదు.

కుచేలినం దంతమాలాపహారిణం,
బహ్వాశినం నిష్ఠురవాక్యభాషిణం,
సూర్యోదయే చాஉస్తమయే చஉశాయినం,
విముంచతి శ్రీరపి చక్రపాణినమ్.

చింపిరిగుడ్డలు, మురికిగుడ్డలు కట్టుకొనువాణ్ణి, పండ్లు శుభ్రంగా తోముకోనివాణ్ణి, తిండిబోతును, కటువుగా మాట్లాడేవాణ్ణి, సూర్యోదయ కాలంలో నిద్రించువాణ్ణి లక్ష్మిదేవి వదలిపెట్టిపోతుంది (అట్టివాడు యెంతవాడైనా వాణ్ణి దరిద్ర దేవత ఆవహిస్తుంది).

విద్యానామ నరస్య రూపమధికం ప్రచ్ఛన్నగుప్తం ధనం
విద్యా భోగకరీ యశస్సుఖకరీ విద్యాగురూణాం గురుః,
విద్యా బంధుజనో విదేశగమనే విద్యా పరం లోచనం
విద్యా రాజసు పూజ్యతే నహి ధనం విద్యావిహీనః పశుః - భర్తృ.నీతి

మానవులకు విద్యయే సౌందర్యం; అదియే గుప్తధనం. చదువే కీర్తిని, సుఖమును, భోగమును కలిగించును; విద్యయే గురువులకు గురువైనది. విదేశములకు పోయినపుడు విద్యయే బంధువు; అదియే మరొక కన్నువంటిది. రాజసభలలో పూజార్హత విద్యకే గాని ధనమునకు గాదు. ఇంతటి శ్రేష్ఠమైన విద్యలేని నరుడిని వింతపశువు అనవచ్చు.

అభ్యాసానుసరీ విద్యా, బుద్ధిః కర్మానుసారిణీ.
ఉద్యోగానుసరీ లక్ష్మీః, ఫలం భాగ్యానుసారిణీ.

అభ్యాసంవల్ల విద్యలు, కర్మనుబట్టి బుద్ధి, యత్నం ననుసరించి ధనం, భాగ్యం వలన ఫలితం లోకంలో కలుగుతున్నాయి.

జనితా చోపనేతా చ, యశ్చ విద్యాం ప్రయచ్ఛతి
అన్నదాతా భయత్రాతా, పంచైతే పితరః స్మృతాః

కన్నతండ్రి, ఉపనయనం చేసినవాడు, విద్య గఱపినవాడు, అన్నం బెట్టినవాడు, భయం పోగొట్టినవాడు - యీ ఐదుగురున్నూ తండ్రులని పండితులు చెప్పారు.

ఉపాధ్యాయాన్ దశాఽఽచార్యః, ఆచార్యాణాం శతం పితాః
సహస్రం తు పితౄన్ మాతాః గౌరవే ణాతిరిచ్యతే - మను ధర్మశాస్త్రం

పదిమంది ఉపాధ్యాయుల కంటె వొక ఆచార్యుడు అధిక గౌరవార్హుడు. నూర్గురు ఆచార్యుల కంటే తండ్రి, తండ్రి కంటే వేయి రెట్లు తల్లిన్నీ పూజనీయులు.

జ్ఞాతిభి ర్వంచ్యతే నైవ, చోరేణాపి న నీయతే.
దానేన న క్షయం యాతి, విద్యారత్నం మహాధనమ్. - చాణక్యనీతి

జ్ఞానం పెన్నిధివంటిది. అది జ్ఞాతులు వంచించి తీసుకోడానికి వీలులేనిది; దొంగలు అపహరించజాలనిది; దానం చేసినా తరుగులేనిది; అది ఒక అనర్ఘ రత్నం.

పండితైః సహ సాంగత్యం, పండితైః సహ సంకథా,
పండితైః. సహ మిత్రత్వం, కుర్వాణో నాఽవసీదతి.

పండితులతో సాంగత్యం, సంభాషణం, స్నేహం చేయువాడు ఎన్నటికీ చెడిపోడు.

మాతేవ రక్షతి పితేవ హితే నియుంక్తే.
కాంతేవ చాభిరమయ త్యపనీయ ఖేదమ్,

కీర్తిం చ దిక్షు వితనోతి తినోతి లక్ష్మీం,
కిం కిం న సాధయతి కల్పలతేవ విద్యా. - భోజ

విద్య కల్పవృక్షం వంటిది. అది ఎల్ల కోరికల నొసగును. తల్లివలె రక్షించును. తండ్రివలె హితమును బోధించును. భార్యవలె దుఃఖమును పోగొట్టి, ఆనందింపజేయును. అన్ని దిక్కులకు కీర్తిని వ్యాపింప జేయును. ఐశ్వర్యమును ఒసగును. అది సాధించనిది లేదు.

పరం పలితకాయేన, కర్తవ్యః శ్రుతసంగ్రహః,
నతత్ర ధనినో యాంతి,యత్ర యాంతి బహుశ్రుతాః.

ముదిమి వచ్చినా జ్ఞానసంపాదన చేస్తూండడమే ముఖ్యకర్తవ్యం. బహుశ్రుతులైనవారు వెళ్ళు ఉత్తమ గతులకు ఎంత ధనంగలవారైనను పోలేరు గదా!

విద్యానేవ విజానీతి, విద్వజ్జనపరిశ్రమమ్
న హి వంధ్యా విజానాతి, గుర్వీం ప్రసవవేదనామ్ - హితో 51

విద్యాంసుని పరిశ్రమను విద్వాంసుడే తెలుసుకొనగలడు. ప్రసవవేదన గొడ్రాలికి తెలియదు గదా.

పుస్తకేషు చ యా విద్యా, పరహస్తే చ యద్ధనమ్,
సమయే తు పరిప్రాప్తే, నసా విద్యాన తద్ధనమ్ - చాణక్యనీతి

పుస్తకములందున్న జ్ఞానం, ఇతరుల వద్దవుంచిన ధనం - యివి సమయానికి అక్కఱకు రావు. అంటే జ్ఞానంగానీ, ధనంగానీ నీతోపాటు వుంటేనే అక్కఱకు వస్తాయి.

అనభ్యాసే విషం శాస్త్రం, అజీర్ణే భోజనం విషమ్;
దరిద్రస్య విషం గోష్ఠీ వృద్ధస్య తరుణీ విషమ్. - హితో 1- 6

అభ్యసించినవానికి శాస్త్రం, అజీర్ణంగా ఉన్నవానికి భోజనం, దరిద్రునికి పదిమందిలో ఉండవలసిన స్థితి, వృద్ధునికి పడుచుపెళ్ళాం - ఇవి విషతుల్యములుగా వుండును.

కోకిలానాం స్వరో రూపం, పాతివ్రత్యం తు యోషితామ్
విద్యా రూపం విరూపాణాం, క్షమా రూపం తపస్వినామ్.

కోకిలలకు స్వరమే రూపం; స్త్రీలకు పాతివ్రత్యమే శోభ; కురూపులకు విద్యయే రూపం; తపస్వులకు క్షమయే రూపం.

యః పఠతి లిఖితి పశ్యతి పరిపృచ్ఛతి పండితానుపాశ్రయతి,
తస్య దివాకరకిరణైః నళినీదళ మివ వికాస్యతే బుద్ధిః.

చదువుట, రాయుట, చూచుట,ప్రశ్నలు వేయుట, పండితుల నాశ్రయించుట,- వీని నెవడు చేస్తున్నాడో వాని బుద్ధి, సూర్యకిరణాలచే పద్మం వికసించినట్లు వికాసం నొందును.

శీలం శౌర్య మనాలస్యం, పాండిత్యం మిత్రసంగ్రహః,
అచోరహరణీయాని, పంచైతా న్యక్షయో నిధిః.

శీలం, శౌర్యం, చురుకుదనం, పాండిత్యం. స్నేహశీలత - ఈ ఐదున్నూ దొంగలపాలుగాని అక్షయనిధులు.

ప్రస్తావసదృశం వాక్యం, స్వభావసదృశీం క్రియాం,
ఆత్మశక్తిసమం కోపం, యో జానాతి స పండితః. - హితో

సమయోచితమైన పలుకు, స్వభావోచితమైన పని, తన శక్తికి తగిన కోపమును తెలిసి ప్రవర్తించువాడే పండితుడు.

సుఖార్థీ చేత్ త్యజేద్ విద్యాం, విద్యార్థీ చేత్ త్యజేత్ సుఖమ్,
సుఖార్థినః కుతో విద్యా, కుతో విద్యార్థినః సుఖమ్

సుఖము కోరువాడు విద్యను వదలు కోవలసిందే. విద్యనే కోరువాడు సుఖమును త్యజించవలసిందే. సుఖార్థులకు విద్య యెక్కడు? విద్యార్థులకు సుఖముండదు.

విద్యా దదాతి వినయం, వినయాద్యాతి పాత్రతామ్,
పాత్రత్వా ద్ధన మాప్నోతి, ధనా ద్ధర్మం తత స్సుఖమ్. - హితో

విద్యవలన వినయమును, దానివల్ల పాత్రతను, అందు మూలంగా ధనాన్ని, ధనంవల్ల సుఖాన్ని నరులు పొందుతారు.

విద్యా ధనం శ్రేష్ఠ ధనం, తన్మూల మితరద్ ధనమ్,
దానేన వర్ధతే నిత్యం, నభారాయన నీయతే. - ఆర్యధర్మ

సంపదలన్నిటిలోకి విద్యా సంపద గొప్పది. ఇతర సంపదలను విద్యతో సాధించవచ్చును. విద్య యిచ్చిన కొద్దీ వృద్ధి పొందుతుంది.

గాంధర్వం చ కవిత్వం చ, శూరత్వం దానశీలతా,
అభ్యాసేన న లభ్యంతే, చత్వార స్సహజా గుణాః.

సంగీతం, కవిత్వం, శూరత్వం, దానగుణం - యీ నాలుగూ సహజగుణాలు; పుట్టుకచే రావలసినవే గాని నేర్చు కుందామంటే అలవడుట కష్టం.

ధనేన వాససా ప్రేమ్ణా, శ్రద్ధయాఽ మృతభాషణైః,
సతతం తోషయే ద్దారాన్, నాఽప్రియం క్వచి దాచరేత్

- మహానిర్వాణ తంత్రం 42

ధనం, వస్త్రాదులు యిచ్చి శ్రద్ధతోను, మంచి మాటలచేతను, భార్య నెల్లప్పుడు సంతోషపెట్టవలెను. ఆమెకు అప్రియం ఎన్నడూ తలపెట్టరాదు.

ఉత్సవే లోకయాత్రాయాం, తీర్థే ష్వన్యనికేతనే,
న పత్నీం ప్రేషయే త్ప్రాజ్ఞః పుత్రామాత్య వివర్జితామ్. - ఆర్యధర్మ

తెలివిగల వాడెప్పుడూ తన భార్యను ఒంటరిగా ఉత్సవాలకు, యాత్రలకు, సభలకు పంపరాదు. ఆమెకు తోడుగ కుమారునో, బంధువునో, సేవకునో యిచ్చి మరీ పంపవలెను.

రాజవత్ పంచవర్షాణి, దశవర్షాణి దాసవత్,
ప్రాప్తే తు షోడశే వర్షే, పుత్రం మిత్రవ దాచరేత్.

ఐదేళ్ళు వచ్చువరకు కొడుకును రాజులా పెంచాలి. తరువాత పదేళ్ళు దాసునివలె పనిపాటలు నేర్పి చేయించాలి. పదహారేళ్లు వచ్చాక స్నేహితునిలాగ చూస్తూ, సలహాలిచ్చి మంచిదారిలో వుంచాలి..

షోడశబ్దా త్పరం పుత్రం, ద్వాదశాబ్దా త్పరం స్త్రియమ్,
న తాడయే ద్దుష్టవాక్యైః, పీడయే న్న స్నుషాదికమ్ - ఆర్యధర్మ

పదహారేళ్లు దాటిన పుత్రులను, పండ్రెండేళ్లు దాటిన పుత్రికలను తిట్టరాదు. పరుషవాక్యాలతో బాధించనూ కూడదు. కోడళ్లు మొదలైన స్త్రీలను పీడించుట, బాధించుట కూడదు.

పుత్రాధికాశ్చ దౌహిత్రా, భాగినేయాశ్చ భ్రాతరః,
కన్యాధికాః పాలనీయా, భ్రాతృభార్యా స్నుషా స్వసా. - ఆర్యధర్మ

దౌహిత్రులు (మనుమలు), మేనల్లుళ్ళు, తమ్ములు వీరందరూ పుత్రాధిక ప్రేమతో చూడదగిన వారు. తమ్ముల భార్యలు, కోడళ్లు, చెల్లెళ్ళు, మనుమరాళ్ళు - వీరిని పుత్రికాధికమైన ఆదరంతో చూడాలి.

దేయ మార్తస్య శయనం, పరిశ్రాంతస్య చాసనమ్,
తృషితస్య చ పానీయం, క్షుధితస్య చ భోజనమ్ - ము.భా.

రోగపీడితునికి పడకను, అలసట చెంది వచ్చినవానికి ఆసనమును, దాహం గొన్నవానికి మంచినీళ్ళను, ఆకలిగొని వున్నవానికి అన్నమును ఇమ్ము.

వృద్ధౌ చ మాతాపితరౌ, భార్యా సాధ్వీ సుత శ్శిశుః,
అప్యకార్యశతం కృత్వా, భరవ్యా మనురబ్రవీత్. - మను 11-10

ముదుసలులైన తల్లిదండ్రులు, సాధ్వియగు భార్య, చిన్నవారైన బిడ్డలు- వీరిని ఎన్ని కానిపనులు చేసియైనా గృహస్థు పోషించాలి.

యస్మిన్ దేశే న సమ్మానో, న ప్రీతి ర్న చ బాంధవాః,
న విద్యా నాస్తి ధనికో, న తత్ర దివసం వసేత్. - చాణక్య సూక్తి

ఏ దేశమందు తగిన సన్మానం, ప్రియాచరణం, బంధువర్గాలు, చదువునంధ్యలు, సంపన్నులు లేరో ఆ దేశమందు ఒక్క దినమైన నివసించరాదు.

సర్వహింసానివృత్తా యే, నరాః సర్వసహాశ్చ యే,
సర్వ స్యాశ్రయభూతాశ్చ, తే నరాః స్వర్గగామినః. - హితో 1-65

ఎవరు సర్వహింసలనుంచీ దూరంగా వుంటారో, క్షమాశీలురో, సమస్తభూతాల కాశ్రయభూతులో వారు స్వర్గానికి పోవుదురు.

ఋణకర్తా పితా శత్రుః, మాతా చ వ్యభిచారిణీ,
భార్యా రూపవతీ శత్రుః, పుత్ర శ్శత్రు రపండితః. - హితో 22

అప్పులుచేసిన తండ్రి, వ్యభిచారిణియైన తల్లి, రూపవతియగు భార్య, చదువుకోని కొడుకు - వీరు శత్రువులు. (అనగా వీరు చాలా దుఃఖాన్ని కలిగిస్తారని భావం).

యస్య మాతా గృహం నాస్తి. భార్యా చా ఽ ప్రియవాదినీ,
అరణ్యం తేన గంతవ్యం, యథా ఽ రణ్యం తథా గృహమ్ - పంచ

ఎవనికి తల్లి, ఇల్లు లేవో, భార్య గయ్యాళియో వాడు సంసారం వదలి అరణ్యానికి పోవుట మేలు. (అట్టివానికి కాపురమును, అరణ్యావాసమును సమానమే గదా.)

దుష్టా భార్యా శఠో మిత్రం, భృత్యో ఽ హంకారసంయుతః,
ససర్పే చ గృహే వాసో, మృత్యు రేవ న సంశయః. - చాణక్యనీతి

దుష్టురాలైన భార్య, మోసకారియైన మిత్రుడు, అహంకారియైన సేవకుడు, పాము తిరిగే యిల్లు - యివి ప్రాణానికి మోసమును తెచ్చిపెట్టును.

దరిద్రాయ కృతం దానం, శూన్యలింగస్య పూజనం,
అనాథప్రేత సంస్కారం, అశ్వమేధసమం విదుః.

బీదవానికి దానం చేయడం, పాడుపడిన గుడిలోని లింగాన్ని పూజించడం, దిక్కులేని శవాన్ని దహనం చేయడం, యీ మూడున్నూ అశ్వమేధంతో సమమైన ఫలాన్నిస్తాయి.

అగ్నిహోత్రం గృహం క్షేత్రం, గర్భిణీం వృద్ధబాలకౌ,
రిక్తహస్తేననోపేయాత్, రాజానం దైవతం గురుమ్. - మను

అగ్నిహోత్రం, స్వగృహం, పుణ్యక్షేత్రం, గర్భిణీ స్త్రీ, ముసలివారు, బాలురు, రాజు, దైవం, గురుడు - వీరి వద్దకు పోవునప్పుడు వట్టిచేతులతో పోరాదు. ఏదో పండునైన, పూవునైన తీసికొనిపోయి సమర్పించాలి.

మాతృహీనశిశుజీవనం వృథా, కాంతహీన నవయౌవనం వృథా,
శాన్తి హీనతపసః ఫలం వృథా, తింత్రిణీరసవిహీనభోజనమ్.

తల్లిలేని పిల్లవాని బ్రతుకు, భార్యలేనివాని యౌవనం, శాంతంలేని ఋషి తపస్సు - యివన్నీ చారులేని భోజనం వలెనే నిష్ఫలమైనట్టివి.

స బంధు ర్యో హితైషీ స్యాత్, స పితా యస్తు పోషకః,
స సఖా యత్ర విశ్వాసః సా భార్యా యత్ర నిర్వృతిః

హితమును కోరువాడే బంధువు; పోషించువాడే తండ్రి; ఎవనియందు విశ్వాసముంటే వాడే మిత్రుడు; ఎవతెవల్ల సుఖం కలుగునో ఆమెయే భార్యా శబ్దమునకు తగినది.

ఏకో ఽ పి గుణవాన్ పుత్రో, నిర్గుణైశ్చశతై రపి,
ఏక చంద్ర ప్రకాశేన, నక్షత్రైః కిం ప్రయోజనమ్.

గుణహీనులైన నూరుగురు పుత్రులకంటె గుణవంతుడైనవాడు ఒక్కడైనా చాలు. నక్షత్రము లెన్నున్ననేమి; చంద్రుడొక్కడే ప్రకాశించిన చాలదా?

కోటరాంతర్భవో వహ్నిః, తరు మేకం హి ధక్ష్యతి,
కుపుత్రస్తు కులే జాతః, స్వకులం నాశయే త్వరమ్.

తొఱ్ఱలో పుట్టిన నిప్పు ఆ చెట్టునే కాలుస్తుంది. కాని కుపుత్రుడు కలిగినచో తండ్రికేగాక యావత్తు వంశమునకూ చేటు కలుగుతుంది.

యేనాస్య పితరో యాతా, యేనయాతాః పితామహాః,
తేన యాయా త్సతాం మార్గం, తేన గచ్ఛ న్న రిష్యతే.
- మను - 4-178

ఆచారం, ధర్మం, నడవడిక మొదలైనవాటి విషయంలో తన తండ్రి తాతముత్తాతలు ఏ మార్గాన నడిచారో ఆ మార్గాన్నే అనుసరించాలి. సత్పురుషులు పోయిన దారిని నడిచినవాడు కీడును పొందడు.

సర్వం పరవశం దుఃఖం, సర్వ మాత్మవశం సుఖం,
ఏత ద్విద్యా త్సమాసేన, లక్షణం సుఖదుఃఖయోః – మను. 4-160

ఇతరులమీద ఆధారపడి వుండడం దుఃఖదాయకమని, స్వశక్తిమీద ఆధారపడి కార్యనిర్వాహణ గావించుకోగలిగితే సుఖమని తెలుసుకోవాలి. సుఖదుఃఖ స్వరూపసారాంశ మిదియే.

ఋణానుబంధరూపేణ, పశుపత్నీసుతాలయాః,
ఋణక్షయే క్షయం యాంతి, కా తత్ర పరిదేవనా. – హితో.

పశువులు, భార్యాపుత్రాదులు, ఇండ్లు వాకిండ్లు - ఇవి ఋణానుబంధ రూపంగా వచ్చి, ఋణం తీరగానే మళ్ళీ మనుష్యుని వదలిపోతూన్నాయి. అట్టి వాటిని గూర్చి ప్రాజ్ఞులు విచారించరు.

అరావప్యుచితం కార్యం, ఆతిథ్యం గృహ మాగతే.
ఛేత్తుః పార్శ్వగతాం ఛాయాం, నోపసంహరతే ద్రుమః, – హితో.59

ఇంటికి అతిథిగా వచ్చినచో శత్రువుకైనా ఆతిథ్య మీయాలి. నరకుటకై దరిజేరిన వానికి కూడా చెట్టు నీడను యిస్తున్నది గదా!

అపూజ్యా యత్ర పూజ్యంతే, పూజ్యానాం చ వ్యతిక్రమః,
త్రీణితత్ర భవిష్యంతి, దుర్భిక్షం మరణం భయమ్. – మను

ఎచ్చట అయోగ్యులు పూజించబడుచున్నారో, పూజనీయులు అవమానం పొందుతున్నారో అచ్చట కరువు, మరణం, భయం - యీ మూడు ప్రమాదాలు తటస్థిస్తాయి.

ధనికః శ్రోత్రియో రాజా, నదీ వైద్యస్తు పంచమః,
పంచ యత్ర న విద్యంతే, తత్ర వాసం న కారయేత్. – చాణక్యనీతి

ధనికుడు, వేదవేత్తయగు బ్రాహ్మణుడు, రాజు, నది, వైద్యుడు యీ ఐదుగురు లేనిచోట్ల నివసించ రాదు.

దోషభీతే రనారంభః, త త్కాపురుషలక్షణం,
కిమజీర్ణభయా ద్భ్రాతః, భోజనం పరిహీయతే.

తప్పులు జరుగవచ్చుననే భయంతో ఏ పనీ అసలే ఆరంభించకుండా ఉండడం కాపురుష లక్షణం. అజీర్ణం చేయునేమోనని ఎవడైనా భయపడి భోజనం మానుతున్నాడా?

యథా కందుకపాతే నోత్పత త్యార్యః పతన్నపి,
తథా త్వనార్యః పతతి, మృత్పిండపతనం యథా. – భర్తృ. నీతి. 84

బంతిని నేలమీద పడవేసినా మరల పైకి ఎగురుతుంది. అలాగే ధీరుడైనవాడు ఓటమిచెందినా మరల కార్యసాధనకు పూనుకొని సాధిస్తాడు. మట్టిముద్దవలె క్రిందబడి అట్లే అణగారిపోవువాడు అనార్యుడే.

విపది ధైర్య మథాభ్యుదయే క్షమా,
సదసి వాక్పటుతా యుధి విక్రమః
యశసి చాభిరతి ర్వ్యసనం శ్రుతౌ,
ప్రకృతిసిద్ధ మిదం హి మహాత్మనామ్. – భర్తృ. నీతి. 53

ఆపదలయందు ధైర్యం, సంపదలున్నపుడు ఓర్పు, సభలలో వాక్చాతుర్యం, యుద్ధంలో పరాక్రమం, కీర్తి సంపాదించుటలో ఆసక్తి, విద్యలయందు వ్యసనం - యీ గుణములు మహాత్ములకు ప్రకృతి సహజములు.

భవంతి నమ్రా స్తరవః ఫలోద్గమైః, నవాంబుభి ర్భూరివిలంబినో ఘనాః
అనుద్ధతా స్సత్పురుషా స్సమృద్ధిభిః, స్వభావ ఏవైష పరోపకారిణామ్.
– భర్తృ. నీతి. 62

పండ్లు పుష్కలంగావున్న చెట్లు వంగి నమ్రములయే వుంటాయి. సంపదలందు సత్పురుషులు వినమ్రులయే వుంటారుగాని ఉద్ధతులుగా వుండరు. పదార్థ జీవనులకు నమ్రతయే స్వభావం గదా.

పరోపకారాయ ఫలంతి వృక్షాః, పరోపకారాయ వహంతి నద్యః,
పరోపకారాయ చరంతి గావః, పరోపకారార్థ మిదం శరీరమ్.
– భర్తృ. నీతి

పరులకొరకే చెట్లు పండ్లనిస్తున్నాయి; నదులు ప్రవహిస్తున్నాయి; గోవులు పాల నిస్తున్నాయి; ఈ శరీరములు పరోపకారార్థామే గదా.

ప్రారభ్యతే న ఖలు విఘ్నభయేన నీచైః,
ప్రారభ్య విఘ్నవిహతా విరమంతి మధ్యాః,
విఘ్నై ర్ముహుర్ముహు రపి ప్రతిహన్యమానాః,
ప్రారబ్ధ ముత్తమగుణా న పరిత్యజంతి. – భర్తృ. నీతి. 73

విఘ్నభయంతో ఏ పనినీ ఆరంభించని వారు అధములు; కార్యం నారంభించిన్నీ మధ్యలో విఘ్నం వస్తే ఆపివేసేవారు మధ్యములు, ఆరంభించిన

కార్యమును ఎన్ని విఘ్నములు వచ్చినా వదలిపెట్టక, పూర్తిగావించేవారు ఉత్తములు.

నిందంతు నీతినిపుణా యది వాస్తువంతు,
లక్ష్మీః సమావిశతు గచ్ఛతు వా యథేష్టం,
అద్యైవ వా మరణమస్తు యుగాంతరే వా,
న్యాయ్యాత్పథః ప్రవిచలంతి పదం న ధీరాః. - భర్తృ. నీతి. 75

నీతి నిపుణులైనవారు, ధీరులైన సత్పురుషులు నిందించనీ, పొగడనీ; సంపదలు రానీ, పోనీ; మరణమే రానీ, మరేమి కానీ, న్యాయమార్గాన్నుంచి వైదొలగరు.

అనిత్యం యౌవనం రూపం, జీవితం ద్రవ్యసంచయః,
ఐశ్వర్యం ప్రియసంవాసో, ముహ్యేత్తత్ర స పండితః - హితో. 74

యౌవనం, రూపం, జీవితం, సంపదలు, ఐశ్వర్యం అన్నీ అనిత్యములే. కావున వీనికొరకై తెలిసినవారు మోహమును చెందరు.

విద్యాధనయశోధర్మాన్, యతమాన ఉపార్జయేత్,
వ్యసనం చాఽ సతాం సంగం, మిథ్యాద్రోహం పరిత్యజేత్.

- ఆర్యధర్మ

సర్వయత్నములచేతను విద్య, ధనం, కీర్తి, ధర్మం - వీని నార్జించుము. ప్రయత్నపూర్వకంగా వ్యసనాలను, దుష్టులతో చెలిమిని, దుష్టులతో తగవులను,ద్రోహకృత్యములను వదలిపెట్టుము.

కుదేశం చ కుమిత్రం చ, దూరతః పరివర్జయేత్,
కుభార్యాం చ కుభోజ్యం చ, దూరతః పరివర్జయేత్. - పంచ.

చెడ్డదేశమును, దుష్టమిత్రుని, కుబంధువులను, చెడ్డభార్యను, పాడుభోజనమును దూరంగా విడవాలి.

కావ్యశాస్త్రవినోదేన, కాలో గచ్ఛతి ధీమతాం,
వ్యసనేన చ మూర్ఖాణాం, నిద్రయా కలహేన వా. - హితో.

బుద్ధిమంతులు కావ్యశాస్త్ర వినోదములతో కాలం గడుపుదురు. మూర్ఖులు వ్యసనములతోనో, కలహములతోనో, నిద్రతోనో కాలాన్ని వ్యర్థం చేస్తారు.

స్వజనై ర్న విరుధ్యేత, న స్పర్ధేత బలీయసా,
కుర్యాన్న స్త్రీబాలవృద్ధ, మూర్ఖేషు చ వివాదనమ్. - ఆర్యధర్మ

బంధుమిత్రాది స్వజనములతో విరోధం పెట్టుకొనవద్దు. బలవంతులతో స్పర్ధ పెట్టుకోవద్దు. స్త్రీ, బాల, వృద్ధులతో, మూర్ఖులతో తగవు లాడకు.

జాయాపత్యోశ్చ పిత్రోశ్చ, భ్రాత్రోశ్చ స్వామిభృత్యయోః,
భగిన్యో ర్మిత్రయో ర్భేదం, న కుర్యా ద్గురుశిష్యయోః. - ఆర్యధర్మ

భార్యాభర్తలకు, తల్లిదండ్రులకు, సోదరులకు, యజమాని - సేవకులకు, అప్పచెల్లెండ్రకు, మిత్రులకు, గురుశిష్యులకు మధ్య భేదములను, తగవులను ప్రేరేపించకూడదు.

మాతృవ త్పరదారాంశ్చ, పరద్రవ్యాణి లోష్టవత్.
ఆత్మవత్సర్వభూతాని, యః పశ్యతి స పండితః - హితో 1-14

పరస్త్రీలను తల్లులవలెను, పరుల ద్రవ్యమును మట్టిబెడ్డవలెను, సర్వప్రాణులను తనవలెను చూచువాడే పండితుడు.

ఏకః స్వాదు న భుంజీత, ఏక శ్చార్థాన్న చింతయేత్,
ఏకో న గచ్ఛే దరానం, నైకః సుప్తేషు జాగృయాత్.

మధుర పదార్థాలను తానొక్కడే తినరాదు; ముఖ్య విషయాలలో ఒక్కడే నిశ్చయం చేయరాదు; తోడులేక ఒంటరిగా ప్రయాణించరాదు; అందరూ నిద్రిస్తుండగా తానొక్కడే మేల్కొని ఉండరాదు.

అభివాదనశీలస్య, నిత్యం వృద్ధోపసేవినః,
చత్వారి పరివర్ధంతే, ఆయుర్విద్యా యశో బలమ్. - మను. 2-121

ఎల్లపుడూ జ్ఞానవృద్ధులగు వారికి నమస్కరిస్తూ, వారికి సేవగావిస్తూ ఉండేవారికి ఆయుష్షు, విద్య, కీర్తి, బలం - యీ నాలుగు వృద్ధిచెందుతాయి.

మక్షికా మారుతో వేశ్యా, యాచకో మూషక స్తథా,
గ్రామణీ ర్గణక శ్చైవ, సప్తైతే పరబాధకాః,

ఈగలు, భూతం, వేశ్య, యాచకుడు, ఎలుక, గ్రామాధికారి, కరణం- యీ ఏడుగురున్ను ఎప్పుడూ యితరులను బాధించువారే.

ఆయుర్విత్తం గృహచ్ఛిద్రం, మంత్ర మౌషధసంగమౌ,
దానమానవమానాశ్చ, నవ గోప్యా మనీషిభిః, - హితో.

ఆయువు, సంపద, గృహచ్ఛిద్రం, మంత్రం, ఔషధం, సంగమం, దానం, మానం, అవమానం - యీ తొమ్మిదింటినీ బుద్ధిమంతులు రహస్యంగా వుంచాలి.

సతాం సాప్తపదీ మైత్రీ, సత్సతాం త్రిపదీ మతా,
సత్సతా మపి యే సంతి,తేషాం మైత్రీ పదే పదే. - మ.భా.

మంచివారు ఏడడుగులు కలిసివేసినంతలోనే స్నేహితులగుదురు. మరీ మంచివారికి మూడడుగులలోనే మైత్రి కలియును. ఉత్తమోత్తములకు అడుగడుగునను మిత్రులు ఏర్పడుతూనే వుంటారు.

శరీరనిరపేక్షస్య, దక్షస్య వ్యవసాయినః,
బుద్ధిప్రారబ్ధకార్యస్య, నాస్తి కించన దుష్కరమ్. - భోజ.

నేర్పుతో పనిచేయువాడు, వొళ్ళు దాచుకోనివాడు. ఉద్యమశీలుడు, తెలివిగా కార్యారంభం చేయువాడు సాధించరాని పనులేవీ ఉండవు.

నాఽభ్యుత్థానక్రియా యత్ర, నాఽ ఽ లాపా మధురాక్షరాః,
న చాఽ పి కుశలప్రశ్నః, తత్ర హర్మ్యేన గమ్యతే. - హితో.

ఎవని గృహమున కేగినచో యజమాని లేచి ఎదురేగి మంచి మాటలతో పలుకరించి, కుశలాదికముల నడిగి ఆదరించడో అట్టియింటికి పోకూడదు.

యత్రపుత్రో గురోః పూజాం, దేవానాం చ తథా పితుః,
పత్నీ చ భర్తుః కురుతే, తత్రాఽ లక్ష్మీభయం కుతః.

ఏ యింట పుత్రులు తల్లిదండ్రులను, గురువులను, దేవతలను పూజిస్తుంటారో; భార్య భర్తను పూజిస్తుంటుందో అక్కడ అలక్ష్మిభయం - అనగా దారిద్ర్యం ఉండదు.

అకర్మశీలం చ మహాశనం చ, లోకద్విషం బహుమాయం నృశంసమ్
అదేశకాలజ్ఞ మనిష్టవేషం, ఏతాన్ గృహే న ప్రతివాసయీత.
- మ.భా. ఉద్యోగ.

సోమరి, తిండిపోతు, లోకద్వేషి, మాయావి, క్రూరుడు, దేశకాల జ్ఞానరహితుడు, పాడువేషం గలవాడు - వీరిని ఎవరూ యింట్లో పెట్టుకోరాదు.

గతే శోకో న కర్తవ్యో, భవిష్యం నూన చింతయేత్,
వర్తమానేషు కార్యేషు, వర్తంతే హి విచక్షణాః, - విక్రమార్క.

గడచిపోయిన దాన్ని గురించి ఊరికే ఆలోచించకూడదు. జరగబోవు దాన్ని గురించి ఆశాసౌధములు కడుతూ కూర్చోకూడదు. విచక్షణ జ్ఞానం గలవారు వర్తమానంలో నివసిస్తూ అప్పుడు చేయవలసిన పనులనే ఆచరిస్తుంటారు.

కృతకృత్యస్య భృత్యస్య, కృతం నైవ ప్రణాశయేత్,
ఫలేన మనసా వాచా, దృష్ట్యా చైనం ప్రహర్షయేత్. - హితో 4-12

సేవకులు చేసిన సేవలను మరచిపోకూడదు. అందుకు తగ్గ ప్రతిఫలాన్ని, బహుమతులను వారికి యివ్వాలి. లేదా మంచి మనస్సుతోను, మంచి మాటలతోను, మంచి చూపులతోను వారికి సంతోషాన్ని కలిగించాలి.

పూర్వే వయసి తత్ కుర్యాత్, యేన వృద్ధః సుఖం వసేత్,
యావజ్జీవే చ తత్ కుర్యాత్, యేనా ఽ ముత్ర సుఖం వసేత్.
- ఆర్యధర్మ

వృద్ధాప్యంలో సుఖంగా ఉండేందుకు అవసరమైన పనులన్నీ యుక్తవయస్సునందే చేయాలి. పరలోక సుఖానికి అవసరమైన పనులను యీ జన్మలోనే చేస్తూ వుండాలి.

ఏకేనాంశేన ధర్మస్తు, కర్తవ్యో భూతి మిచ్ఛతా,
ఏకేనాంశేన కామశ్చ, ఏక మంశం వివర్ధయేత్. - మ.భా.

ధర్మమార్గంలోనే ధనం సంపాదించాలి. దానిని మూడు భాగాలు చేసి, ఒక పాలు ధర్మార్థ సంపాదనకు, రెండవ పాలు కామ పురుషార్థానికి వ్యయ మొనర్చాలి. మూడో పాలు భద్రపరచి, వృద్ధి చేసుకోవాలి.

యత్కర్మ కుర్వతోఽస్య స్యాత్, పరితోషోఽంతరాత్మనః,
తత్ ప్రయత్నేన కుర్వీత, విపరీతం తు వర్జయేత్. - మను. 4-161

ఏ పనిచేస్తే నీ అంతరాత్మకు సంతృప్తికలుగునో ఆ పనినే చేయాలి. తద్విపరీత పనులు చేయరాదు.

సత్యం మృదు ప్రియం ధీరో, వాక్యం హితకరం వదేత్,
ఆత్మోత్కర్షం తథా నిందాం, పరేషాం పరివర్జయేత్ - ఆర్య ధర్మ

మృదువుగా, ప్రియంగా, ధైర్యంగా, హితకరంగా, సత్యంనే పలకాలి. తనను గురించి ఎక్కువగా చెప్పడం, ఇతరులను దూషించడం మానాలి.

అష్టాదశపురాణానాం, సారం సారం సముద్ధృతం,
పరోపకారః పుణ్యాయ, పాపాయ పరపీడనమ్.

పద్దెనిమిది పురాణాల సారాన్ని పిండగా పిండగా చివరికి తేలినది యేమంటే పరోపకారం చేస్తే పుణ్యమనిన్నీ-పరపీడన చేస్తే పాపమనిన్నీ.

సత్యం మాతా పితా జ్ఞానం, ధర్మో భ్రాతా దయా సఖా,
శాంతిః పత్నీ క్షమాపుత్రః, షడేతే మమ బాంధవాః

సత్యమే తల్లి, జ్ఞానమే తండ్రి, ధర్మమే సోదరుడు, దయయే మిత్రుడు. శాంతమే భార్య, క్షమయే పుత్రుడు - ఈ ఆరుగురూ నా ఆప్తబంధువులు అని ఎవరికి వారు అనుకోవాలి.

భద్రం భద్ర మితి బ్రూయాత్, బద్ర మిత్యేవ వా వదేత్,
శుష్కవైరం వివాదం చ, న కుర్యాత్ కేనచిత్సహ. - మను. 4-139

శుభం! శుభం! అనే మంచి మాటనే పలుకుచుండుము. వృథా వివాదాలను, తగవులను ఎవ్వరితోనూ పెట్టుకోవలదు.

న హాయనై ర్న పలితైః, న విత్తేన న బందుభిః,
ఋషయ శ్చక్రిరే ధర్మం యోఽ నూచానః స నో మహాన్.
- మను. 2-154

'వయస్సు, తలనెరపు, ధనం, బలగం - వీటి ఆధిక్యతనే ఎవడున్నూ పెద్దరికం పొందరు. జ్ఞానియే మనలో జ్యేష్ఠుడు' అని ఋషులు ధర్మం ఏర్పరచుకొన్నారు.

నాఽముత్ర హి సహాయార్థం, పితా మాతా చ తిష్ఠతః,
న పుత్రదారం న జ్ఞాతిః, ధర్మ స్తిష్ఠతి కేవలమ్. - మను. 4-239

తల్లి తండ్రి, భార్య, పుత్రుడు, జ్ఞాతులు వీరెవ్వరునూ పరలోకానికి సహాయంగా రానేరారు. ధర్మమొక్కటే అచ్చటికి సహాయంగా వస్తుంది.

నియతం కురు కర్మ త్వం, కర్మ జ్యాయో హ్యకర్మణః
శరీరయాత్రాఽపి చ తే, న ప్రసిద్ధ్యే దకర్మణః. - గీత. 3-8

విధివిహితమగు పనినే నీవుచేయుము. ఏ పనీ చేయకుండుటకంటె ఏదో ఒక పని చేయుట మేలు. ఏ పనీ చేయనివానికి శరీరయాత్ర సాగడమే అసాధ్యంగదా.

కర్తా కారయితా చైవ, ప్రేరక శ్చానుమోదకః,
సుకృతే దుష్కృతే చైవ, చత్వార స్సమభాగినః - పంచ.

చేసేవాడు, చేయించేవాడు, ప్రేరేపించేవాడు, ఆమోదించువాడు - యీ నలుగురున్నూ కూడ పుణ్యపాపకార్యము లన్నిటిలోనూ సమభాగులే.

మృతం శరీర ముత్సృజ్య, కాష్ఠలోష్టసమం క్షితౌ,
విముఖా బాంధవా యాంతి, ధర్మస్త మనుగచ్ఛతి. - మను. 4-241

మృతదేహాన్ని ఏదో కొయ్యముక్కో మట్టిగడ్డో పారవేసినట్లుగా నేలమీద పారవేసి బంధుమిత్రాదులంతా విముఖులై వెళ్ళిపోతారు. ఆ పోయినవానిని

అతడు చేసిన ధర్మమొక్కటే అనగా పుణ్యపాపములు మాత్రమే అనుసరించి వుంటాయి.

చలా లక్ష్మీః చలాః ప్రాణాః, చలం జీవితయౌవనం,
చలాచలే చ సంసారే, ధర్మ ఏకో హి నిశ్చలః - భర్తృ. వైరాగ్య. 15

సంపదలు, ప్రాణం, జీవితం, యౌవనం - యివన్నీ అస్థిరములే. సర్వమూ అస్థిరమైన యీ లోకంనందు ధర్మమొక్కటే స్థిరమైనది.

పరపత్నీ తు యా స్త్రీ స్యాత్, అసంబంధా చ యోనితః,
తాం బ్రూయా ద్భవతీ త్యేవం, సుభగే భగినీతి చ. - మను. 2-129

రక్తబంధువు కానట్టి స్త్రీని, పరుని భార్యయైన స్త్రీని, 'భవతీ' (పూజ్యురాలా) 'శుభగే' (సౌభాగ్యవతీ) 'భగినీ' (సోదరీ) అనియే సంబోధించాలి.

అక్రుద్ధ్యంతో ఽనసూయంతో,నిరమంకారమత్సరాః,
ఋజవః శమసంపన్నాః, శిష్టాచారా భవంతి తే. - మను

కోపం, అసూయ, అహంకారం, మత్సరం, వీటిని వదలినవారై, ఋజుమార్గాన ప్రవర్తించుచూ, ఇంద్రియనిగ్రహంగలవారే శిష్టాచారులు.

సద్భి రేవ సహాసీత, సద్భిః కుర్వీత సంగతిం,
సద్భి ర్వివాదం మైత్రీం చ, నాఽసద్భిః కించి దాచరేత్.

కలసి కూర్చున్నా, స్నేహం చేసినా, మైత్రిగా ఉన్నా, పోట్లాడినా మరేమి గావించినా సత్పురుషులతోనే గాని దుష్టులతో ఎట్టి సంబంధం పెట్టుకోవద్దు.

నిమేషమాత్ర మపి తే,వయో గచ్ఛన్ న తిష్ఠతి,
తస్మాద్దేహే ష్వనిత్యేషు, కీర్తి మేకా ముపార్జయ.

కాలం గడిచిపోతూనే వుంటుంది గాని క్షణకాలమైన ఆగదు. దానితోపాటు ఆయుష్షుకూడ తరిగిపోతూనే వుంటుంది గదా. ఈ దేహం అనిత్యమైనది. అనిత్యమైన యిట్టి శరీరంతో నిత్యమై శాశ్వతమైన కీర్తిని సంపాదించు.

భూప్రదక్షిణషట్కేన, కాశీయాత్రా ఽయుతేన చ,
సేతుస్నానశతై ర్యశ్చ, తత్ఫలం మాతృవందనే.

ఆరుసార్లు భూప్రదిక్షిణం చేసిన ఫలం, వేయిసార్లు కాశీయాత్రకు పోయిన పుణ్యం, నూరుసార్లు సేతుస్నానం గావించిన ఫలం, తల్లికి పాదాభివందనం చేస్తే లభిస్తుంది.

మాతా మిత్రం పితా చేతి, స్వభావాత్ త్రితయం హితం,
కార్యకారణతే శ్చా ఽ న్యే, భవంతి హితబుద్ధయః - హితో. 1-38

తల్లి, తండ్రి, మిత్రుడు - వీరే సహజంగా ప్రతి ఒక్కరికీ హితులైనట్టి వారు. మిగిలినవారు ఏవో కార్యకారణాల వల్లనే వారివారికి హితంను కోరువారవుతూంటారు.

ఏకైకా గౌస్త్రయ స్సింహాః, పంచ వ్యాఘ్రాః ప్రసూతిభిః,
అధర్మో నష్టసంతానో, ధర్మ స్సంతానవర్ధనః.

గోవుకు ఒక్కటి, సింహానికి మూడు, పులికి అయిదున్నూ పిల్లలు కలుగుతాయి. కాని లోకంలో గోసంతతియే అధికంగా వుంది. అధర్మం వంశనాశనానికి, ధర్మం వంశవృద్ధికీ కారణం అవుతుందనేందుకు ఇదే నిదర్శనం.

ప్రాణం వాఽ పి పరిత్యజ్య. మాన మేవాభిరక్షతు,
అనిత్యో భవతి ప్రాణో, మాన స్త్వాచంద్రతారకః

ప్రాణాలను యిచ్చియైనా మానం రక్షించుకోవాలి. ఎందుకంటే ప్రాణం యెపుడో ఒకప్పుడు పోయేదే. కాని మానం ఆచంద్ర తారార్కమైనది గదా.

ఆశాయా దాసా యే దాసాస్తే సర్వలోకస్య,
ఆశా దాసీ యేషాం తేషాం దాసాయతే లోకః. - సూక్తి వారధి

ఆశకు దాసులైనవారు లోకాని కంతకూ దాసులే. కానీ ఆశ ఎవరికి దాసి అవుతుందో వారికి లోకమంతా దాసీభూత మవుతుంది.

క్రోధో మూల మనర్థానాం, క్రోధః సంసారబంధనం,
ధర్మక్షయకరః క్రోధః, తస్మాత్ క్రోధం విసర్జయేత్.

అనర్థాలన్నిటికీ కోపమే మూలకారణం. కోపమే సర్వ బంధనములకూ హేతువు. అది ధర్మమును నాశనం చేసివేస్తుంది కూడాను. కనుక నీవు కోపాన్ని ముందుగా విడిచిపెట్టు.

దివసేనైవ తత్ కుర్యాత్, యేన రాత్రౌ సుఖం వసేత్,
అష్టమాసేన తత్ కుర్యాత్, యేన వర్షాః సుఖం వసేత్.
పూర్వే వయసి తత్ కుర్యాత్, యేన వృద్ధః సుఖం వసేత్
యావజ్జీవే చ తత్కుర్యాత్, యేనా ఽ ముత్ర సుఖం వసేత్.
- మ.భా. ఉద్యోగ. 34-68,69

రాత్రి సుఖంగా నిద్రించేటట్లు అవసరమైన పనులను పగలే చేయాలి; వర్షరుతువునందు నిర్విచారంగా గడపుట కవసరమైన పనులను మిగిలిన ఋతువులలో చేయాలి; ముసలితనమందు సుఖంగా వుండేందుకు పడుచుతనంలో కష్టించి కృషిచేసి కూడబెట్టు కోవాలి; పరమున సద్గతులకై యిహమున అవసరమైన సత్కార్యములను చేయాలి.

వృత్తం యత్నేన సంరక్ష్యం, విత్తమేతి చ యాతి చ,
అక్షీణో విత్తతః క్షీణో, వృత్తతస్తు హతో హతః.
- మ.భా. ఉద్యోగ. 36-30

మానవులు తమ నడవడిని యత్నంతో చక్కబరచుకోవాలి. ధనం ప్రధానం గాదు. అది వస్తూ, పోతూ వుంటుంది. ధనహీనుడు హీనుడు గాడు, కాని, చరిత్రహీనుడు యెన్నటికీ హీనుడే సుమా.

భోజనాత్ త్పూర్వభాగే చ, భోజనాత్ పరత స్తథా,
క్షణే క్షణే మతి ర్భిన్నా, ధర్మస్య త్వరితా గతిః

భోజనం చేయకముందున్న బుద్ధి, భోజనంచేసి సుఖంగా కూర్చున్నపుడుండదు. మానవుల చిత్తవృత్తులు క్షణక్షణమూ మారుతూ ఉంటాయి. కావున ఏ ధర్మకార్యమునైన చేయ బుద్ధిపుట్టినపుడు వెంటనే ఆ పని చేసేయాలి. (తర్వాత మళ్ళీ ఆ బుద్ధి మారిపోవచ్చునుకదా! ఇది చాల ధర్మ సూక్ష్మం.)

వృత్త్యర్థం నాతిచేష్టేత, సా హి ధాత్రైవ నిర్మితా,
గర్భా దుత్పతితే జంతౌ, మాతుః ప్రస్రవతః స్తనౌ. - హితో 1-171

వృత్తికొఱకు అనగా పొట్టకూటికి అతిగా వ్యసనపడవద్దు. అది దైవనిర్మితమై ఉండనే ఉంది. జీవి గర్భంలో పడగానే తల్లి స్తనాలు పాలతో నింపబడుట లేదా?

ఉపభోగకాతరాణాం, పురుషాణా మర్థసంచయపరాణాం,
కన్యామణి రివ సదనే,తిష్ఠ త్యర్థ; పరస్యార్థే. - భోజ.

ధనసంపాదనాపరులై దానిని అనుభవించుటకు భయపడువారి ధనం, కన్యవలెనే వారియింట వర్ధిల్లి, మరొకరి పరమైన దానివలె వుండును. (అనగా శ్రమయే తనదిగాని అనుభవం మరొకరిదని భావం.)

నిజసౌఖ్యం నిరుంధానో, యో ధనార్జన మిచ్ఛతి,
పరార్థం భారవాహీవ, క్లేశస్యైవ హి భాజనమ్. - హితో.1-151

తన సుఖాన్ని కూడా వదిలి ఎవడు ధనార్జన గావించునో అతడు పరులకై బరువులు మోయువానివలె కష్టమునే అనుభవించుచున్నాడు. దానివలన సుఖానుభవం వానిది గాదు.

ధనధాన్యప్రయోగేషు, తథా విద్యాగమేషు చ,
ఆహారే వ్యవహారే చ, త్యక్తలజ్జ స్సుఖీ భవేత్.

ధనధాన్యవ్యవహారాలలోనూ, విద్యాభ్యాసంలోనూ, భోజన సమయంలోనూ, వ్యవహారం చేయునపుడును మొగమాటం విడిచినవాడే సుఖపడగలడు.

అర్థనాశం మనస్తాపం, గృహే దుశ్చరితాని చ,
వంచనం చా ఉ వమానం చ, మతిమా న్న ప్రకాశయేత్.

– హితో. 1-127

ధననష్టం, మనస్తాపం, గృహచ్ఛిద్రం, వంచనం, అనుమానం – వీనిని బుద్ధిమంతుడైనవాడు వెల్లడి చేసుకొనకూడదు.

అజగామ యదా లక్ష్మీః, నారికేళఫలాంబువత్,
నిర్జగామ యదా లక్ష్మీః, గజభుక్తకపిత్థవత్. – పంచ

సిరిసంపదలు తావచ్చిన కొబ్బరికాయలోనికి నీరు వచ్చినట్లు తెలియకనే వచ్చును. అవిపోవడం కూడా ఏనుగు మింగిన వెలగపండులోని గుజ్జువలె కానరాకుండా హరించిపోతాయి.

సముద్రమంథనే లేభే, హరి ర్లక్ష్మీం హరో విషం,
భాగ్యం ఫలతి సర్వత్ర, న విద్యా నచ పౌరుషమ్.

పాలసముద్రమును మథించినపుడు విష్ణుమూర్తికి లక్ష్మీదేవి లభించినది. శివునికి కాలకూటవిషం సంప్రాప్తించినది. ఆహా! ఎచ్చటను కూడ ఫలించునది అదృష్టమే కాని విద్యాకాదు. పౌరుషమూ కాదు గదా.

మాతా నిందతి నాభినందతి పితా భ్రాతా వ సంభాషతే,
భృత్యః కుప్యతి నా ఉ నుగచ్ఛతి సుతః కాంతాపి నాలింగతే,
అర్థప్రార్థనశంకయా న కురుతే సల్లాపమాత్రం సుహృత్
తస్మాదర్థ ముపార్జయ శృణు సఖే హ్యర్థేన సర్వే వశాః

– సుభాషితరత్న భాండారం

ఓయి మిత్రమా! నే చెప్పు హితం ఆలింపుము. ధనము లేనిచో తల్లి దూషించును; తండ్రి మెచ్చుకొనదు; సోదరులు మాట్లాడరు, సేవకుడు మిడిసి

పడును; కుమారుడు చెప్పిన మాట వినడు; భార్య దగ్గరకు చేరబోదు; బదులు అడుగుననే శంకతో మిత్రులు మాటడరారు; కనుక ధనం ఆర్జింపుము. ధనమునకు అందరూ వశులగుదురు.

చత్వారో ధనదాయాదాః, ధర్మాగ్నినృపతస్కరాః,
తేషాం జ్యేష్ఠావమానేన, త్రయః కుప్యంతి సోదరాః.

ధర్మం, అగ్ని, రాజు, దొంగ – ఈ నలుగురూ ధనానికి దాయాదులు. వీరిలో జ్యేష్ఠుని అనగా ధర్మమును అవమానించినచో మిగతా ముగ్గురూ కోపిస్తారు. (అనగా ధర్మం లేనివాని ధనం అగ్గిపాలో, రాజుపాలో, దొంగలపాలో అవుతుందని అర్థం.)

అర్థానా మార్జనే దుఃఖం, అర్జితానాం చ రక్షణే,
ఆయే దుఃఖం వ్యయే దుఃఖం, ధిగర్థం దుఃఖభాజనమ్. – మను.

ధనాన్ని సంపాదించడంలో దుఃఖం, సంపాదించినదాన్ని రక్షించుకొనుటలో దుఃఖం, ఆ ధనం వస్తే దుఃఖం, వ్యయమైతే దుఃఖం. ఆహా! ఇన్ని విధాలుగానూ దుఃఖకారకమైన యీ పాడుడబ్బు ఎంత వ్యామోహపెడుతూంది!

సర్వంసహా యే ఋజవః, ప్రతిజ్ఞాతార్థపాలకాః,
పరోపకారిణః సేవ్యాః, నిర్ధనా అపి తే జనాః.

ఎవరు మిక్కిలి ఓరిమి గలవారో, న్యాయవర్తనం గలవారో, ప్రతిజ్ఞా పాలనం గావించుకొనువారో, పరోపకారులో – అట్టివారు ధనం లేనివారైనను సేవింపదగినవారు.

అతిథి ర్బాలకశ్చైవ, స్త్రీజనో నృపతి స్తథా,
ఏతే విత్తం న జానంతి, జామాతా చైవ పంచమః, – మను

అతిథి, బాలుడు, స్త్రీ, రాజు, అల్లుడు – యీ ఐదుగురునూ గృహస్థు యొక్క అర్థస్థితిని పరిగణించరు. అనగా గృహస్థు డబ్బు లేనివాడైనను, ఆయనను ఒత్తిడి చేయరాదని వీరు దయతలచరు.

ఉత్తమం స్వార్జితం విత్తం, మధ్యమం పితురార్జితం,
అధమం భ్రాతృవిత్తం చ స్త్రీ విత్త మధమాధమమ్. – పంచ

స్వార్జితధనంతో జీవయాత్ర గడుపుట ఉత్తమం. పిత్రార్జితంతో జీవితం గడుపుట మధ్యమం. సోదరుల సంపాదనపై బ్రతుకుట అధమం. ఇక స్త్రీల ధనంతో జీవించుట అధమాధమమైంది.

తులేన కించిత్ తులయా చ కించిత్, మానేన కించిత్ శపథేన కించిత్,
కించిచ్చ కించిచ్చ హర త్యశేషం, వణిక్సమో నాస్తి ప్రశస్తచోరః

త్రాసులో కొంత, తూచడంలో కొంత, కొలవడంలో కొంత, ఒట్లు పెట్టుకొని కొంత యిలాగే కొంచెం కొంచెంగానే కాజేసి, చివరకి ఏమీ మిగలకుండా చేసే వ్యాపారిని మించిన చోరాగ్రేసరు దుండడు.

సంతుష్టో భార్యయా భర్తా, భర్త్రా భార్యా తథైవ చ,
యస్మిన్నేవ కులే నిత్యం, కల్యాణం తత్ర వై ధ్రువమ్ - మను. 3-60

భర్త వలన భార్య, భార్య నుంచి భర్త సంతుష్టులై యే గృహమున ఉందురో ఆ యింట నెప్పుడును కల్యాణపరంపరలే.

సతీ మపి జ్ఞాతికులైకసంశ్రయాం,
జనోఽ న్యథా భర్తృమతీం విశంకతే,
అత స్సమీపే పరిణేతు రిష్యతే,
ప్రియాఽ ప్రియా వా ప్రమదా స్వబంధుభిః - అభిజ్ఞాన

వివాహిత స్త్రీ పుట్టినింట నున్నచో పతివ్రతయైనను జనులు శంకించుదురు. అందుచే వివాహిత స్త్రీ భర్తకు ఇష్టురాలుగానీ గాకపోనీ భర్త ఇంటిలోనే వుండాలని అందరూ కోరుతారు.

కార్యేషు దాసీ కరణేషు మంత్రీ, రూపే చ లక్ష్మీః క్షమయా ధరిత్రీ,
స్నేహే చ మాతా శయనే తు వేశ్యా, షట్కర్మయుక్తా కులధర్మపత్నీ
- పంచ.

గృహకృత్యములందు దాసిగాను, కార్యాలోచనలందు మంత్రిగాను, రూప సంపదయందు లక్ష్మీదేవిగాను, ఓరిమియందు భూదేవివలెను, స్నేహమందు తల్లివలెను, కూటమియందు వేశ్యవలెను వర్తించుచూ నేర్పరిగా వున్నవారినే కులపత్ని అంటారు.

అమృతం సద్గుణా భార్యా, అమృతం బాలభాషితం,
అమృతం రాజసమ్మానం, అమృతం మితభోజనమ్.

గుణవతియైన గృహిణి, పిల్లల ముద్దుమాటలు, రాజసభా సన్మానం, మితమైన భోజనం - యివి అమృతోపమానములు.

మాత్రా స్వస్రా దుహిత్రా వా, న వివిక్తాసనో భవేత్,
బలవా నింద్రియగ్రామో, విద్వాంస మపి కర్షతి.
- మను 2-115.

తల్లి, సోదరి, కుమార్తె - వీరలతోనైనను ఏకాంత ప్రదేశంలో ఏకాసనమున ఉండరాదు. ఇంద్రియములు బలవత్తరములైన ప్రవృత్తులు గలిగినవి. అవి విద్వాంసుని గూడ లొంగదీయగలవు సుమా.

కామః సర్వాత్మనా హేయః, స చేద్ధాతుం న శక్యతే,
స్వభార్యాం ప్రతి కర్తవ్యః, సైవ తస్య హి భేషజమ్. - హితో. 4-97

కామం ఏ రీతిగా చూచినను అనాదరణీయమైనదే. కాని దానిని విడుచుట సాధ్యం కానప్పుడు స్వభార్యయందే ప్రవర్తించుట యుక్తం. కామరోగమునకు భార్యాసంగమమే ఔషధం గదా.

ఔదుంబరాణి పుష్పాణి, శ్వేతవర్ణం చ వాయసం,
మత్స్యపాదం జలే పశ్యేత్ న నారీహృదయస్థితమ్ - హితో.

మేడిచెట్టు పువ్వులు, తెల్లనికాకి, నీళ్ళలో చేపజాడలు - వీనినైన చూడగలం గాని స్త్రీ మనసులో ఉన్న ఆలోచనలను తెలియలేము.

వివాదశీలాం స్వయ మర్థచోరిణీం, పరానుకూలాం పరిహాసభాషిణీం,
అగ్రాశినీ మన్యగృహప్రవేశినీం, త్యజంతి భార్యాం దశపుత్రమాతరమ్.

జగడగొండి, దొంగిలు స్వభావముగలది, పరానుకూలురాలు, పరిహాసం లాడునది, ముందుగ భుజించునది, పెత్తనములమారి అగు భార్యను - పదిమంది బిడ్డల తల్లియైనను - విడిచి పెట్టాలి.

దాసీ మానధనం హంతి, హంతి వేశ్యా ధనాధికం,
ఆయూంషి విధవా హంతి, సర్వం హంతి పరాంగనా.

దాసీ స్త్రీతో సాంగత్యం మర్యాదను, వేశ్యాసంపర్కం ధనమును, విధవాస్త్రీతో కూటమి ఆయుష్షును, పరస్త్రీతో సంబంధం సర్వమునూ నశింపజేస్తాయి.

రాజపత్నీ గురోః పత్నీ, భ్రాతృపత్నీ తథైవ చ,
పత్నీమాతా స్వమాతా చ, పంచైతా మాతరః స్మృతాః,

తన తల్లి, భార్యతల్లి, అన్నభార్య, గురుభార్య, రాజుభార్య యీ ఐదుగురున్నూ తల్లులతో సమానం.

వినా యంత్రేణ మంత్రేణ, తంత్రేణ వినయేన చ,
వంచయంతి నరం నార్యః, ప్రజ్ఞాధన మపి క్షణాత్.

యంత్రములు, మంత్రములు, తంత్రములు ఏవిన్నీ అక్కరలేకుండానే ఎంతటి ప్రజ్ఞావంతుడైన పురుషునైనను స్త్రీలు లొంగదీసుకొనగలరు.

భార్యానియోగశ్చ జనాపవాదో, ఋణస్య శేషు కుజనస్య సేవా,
దారిద్రకాలే ప్రియదర్శనం చ, వినాగ్నినా పంచ దహంతి చిత్తమ్.

భార్యావియోగం, జనావవాదు, ఋణశేషం, నీచసేవ, దరిద్రావస్థయందు బంధుదర్శనం - యీ ఐదున్నూ అగ్నిలేకుండానే మనస్సును దహించే సందర్భాలు.

అర్థో హి కన్యా పరకీయ ఏవ, తామద్య సంప్రేష్య పరిగ్రహీతుః.
జాతో మమాయం విశదః ప్రకామం, ప్రత్యర్పితన్యాస ఇవాంతరాత్మా.
- అభిజ్ఞాన

'ఏమైనను కన్య పరులసొత్తే! బిడ్డనిప్పుడు భర్త దగ్గఱకుపంపిన తరువాత నా మనస్సు తేటగా ఉంది. మన దగ్గిర కుదువబెట్టబడిన సొత్తును తిరిగి యజమానికి యిచ్చునందాక చిత్తమునకు శాంతివుండదు గదా!' (కణ్వమహర్షి శకుంతలను భర్తదగ్గరికి పంపుతూ అనినమాట లివి.)

యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః,
యత్రైతాస్తు న పూజ్యంతే, సర్వాస్తత్రాఽఫలాః క్రియాః.
- మను. 3-56

స్త్రీలు పూజింపబడుచున్న చోట్లనే దేవతలు సంచరిస్తారు. స్త్రీలకు గౌరవం ఈయబడని తావుల జరుగు సర్వక్రియలును నిష్ఫలములే.

యథాల్పాల్ప మదంత్యాద్యం, వార్యోకో వత్సషట్పదాః,
తథాల్పాల్పో గృహీతవ్యో, రాష్ట్రా ద్రాజ్ఞాఽబ్దికః కరః.
- మను. 7-129

జలగలు, లేగదూడలు, తేనెటీగలు, రక్తమును, పాలను, పూదేనెను ఏ రీతిగా నిర్బాధముగా అల్పాల్పముగా గ్రహించునో, రాజును అట్లే ప్రజల నుంచి సాలుసరి పన్నులను గ్రహించాలి.

ఉద్యోగా దనివృత్తస్య సుసహాయ్య యస్య ధీమతః,
ఛాయేవానుగతా తస్య, నిత్యం శ్రీ స్సహచారిణీ. - నీతిసార:

ప్రయత్నములను వదలని వానిని, బుద్ధిశాలియై మంచి సాహాయ్య సంపత్తులు కూర్చుకొనువానిని లక్ష్మి అనగా జయం, సంపదలు నిత్యం నీడవలె అనుగమిస్తూంటాయి.

జాతస్య హి ధ్రువో మృత్యుః, ధ్రువం జన్మ మృతస్య చ,
తస్మా దపరిహార్యేఽర్థే, న త్వం శోచితు మర్హసి. - గీత 2-27

పుట్టిన దానికి మరణం తప్పదు; మరణించిన దానికి మరల పుట్టుక యున్నూ తప్పదు. అందుచేత అనివార్యమైన దానిని గురించి నీకు శోకం తగదు.

షడ్దోషాః పురుషేణేహ, హాతవ్యా భూతి మిచ్ఛతా,
నిద్రా తంద్రా భయం క్రోధః ఆసల్యం దీర్ఘసూత్రతా - హితో 1-34

బాగుపడదలచిన మానవుడు అతినిద్ర, బద్ధకం, భయం, కోపం, సోమరితనం, ఎంతకాలానికీ పని తెమలనీయకుండుట అనే ఈ ఆరు దోషాలను విడిచిపెట్టాలి.

న కశ్చిత్ కస్యచి న్మిత్రం, న కశ్చిత్ కస్యచిద్ రిపుః
వ్యవహారేణ జాయంతే, మిత్రాణి రిపవ స్తథా. - హితో . 172

ఎవడున్నూ ఎవనికీ స్వతహాగా మిత్రుడూ గాడు, శత్రువూ గాడు పరస్పర సంబంధాలలో, లోకవ్యవహారంలో శత్రుమిత్రులు ఏర్పడుతూ ఉంటారు.

సహసా విదధీత న క్రియా, మవివేకః పరమాపదాం పదం,
వృణతే హి విమృశ్యకారిణం, గుణలుబ్ధాః స్వయ మేవ సంపదః
- కిరాతా.

ఏ పనినీ తొందరపడి చేయకూడదు. తొందరపాటు, అవివేకమే అన్ని ఆపదలకు మూలం. సవిమర్శంగా మంచిచెడ్డ లాలోచించి పనిచేయువానిని గుణలుబ్ధమై లక్ష్మి స్వయంగానే కోరి వరించును.

తస్కరస్య వధో దండో, దాసీదండస్తు ముండనమ్,
భార్యాదండః పృథక్శయ్యా, మిత్రదండ మభాషణమ్.

దొంగకు దండనం చంపుట; దాసికి తలగొరుగుటే శిక్ష; భార్యకు దండనం వేరు శయ్యయందు పరుండటయే; మిత్రునికి మాటలాడకపోవుటయే దండనం.

పక్షిణాం బలమాకాశం, మత్స్యానా ముదకం బలం,
దుర్బలస్య బలం రాజా, బాలానాం రోదనం బలమ్.

పక్షులకు ఆకాశమందే బలం; చేపలకు నీటియందే బలం; బలహీనులకు ప్రభువే బలం; శిశువులకు రోదనమే కార్యసాధకం.

వ్యసనేష్వేవ సర్వేషు, యస్య బుద్ధి ర్న హీయతే,
స తేషాం పార మభ్యేతి, తత్ప్రభావా దసంశయమ్. - పంచ. 2-6

ఆపదలందున్ననూ ఎవడు బుద్ధిభ్రంశం నొందడో వాడు అన్ని ఆపదలను దాటగలడు.

యస్య న జ్ఞాయతే వీర్యం, న కులం న విచేష్టితం,

న తేన సంగతిం కుర్యాత్; ఇత్యువాచ బృహస్పతిః

ఏ అపరిచితుని బలం, కులం, ప్రవర్తనం తెలియవో వానితో స్నేహం చేయరాదని బృహస్పతి వచనం.

మక్షికా వ్రణ మిచ్ఛంతి, ధన మిచ్ఛంతి పార్థివాః.

నీచాః కలహ మిచ్ఛంతి, శాంతి మిచ్ఛంతి సాధవః.

ఈగలు పుండ్ల మీదనే వాలును; పాలకులు ధనంపైనే దృష్టిపెడతారు; నీచులు కలహాన్నే కోరతారు; సాధువులు శాంతినే వాంఛిస్తారు.

వారిజేనేవ సరసీ, శశినేవ నిశీథినీ,

యౌవనే నేవ వనితా, నయేన శ్రీ ర్మనోహరా.

సరోవరం పద్మములచేతను, రాత్రి చంద్రునిచేతను, స్త్రీ యౌవనం చేతను, ఐశ్వర్యం నీతిచేతను మరింతగా ప్రకాశిస్తాయి.

ఆదేయస్య ప్రదేయస్య, కర్తవ్యస్య చ కర్మణః,

క్షిప్ర మక్రియమాణస్య, కాలః పిబతి తద్రసమ్. - భోజ

ఇచ్చుట, పుచ్చుకొనుట, చేయవలసిన పనిపాటలు, వీటిని సకాలంలో శీఘ్రంగా పూర్తిచేయాలి. ఈ సందర్భాలలో అనవసరమైన ఆలస్యం జరిగినచో ఆ యా కార్యములు నిరుపయోగాలవుతాయి.

ఉద్యమః సాహసం ధైర్యం, బుద్ధిశ్శక్తిః పరాక్రమః,

షడేతే యత్ర వర్తంతే, తత్ర దేవ స్సహాయకృత్. - విక్రమార్క

ప్రయత్నం, సాహసం, ధైర్యం, మనోబలం, శక్తి, పరాక్రమం - ఈ ఆరు గుణాలు ఎచ్చట వుండునో అచ్చట దైవమే ఉండి, కార్యసాఫల్యం గావించును.

అతిదానా ద్బలి ర్బద్ధో, హ్యతిమానా త్సుయోధనః,

వినష్టో రావణో లౌల్యా, దతి సర్వత్ర వర్జయేత్. - చాణక్య కృతం

అతిదానం వలన బలిచక్రవర్తి, మితిమీరిన స్వాభిమానం వల్ల దుర్యోధనుడు, అతిలైల్యంతో రావణాసురుడు నశించిపోయారు. అతి దేనియందును కూడదు.

ఉద్యోగం కలహః కండూః, ద్యూతం మద్యం పరస్త్రియః,

ఆహారో మైథునం నిద్రా, సేవనాత్తు వివర్ధతే.

అధికారం, తగువులాటలు, దురద, జూదం, త్రాగుడు, పరస్త్రీ కాంక్ష, తిండి, మిథునచర్య, నిద్ర యివన్నీ సేవించినకొద్దీ - అనగా అనుభవించిన కొద్దీ - వాటియందు తృప్తి కలుగకపోగా వాంఛ అధికమవుతూ వుంటుంది.

దుర్జనేన సమం వైరం, ప్రీతిం చాపి న కారయేత్,

ఉష్ణో దహతి చాంగారః, శీతః కృష్ణాయతే కరమ్. - హితో. 1-81

దుర్జనులతో విరోధమూ వద్దు, స్నేహమూ వద్దు. బొగ్గులు చల్లగా ఉన్నపుడు తాకితే మసి చేస్తాయి. వేడిగా ఉన్నపుడు తాకితే చేతులను కాలుస్తాయి.

పాపా న్నివారయతి యోజయతే హితాయ,

గుహ్యాని గూహతి గుణాన్ ప్రకటీకరోతి.

ఆపద్గతం చ న జహాతి దదాతి కాలే,

సన్మిత్రలక్షణ మిదం ప్రవదంతి సంతః. - భర్తృ.నీతి. 66

పాపకార్యముల నుంచి నివారించువాడు, హితమును కూర్చువాడు, రహస్యములను కాపాడువాడు, మంచిని ప్రశంసించువాడు, ఆపదలలో విడిచిపోనివాడు, అవసరానికి ఆదుకొనువాడు, యిట్టివాడే మంచి స్నేహితుడని సత్పురుషులు అన్నారు.

తుల్యం పరోపతాపిత్వం, క్రుద్ధయోః సాధునీచయోః,

న దాహే జ్వలతోర్భేదః, చందనేంధనయోః క్వచిత్. - ఆర్యధర్మ

క్రోధమనేది మంచివారికి వచ్చిననూ, చెడ్డవారికి వచ్చిననూ యితరులకు బాధనే కలిగిస్తుంది. అగ్ని చందనకాష్ఠమునైనా, తుమ్మకర్రనైనా ఒకే విధంగా దహించుచున్నది గదా!

సుఖం హ్యవమతః శేతే, సుఖం చ ప్రతిబుధ్యతే

సుఖం చరతి లోకేఽ స్మి, న్నవమంతా వినశ్యతి. - మను. 2-163

('పడ్డవాడు చెడ్డవాడు గాడు' అనే సామెత విన్నారు గదా.) మాట పడిన మనిషి సుఖంగా నిద్రించి, ప్రశాంతంగా లేచి తిరుగుతూనే ఉంటాడు. కాని ఒకరిని అన్యాయంగా నిందించినవాడే క్షోభపడి నశిస్తాడు.

న పరస్యాపవాదేన, పరేషాం దండ మాచరేత్,

ఆత్మనాఽ నగమం కృత్వా, బధ్నీయాత్ పూజయేత వా. - హితో. 2-143

రావణుడు గొప్ప చక్రవర్తి. మహాబలశాలి. అతని దుర్గం త్రికూట పర్వతం; దానికి సముద్రమే అగడ్త; కాపలాగా రాక్షసయోధులున్నారు; కుబేరుడే డబ్బు యిచ్చేవాడు; అతనికి రాజనీతి శుక్రాచార్యుడే నేర్పాడు. ఇన్ని ఉన్ననూ దైవం అనుకూలుడుగా లేకనే రావణుడు కష్టాలకు లోనయ్యాడు గదా.

అపరాధో న మేఽ స్తీతి. నైత ద్విశ్వాసకారణం,
విద్యతే హి నృశం సేభ్యో, భయం గుణవతా మపి. - హితో. 1-76

'నా యందు ఏ దోషం లేదు, నాకేమి భయం!' అని మంచివాళ్ళు కూడ ఏమరి ఉండకూడదు. ఏమంటే ఈ లోకంలో దుర్మార్గులైనవారివల్ల ఎంత మంచివారికైనా అపాయం ఉంటూనే ఉంటుంది సుమా.

న బంధు ర్యో విపన్నానాం, ఆపదుద్ధరణక్షమః,
నతు దుర్విహితాతీత, వస్తూపాలంభపండితః. - హితో.1-31

ఎవరైతే ఆపదలో వున్నవారిని కాపాడుతారో వారే బంధువులు కాని విపన్నుని చూసి, 'గతంలో నేచెప్పిన మంచి సలహా విన్నావా? అందుకే నీకీ గతి వచ్చింది' అంటూ జరిగిపోయిన గొడవల నెత్తి, ఎత్తిపొడిచేవారు ఆప్తులుకారు సుమా.

ధనం తావ దసులభం, లబ్ధం కృచ్ఛ్రేణ రక్ష్యతే,
లబ్ధనాశో తథా మృత్యుః, తస్మా దేత న్న చింతయేత్.
- హితో. 1-178

ధన సంపాదన చాల కష్టం. సంపాదించిన దానిని రక్షించుట మరీ కష్టం. లభించిన ధనం పోనూవచ్చు లేదా తానే మృతి చెందనూ వచ్చు. కావున ధనాన్ని గూర్చి అంతగా వ్యసనపడుట మంచిదికాదు.

ఔరసం కృతసంబంధం. తథా వంశక్రమాగతం,
రక్షితం వ్యసనేభ్యశ్చ. మిత్రం జ్ఞేయం చతుర్విధమ్
- నీతిసార: 4-74

రక్తసంబంధీకుడు, చిన్ననాటినుంచీ పరిచితుడైనవాడు, వంశక్రమంగా కుటుంబసంబంధాలు కలవాడు, కష్టముల నుంచి రక్షించుటవల్ల సన్నిహితుడైనవాడు - ఇలా మిత్రులు నాలుగు రకాలుగా వుంటారు.

ప్రత్యహం ప్రత్యవేక్షేత, నర శ్చారిత్ర మాత్మనః,
కింను మే పశుభి స్తుల్యం, కింను సత్పురుషై రివ.
- మ.భా. అరణ్య. 29

'నేను పశువువలె ప్రవర్తిస్తున్నానా? లేక సత్పురుషులవలె నడుచుకుంటున్నానా? అని ప్రతిదినం మనిషి తన ప్రవర్తనను పరిశీలించుకుంటూ వుండాలి.

ఉత్తమే క్షణకోప స్స్యాత్, మధ్యమే ఘటికాద్వయం,
అధమే స్యా దహోరాత్రం, పాపిష్ఠే మరణాంతకమ్. - భోజ.

ఎలాంటివారికైనా ఎప్పుడో ఒకప్పుడు కోపం రాకుండా వుండదు. కాని, ఉత్తములైనవారిలో ఆ కోపం కొంచెంసేపు మాత్రమే వుండి తగ్గిపోతుంది; మధ్యములలో రెండు ఘడియలసేపు వుండవచ్చు; అధములలో వచ్చిన కోపం ఒక రోజంతా వుంటుంది. ఇక బ్రతికి వున్నంతవరకు కోపాన్ని మనసులో పెట్టుకున్న వాళ్ళు పాపిష్ఠులు. వాళ్ళది కేవలం రాక్షసతత్త్వం.

మిత్రద్రుహః కృతఘ్నస్య, స్త్రీఘ్నస్య పిశునస్య చ,
చతుర్ణా మపి చైతేషాం, నిష్కృతి ర్నైవ విశ్రుతా.

మిత్రద్రోహి, కృతఘ్నుడు, స్త్రీఘాతకుడు, కొండెగాడు - యీ నలుగురూ మహాపాపులు: వీరి పాపములకు నిష్కృతి లేనే లేదు.

సంతోష స్త్రిషు కర్తవ్యో, కళత్రే భోజనే ధనే,
త్రిషు చైవ న కర్తవ్యో, దానే తపసి పాఠనే. - పంచ

భార్యయందు, భోజనమందు, ధనమునందు తృప్తిని చెందవలెను. లేనిచో సుఖం లభించకపోగా అనర్థములు సంభవించును. ఇక దానం, తపస్సు, చదువు - వీటిలో తృప్తిచెందకూడదు. (ఎంత ఎక్కువగా వీటిని చేసిన అంత ఫలం లభిస్తుంది.)

ఉష శ్శశంస గార్గ్యస్తు, శకునం తు బృహస్పతిః,
మనోజవం తు మాండవ్యో, విప్రవాక్యం జనార్దనః. - నీతిశాస్త్రం

ప్రయాణానికి ఉషఃకాలమే యోగ్యమని గార్గ్యమహర్షి చెప్పారు. మంచి శకునం చూచి బయలుదేరవలెనని బృహస్పతి, మనఃస్థైర్యమే ఉచిత కాలసూచక మని మాండవ్యముని, విప్రవాక్యమే అనుసరణీయమని జనార్ధనుడు చెప్పారు.

శకటం పంచహస్తేషు, దశహస్తేషు వాజినం,
గజం హస్తసహస్రేషు, దుష్టం దూరేణ వర్జయేత్.

బండి పోతూంటే దానికి ఐదు మూరల దూరంగాను, గుఱ్ఱానికి పది మూరలు దూరంగాను, ఏనుగునకు వేయి మూరలు దూరంగాను,

వైదొలగిపోవాలి. కాని దుష్టునికి మాత్రం ఎంత దూరంలో ఉంటే అంత మంచిది.

సద్భావేన జయే న్మిత్రం, సంభ్రమేన చ బాంధనాన్,
స్త్రీభృత్యాన్ దానమానాభ్యాం, దాక్షిణ్యే నేతరం జనమ్. – నీతిసార

మిత్రుని మంచితనంతోను, బంధువులను చప్పున లేచి గౌరవించుటతోను, స్త్రీలను బహుమతులతోను, అనుచరులను మర్యాదతోను, తక్కిన జనులను దయతోనూ సముఖులనుగా చేసుకోవాలి.

అజాయుద్ధే ఋషిశ్రాద్ధే, ప్రభాతే మేఘడంబరే,
దంపత్యోః కలహే చైవ, బహ్వారంభో లఘుక్రియా. – పంచతంత్రం

మేకల పోట్లాట, ఋషిశ్రాద్ధం, ప్రొద్దుటిపూట మేఘాలు, దంపతుల కలహం – వీటి ఆరంభమేమో గొప్పదిగవుండునే గాని క్రియ అల్పంగానే వుంటుంది.

పుస్తకం వనితా విత్తం, పరహస్తగతం గతం,
అథవా పునరాయాతి, జీర్ణం భ్రష్టా చ ఖండశః.

పుస్తకం, స్త్రీ, ధనం – యీ మూడూ మరొకరి దగ్గరికిపోయినచో తిరిగిరావు. ఒకవేళ తిరిగివచ్చిననూ పుస్తకం చిరిగిపోయి, స్త్రీ భ్రష్టురాలై, ధనం కొంచెం కొంచెంగా రావచ్చు.

చితా చింతా ద్వయో ర్మధ్యే, చింతా నామ గరీయసీ
చితా దహతి నిర్జీవం, చింతా ప్రాణయుతం వపుః.

చిత – చింత అను నీ రెంటిలోనూ చింతయే అధికదారుణమైనది. చిత (అగ్ని) నిర్జీవమైన శరీరాన్నే దహిస్తుంది. కాని చింత సజీవమైవున్న దేహాన్నే దహించి వేస్తుంది.

అసారే ఖలు సంసారే, సారం శ్వశురమందిరం,
హిమాలయే హర శ్శేతే, హరి శ్శేతే మహోదధౌ.

సారహీనమైన యీ సంసారమందు అత్తవారిల్లు ఒక్కటే కొంత సారం గలదిగా ఉంటోంది. అందువల్లనేగదా పరమేశ్వరుడంతటివాడు అత్త వారిల్లయిన హిమాలయం మీది కైలాసంలో నివసించుట; అంతేనా? సాక్షాత్ విష్ణుమూర్తికూడా అత్తవారిల్లు పాలసముద్రంలోనే పడుకొని వుంటున్నాడు గదా.

ప్రథమవయసి పీతం తోయ మల్పం స్మరంతః,
శిరసి నిహితభారా నారికేళా నరాణాం,
సలిల మమృతకల్పం దద్యు రాజీవితాంతం,
నహి కృత ముపకారం సాధవో విస్మరంతి.

చిరుత ప్రాయాలలో పోసిన కొద్ది నీటిని త్రాగి, ఆ మేలును మరువనిదై కొబ్బరిచెట్టు నెత్తిన ఎంతో బరువుగల కాయలను మోస్తూ జీవితపర్యంతం మనుషులకు తీయని నీటిని యిస్తున్నది. ఆహా! సాధువులు యెంత చిన్న ఉపకారాన్ని కూడా మరువక ప్రత్యుపకారపరులై వుంటారు గదా.

వారయతి వర్తమానా, మాపద మాగామినీం చ సత్సంగః,
తృష్ణాం చ హరతి పీతం, గంగాయా దుర్గతిం చ సద్యోఽ మ్భః.

అప్పటికి ఉన్నటువంటి ఆపదలనే గాక ముందు రాబోవు ఆపదలను కూడ సత్పురుషులతోడి స్నేహం తొలగించగలదు. గంగాజలం తాగినచో దాహం అణుగుటయే గాక పాపాలు కూడ నివారించును గదా.

అస్థాస్వాస్థ్యే యది స్యాతాం, మేధయా కిం ప్రయోజనమ్,
తే ఉభే యది న స్యాతాం, మేధయా కిం ప్రయోజనమ్.

పట్టుదల, ఆరోగ్యం – యివి రెండూ ఉన్నచో యిక తెలివితేటలంతగా అక్కరలేదు. అవి రెండూ లేనట్లయితే తెలివి ఎంత ఉండిన్నీ ప్రయోజనం లేదు. (అనగా ఆరోగ్యం వుండి, పట్టుదలతో యత్నించినచో ఎట్టి కార్యమున్నా నెరవేర్చగల మనిన్నీ వట్టి తెలివితేటలవల్ల ఏమీ లాభం లేదనిన్నీ భావం.)

మిత్రద్రోహీ కృతఘ్నశ్చ, యశ్చ విశ్వాసఘాతుకః,
తే త్రయో నరకం యాంతి, యావ చ్చంద్రదివాకరౌ.

– పంచ. 1-454

మిత్రద్రోహి, కృతఘ్నుడు అనగా చేసిన మేలు మరచువాడు, విశ్వాసఘాతకుడు – యీ ముువ్వురును సూర్యచంద్రనక్షత్రాదులున్నంత వరకూ నరకంలోనే ఉంటారు.

పుత్రపౌత్రవధూభృత్యై, రాక్రాంత మపి సర్వతః,
భార్యాహీనం గృహస్థస్య. శూన్యమేవ గృహం భవేత్.

ఇల్లు, పుత్రులు, పౌత్రులు, కోడళ్ళు, సేవకులు మొదలైనవాళ్ళతో నిండివున్నదైనా భార్య లేనిచో గృహస్థునికి తన గృహం శూన్యంగానే ఉన్నట్లుంటుంది.

ద్వారం ద్వార మటన్ భిక్షుః, శిక్షత్యేవం న యాచతే,
అదత్వా మాదృశో మాభూః దత్వా త్వం త్వాదృశో భవ.

- కువలయానందః

యాచకుడు యింటింటికీ బోయి యాచిస్తున్నాడనుటకంటె హెచ్చరిస్తున్నా డంటేనే బాగుంటుంది! "పెట్టక నాబోటివాళ్ళు కాబోకుడు! పెట్టి మీబోటివాళ్ళు కండి!" అని సోదాహరణంగా గృహస్థులకు బోధిస్తున్నాడు.

నిత్యాన్నదాతా నిరతాగ్నిహోత్రీ, వేదాంతవి న్మాససహస్రజీవీ,
పరోపకారీ చ పతివ్రతా చ, షడ్జీవలోకే మమ వందనీయాః.

నిరతాన్నదాత, నిత్యాగ్నిహోత్రి, వేదాంతవేత్త, సహస్రమాసజీవి, పరోపకారి, పతివ్రత - యీ ఆరుగురున్నూ అందరికీ వందనీయులు.

ముఖం పద్మదళాకారం, వచ శ్చన్దనశీతలం,
హృత్కర్తరిసమం చాఽ తివినయం ధూర్తలక్షణమ్.

చక్కని ముఖవైఖరి, చల్లని మెత్తని మాటలు, కత్తెరబోను వంటి హృదయం, అతివినయం - యివీ ధూర్త లక్షణాలు.

అయుః కర్మ చ విత్తం చ, విద్యా నిధన మేవ చ,
పంచైతా న్యపి సృజ్యంతే, గర్భస్థ స్యైవ దేహినః. - హితో. 1-27

ఆయుష్షు వృత్తి, ధనం, విద్య, చావు - యీ ఐదున్నూ జీవి గర్భస్థుడై వుండగానే నిర్ణయించబడిపోతున్నాయి సుమా.

యే నియుక్తాస్తు కార్యేషు, హన్యుః కార్యాణి కార్యిణాం,
నిర్ఘృణాః క్రూరమనసః, తాన్నిస్స్వాన్ కారయేత్ బుధః.

- అగ్నిపురాణం

పాలనాకార్యాలలో నియమించబడిన ఉద్యోగులు దయావిహీనులై, క్రూర మనస్కులై కార్యార్థులైన ప్రజల కపకారము చేయుచున్నచో అట్టి దుష్ట ఉద్యోగుల సంపదలను లాగివేసికొని, ప్రభుత్వం వారిని శిక్షించాలి.

సుఖం వా యది వా దుఃఖం, ప్రియం వా యది వాఽ ప్రియం,
ప్రాప్తం ప్రాప్త ముపాసీత, హృదయేనాఽ పరాజితః.

- మ.భా.శాంతి.

సుఖం గానీ, దుఃఖం గానీ, ప్రియంగానీ, అప్రియంగానీ యెప్పుడేది ప్రాప్తమైన అప్పుడు దానిని సేవించండి. మనస్సులో వ్యాకులత చెందకండి.

వృశ్చికస్య విషం పుచ్ఛం, మక్షికస్య విషం శిరః,
తక్షకస్య విషం దంష్ట్రా, సర్వాంగం దుర్జనే విషమ్.

తేలునకు కొండియందును, కందిరీగకు తలయందును, పామునకు కోరలందును, దుర్జనునికి నిలువెల్లనూ విషముండును.

అహన్యహని భూతాని, గచ్ఛంతీహ యమాలయం,
శేషాః స్థిరత్వ మిచ్ఛంతి, కి మాశ్చర్య మతః పరమ్. - ము.భా.వస.

రోజూ జీవులనేకం మరణించుచునే ఉన్నవి. కాని, మిగిలిఉన్నవి మాత్రం తాము స్థిరంగానే ఉంటామనునట్లు జీవయాత్ర సాగిస్తూనే ఉన్నాయి. బాగా ఆలోచించినచో ఇంతకంటె ఆశ్చర్యం ఏముండును?

యే దైవనిష్ఠాః కృత్యాదౌ, కువికల్పపరాయణాః,
తేషాం మన్దా మతి స్తాత, నానుగమ్యా వినాశనీ.

'ఏ పని అయినా ప్రారంభించకనే, దైవం అనుకూలంగా వుంటే దానంతట అదే జరుగుతుందని కుతర్కాలు చేస్తూ ఊరక కూర్చునేవారు వ్యర్థులు. నాయనా! వారు మందబుద్ధులు; వారిది వినాశమార్గం, అట్టివారిని అనుసరింపవలదు సుమా' యని వసిష్ఠులు శ్రీరామచంద్రునికి బోధించారు.

శ్వః కార్య మద్య కుర్వీత, పూర్వాహ్నే చాఽ పరాహ్ణికం,
నహి మృత్యోః ప్రతీక్షాస్తి. కృతే వా హ్యథ వాఽ కృతే.

- గరుడపురాణం, మ.భా.

రేపటి పనిని నేడే పూర్తిగావించుము. మధ్యాహ్నపు పనిని ఉదయమే పూర్తిచేయుము. ఒకడు తన పనులను చేసినను, చేయకున్నను మృత్యువు మాత్రం వేచివుండదు సుమా.

శరది న వర్షతి గర్జతి, వర్షతి వర్షాసు నిస్స్వనో మేఘః,
నీచో వదతి న కురుతే, వదతి న సాధుః కరోత్యేవ.

- అర్యాద్విషష్టిక

శరత్కాలమేఘం గర్జించునే కాని ఒక్క చినుకునైన రాల్చదు. వర్షాకాల మేఘం చప్పుడు చేయకయే దబదబ వర్షించును. అట్లే నీచుడు వదరునే కాని పని సానుకూలపరచదు. కాని, సాధుపురుషుడు మాటలాడకయే పనులను సానుకూల మొనర్చిపోవును.

❋ ❋ ❋